PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 162 | విజయవాడ, బుధవారం 17 జనవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 17 January 2024 | Rs

ఎఫ్‌డిఐల తిరోగమనం

- గతేడాది భారీగా పతనం
- భారత్‌పై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి

• లోపలి పేజీలో..•

సుమిత్ సంచలనం

- తొలిరౌండ్‌లో 31వ ర్యాంకర్‌కు షాక్
- 34ఏళ్ల తర్వాత భారత్‌నుంచి మరొకరు
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

నేటి నుంచి విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు

- అంగన్‌వాడీల ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా నేటి (17వ తేది–బుధవారం) నుండి నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు అంగన్‌వాడీలు ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అంగన్‌వాడీ సంఘాల నాయకత్వం దీక్షలను చేపట్టనుంది. దీక్షా శిబిరాన్ని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు ప్రారంభించనున్నారు. విజయవాడలోని బాలోత్సవ్‌భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర నేతలు కారుసాల సుబ్బారావమ్మ, పి.ప్రకాష్, పి.పద్మలు ఈ విషయం తెలిపారు. సమస్యల పరిష్కారంకోసం ప్రాణత్యాగానికి కూడా నాయకత్వం సిద్ధంగా ఉందని, తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండితనానికి సరైన సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కారం చేయాలని డిసెంబరు 12 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం ఆరు సార్లు చర్చలకు పిలిచినప్పటికీ తమకు వేతనాలు పెంచాలనే డిమాండ్‌ను అంగీకరించలేదన్నారు. ఈ నేపథ్యంలో పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని యూనియన్లు నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. సమ్మె కొనసాగింపును ప్రభుత్వం తమపై రుద్దిందన్నారు. 5 సంవత్సరాల్లో ఒక్క సారి మాత్రమే వేతనాలు పెంచుతామని అంటున్నారని మిగతా 2లో

తమ్మినేనికి తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఊపిరితిత్తుల వ్యాధికి సంబంధించి ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న ఆయన్ను వైద్యుల సలహామేరకు మెరుగైన చికిత్స కోసం మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆయనకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఎఐజి ఆస్పత్రి తమ్మినేని ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఈ బులెటిన్‌లో తమ్మినేని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపింది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఖమ్మం నుంచి వెంటిలేటర్ సాయంతో ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆయన గుండె సరిగా పని చేయడం లేదు. హృదయ స్పందన అసాధారణంగా ఉంది. మూత్రపిండాల పనితీరు కూడా సరిగా లేదు. ఈ కారణాల వల్ల ఆయన ఊపిరితిత్తులలో నీరు చేరింది. ఆయన రక్తపోటును సాధారణ స్థితికి తెచ్చేందుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఊపిరితిత్తుల మిగతా 7లో

పిసిసి చీఫ్‌గా షర్మిల

- నియమించిన ఖర్గే
- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఎపిపిసిసి) అధ్యక్షులుగా వైఎస్ షర్మిలా రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నియమించినట్లు కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపిపిసిసి అధ్యక్ష పదవి నుంచి తప్పించిన గిడుగు రుద్రరాజుకు అధిష్టానం కీలక పదవిని కట్టబెట్టింది. కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సిడబ్ల్యుసి)లోకి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించింది.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం కోసం కృషి : షర్మిల

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సీనియర్లు, జూనియర్లు కలుపుకొని కృషి చేస్తానని షర్మిల అన్నారు. పిసిసి బాధ్యతలు అప్పగించిన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఏపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీని విజయతీరాలకు చేర్చడంలో మాజీ చీఫ్ గిడుగు, ప్రతి ఒక్క కాంగ్రెస్ నేతను కోరుతున్నట్లు చెప్పారు.

ఆంధ్రరత్న భవన్‌లో సంబరాలు

పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజును సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా, వైఎస్ షర్మిలను పిసిసి అధ్యక్షురాలిగా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యాలయం వద్ద భారీగా బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్నాథం, పిసిసి కార్యదర్శులు మేడా సురేష్, ఏసుదాస్. అన్సారి, ఖుర్షీద్, విజయవాడ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఎన్ఎస్‌యుఐ వేముల శ్రీనివాస, జగన్, గౌస్ బేగ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వాణిజ్యం, వ్యాపారం

మరింత సులభతరం

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్టర్ ట్యాక్సెస్ అండ్ నార్కొటిక్స్ అకాడమీ (నాసిన్)తో వాణిజ్యం, వ్యాపారం మరింత సులభతరం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో వాణిజ్య, వ్యాపారాభివృద్ధికి అనేక రకాల చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళవారం ఆయన శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించారు. ముందుగా ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో లేపాక్షి వెళ్లారు. అక్కడి చారిత్రాత్మక కట్టడమైన వీరభద్ర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న నాసిన్‌కు చేరుకున్నారు. రూ.541 కోట్లతో నిర్మించిన ఈ సంస్థ భవనాలను బటన్ నొక్కి ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. గతంలో పన్నుల విధానం చాలా సంక్లిష్టంగా ఉండేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో పన్నుల విధానంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. జిఎస్‌టితో దేశ ఆదాయం గణనీయంగా పెరిగిందని వివరించారు. గడిచిన తొమ్మిదేళ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటకొచ్చారని అన్నారు. ఆదాయపు పన్ను విధానంలోనూ మార్పులు తెచ్చామని తెలిపారు. ఏటా దేశంలో పన్నులు చెల్లించే వారి సంఖ్య, మిడిల్ క్లాస్, నియో మిడిల్ క్లాస్ సంఖ్య పెరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాలో నాసిన్ నిర్మాణంతో ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి అకాడమీని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాభివృద్ధికి మిగతా 2లో

'నాసిన్' ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

పాల సముద్రంలో నాసిన్ కంపెనీని భవన సముదాయాన్ని బటన్ నొక్కి ప్రారంభిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

సిజెఐ ముందుకు బాబు కేసు

- 17ఎపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన ధర్మాసనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం భిన్నతీర్పులను వెలువరించింది. అనంతరం చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి కేసును బదిలీచేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ్ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేది మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును త్రిసభ్య ధర్మాసనానికి రిఫెర్ చేయాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు అయితే, పిటిషన్‌లో బాబు కోరినట్లు రిమాండ్ ఆదేశాలను కొట్టివేయడం సాధ్యం కాదని ఇరువురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రిమాండ్ విధించే అధికారం దిగువ కోర్టుకు ఉందని తెలిపారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఏను ఈ కేసులో వర్తింప చేసే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండడంతో తగిన ఆదేశాల కోసం చీఫ్ జస్టిస్‌కి నివేదిస్తున్నామని జస్టిస్ బేలా ఎం. త్రివేది వెల్లడించారు. చట్టం అమలులోకి వచ్చిన తరువాత నమోదైన కేసులకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2018లో వచ్చిన చట్టం ఆధారంగా చంద్రబాబు పిటిషన్‌ను కొట్టివేయలేమని అభిప్రాయపడ్డారు. "చట్టం అమలులో లేని కాలంలో జరిగిన నేరానికి 17-ఏ వర్తింపజేయలేం. 2018లో వచ్చిన చట్ట సవరణలో సెక్షన్ 17(ఏ) ఏ నాటి నుంచి అమల్లోకి వస్తుందన్న అంశాన్ని ప్రస్తావించలేదు. ఈ పరిస్థితుల్లో చట్టం రాక ముందు కాలానికి దాన్ని వర్తింపజేయలేం. 2018లో చట్ట సవరణ కంటే ముందు జరిగిన నేరాలకు నాటి సెక్షన్ల ప్రకారమే కేసు విచారణ జరపాలి. చట్టం రాకముందు కాలానికి దీన్ని వర్తింపజేస్తే అనేక సరికొత్త వివాదాలకు తెరలేపినట్టు అవుతుంది. దీన్ని అంగీకరిస్తే అవినీతి నిరోధక చట్టం ప్రకారం నమోదైన కేసులన్నీ నిరర్థకం అవుతాయి. ఆ చట్టం మూల ఉద్దేశం దెబ్బతింటుంది. అవినీతి అధికారులకు రక్షణ కల్పించడం సెక్షన్ 17(ఏ) ఉద్దేశం కాదు. ' అని ఆయన అభిప్రాయపడ్డారు. మరో న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధ్ బోస్ స్కిల్ కేసులో చంద్రబాబుకు 17-ఏ వర్తింపు విషయంలో సానుకూల అభిప్రాయాన్ని మిగతా 7లో



మధుర వివాదంపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : కృష్ణ జన్మ స్థలం - షాహీ ఈద్గాకు సంబంధించిన కేసులో మంగళవారం సుప్రీం కోర్టు కీలకమైన తీర్పు వెలువరించింది. మధురలోని షాహీ ఈద్గా ఆవరణలో సర్వే కోసం కమిషన్‌ను నియమించాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ స్టే ఇచ్చింది. "సిపిసిలోని 9వ నిబంధన ఆర్డర్ 26 కింద కమిషన్‌ను నియమించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో మీరు చాలా నిర్దిష్టంగా, స్పష్టంగా చెప్పాల్సి వుంది. మీరు చేసిన విజ్ఞప్తి అస్పష్టంగా వుంది. కమిషన్ ఏర్పాటు కోసం మీరు దరఖాస్తును సమర్పించలేరు." అని జస్టిస్ ఖన్నా హిందువుల తరపు వాదనలు వినిపిస్తున్న శ్యామ్ దివాన్‌కు స్పష్టం చేశారు. ఈద్గా వున్న స్థలంలో ఒకప్పుడు ఆలయం వుండేదని, ఆ ప్రాంతాన్ని శ్రీ కృష్ణ జన్మభూమిగా ప్రకటించాలంటూ హిందువులు కొంతమంది పెట్టుకున్న పిటిషన్ విచారణకు అర్హమా కాదా అన్న అంశంపై సిపిసిలోని 11వ నిబంధన ఆర్డర్ 7 కింద కార్యకలాపాలన్నీ పెండింగ్‌లో వున్నాయి. ఈ అంశంపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకోలేదు. కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మాత్రమే కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కమిషన్ అమలు కాదని జస్టిస్ ఖన్నా తన తీర్పులో స్పష్టం చేశారు. గతేడాది డిసెంబరులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ఈ స్టే మంజూరు చేసింది. అసలు పిటిషన్‌పైనే ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో వున్నప్పుడు ఇలా కమిషన్‌ను నియమించడం ద్వారా హైకోర్టు తాత్కాలిక రిలీఫ్‌ను ఇవ్వరాదంటూ ఈద్గా నిర్వహణా ట్రస్ట్ తరపు న్యాయవాది తస్నీమ్ అహ్మది వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.

టిడ్కో ఇళ్ల అప్పగింతకు మీనమేషాలు 3

- ఆగ్రహంతో లబ్ధిదారులు

ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్

- దేశమంతటా భారీ ప్రదర్శనలు
- కార్పొరేట్ దోపిడీ అంతానికి పోరాటం తీవ్రతరం
- ఎస్‌కెఎం అఖిల భారత కన్వెన్షన్ పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులపై కార్పొరేట్ దోపిడీని అంతం చేయడానికి పోరాటాలను తీవ్రతరం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) అఖిల భారత కన్వెన్షన్ పిలుపునిచ్చింది. ఫిబ్రవరి 16న దేశమంతటా గ్రామీణ బంద్, భారీ ప్రదర్శనలను చేపట్టాలని కోరింది. మంగళవారం పంజాబ్‌లోని జలంధర్‌లో దేశ్ భగత్ యాద్గార్ మెమోరియల్‌లోని బాబా జవాలా సింగ్ ఆడిటోరియంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) అఖిల భారత రైతు సదస్సు జరిగింది. వ్యవసాయ సంక్షోభం, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానంపై ప్రకటన చేసింది. కిసాన్ ఐక్యత, కార్పొరేట్-మతపరమైన బంధానికి వ్యతిరేకంగా కిసాన్, కార్మిక ఐక్యత, ఎస్‌కెఎం నాయకులపై ప్రతీకార దాడిని ఖండిస్తూ తీర్మానాలను కన్వెన్షన్ ఆమోదించింది. ఢిల్లీ సరిహద్దులో కిసాన్ అమరవీరుల స్మారకం, కిసాన్ షహీద్ స్మారక్‌ను నిర్మించాలని సమావేశం ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. గణతంత్ర దినోత్సవం జనవరి 26న ట్రాక్టర్, వాహన కవాతును విజయవంతం చేయాలని, కార్పొరేట్ దోపిడీని అంతం చేస్తామని, ప్రజాస్వామ్య, సెక్యులర్, ఫెడరల్, సోషలిస్ట్ వంటి రాజ్యాంగ సూత్రాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయాలని సదస్సు రైతులు, కార్మికులు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రైతుల భూములను లాక్కోవడానికి, రైతుల ఆర్థిక పరిస్థితిని దిగజార్చేందుకు ఉద్దేశపూర్వకంగా విధానాలను రూపొందించి అమలు చేస్తున్న కేంద్రంలోని కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని శిక్షించాలని దేశ వ్యాప్తంగా రైతులను విజ్ఞప్తి చేసే తీర్మానాన్ని కన్వెన్షన్ ఆమోదించింది. పంటల ఉత్పత్తి, ఆహార సరఫరా గొలుసును నియంత్రించి, లాభాపేక్ష కోసం సామాన్య ప్రజలను మరింత అణిచివేసేందుకు గుత్తాధిపత్యంతో కార్పొరేట్లు వ్యవసాయంలోకి చొరబడేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొంది.

వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానం, కార్పొరేట్ గుత్తాధిపత్యం నుండి బయటపడాలని, ప్రభుత్వ పెట్టుబడి, ఉత్పత్తి సహకార సంఘాలు, ఇతర వ్యక్తుల కేంద్రీకృత నమూనాల ఆధారంగా రైతులకు లాభదాయకమైన ధర, కార్మికులు గౌరవప్రదమైన జీవితం, వేతనాలను పొందాలని డిక్లరేషన్ డిమాండ్ చేసింది. అన్ని వర్గాల ప్రజలకు పెన్షన్‌తో సహా భద్రత లభించాలని పేర్కొంది. ఈ కన్వెన్షన్‌లో ఎస్‌కెఎం నాయకులు దర్శన్ పాల్, మిగతా 7లో

జలంధర్ సదస్సుకు హాజరైన రైతు సంఘాల నాయకులు

ఫాస్ట్‌ట్యాగ్‌లకు కెవైసి తప్పని సరి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రహదారులపై వున్న టోల్‌గేట్ల వద్ద నగదు చెల్లింపుల ద్వారా సమయం వృదా అవుతుందని తీసుకొచ్చిన ఫాస్ట్‌ట్యాగ్‌లకు కెవైసి (నో యువర్ కస్టమర్) తప్పనిసరి చేశారు. ఈ నెలాఖరులోపు ఫాస్ట్ ట్యాగ్‌లను కెవైసి చేయించుకోక పోతే సదరు ఫాస్ట్ ట్యాగ్ సర్వీసును రద్దు చేస్తూ బ్లాక్ లిస్ట్‌లో పెడతామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఎఐ) ప్రకటించింది. ప్రస్తుతం కెవైసి చేయించుకోని వాహనాలను టోల్‌ప్లాజాల వద్ద నిలిపేస్తున్నారు. మీ ఖాతా బ్లాక్‌లిస్ట్‌లో పడిందని కెవైసి చేయించుకోవాలని, ఈ నెలాఖరులోపు కెవైసి చేయించకపోతే శాశ్వతంగా మీ ఫాస్ట్‌ట్యాగ్ సర్వీస్ బ్లాక్‌లిస్ట్‌లో వుంటుందని టోల్‌ప్లాజా సిబ్బంది చెబుతున్నారు. ఒక వాహనం నెంబర్‌తో తీసుకున్న ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్‌ను పలువాహనాలకు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు ఇటీవల కాలంలో పెరిగిపోవడంతో ఇకపై ఏ నెంబర్‌తో ఫాస్ట్‌ట్యాగ్ తీసుకుంటే ఆ వాహనానికి మాత్రమే చెల్లుబాటయ్యేలా ప్రతి వాహనదారుడు తన ఫాస్ట్‌ట్యాగ్ సర్వీస్‌ను ఖచ్చితంగా కెవైసి చేయించుకోవాలని వన్ వెహికిల్ వన్ ఫాస్ట్ ట్యాగ్ విధానాన్ని ఎన్‌హెచ్‌ఎఐ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

అంగన్వాడీల మొర ఆలకించండి !

గిరిపుత్ర

డిసెంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్ల ఉద్యమం మరో ముందడుగు వేస్తోంది. ఇప్పటివరకు ధర్నాలు, ప్రదర్శనలు, 24 గంటల నిరాహార దీక్షలు కొనసాగించిన సంఘాలు నేటి (బుధవారం) నుంచి నిరవధిక నిరాహారదీక్షకు పూనుకుంటామని ప్రకటించాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప చేయడం ఎంతో అవసరం. తెలుగు ప్రజలకు పెద్ద పండుగ అయిన సంక్రాంతిని అంగన్వాడీలు తమ పోరాట శిబిరాల్లోనే జరుపుకోవాల్సిన దుస్థితి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లోని ఏ గృహస్తు అయినా సంక్రాంతికి తన అక్క చెల్లెళ్లను, ఆడబిడ్డలను కుటుంబాలతో సహా రమ్మని వారందరికీ తమ శక్తి కొద్దీ బట్టలు కొని ఇవ్వడం ఆనవాయితీ. కాని ప్రతి సందర్భంలోనూ అంగన్వాడీ అక్క చెల్లెమ్మలంటూ ఎంతో ఆప్యాయత ఒలకబోసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఆనవాయితీ విస్మరించడం అమానుషం.

ఐదేళ్లకోసారి...

అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించామని, వేతనాలు ఐదేళ్లకోసారి మాత్రమే పెంచడం తమ విధానమని జనవరి 12న జరిగిన చర్చల్లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఐదేళ్లకోసారి పెంపుదల అంటే అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తారా? పిఆర్‌సి అమలు చేస్తారా? నిజానికి ఐదేళ్లకోసారి అంగన్వాడీల గౌరవ వేతనాలు పెంచే విధానం ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో గాని, ఏ ఇతర రాష్ట్రంలో గాని లేవు. ఆ మాటకొస్తే విభజిత ఆంధ్రప్రదేశ్‌లోనే 2015లోనూ అటుపిమ్మట 2018లోనూ అంటే మూడేళ్ల వ్యవధిలోనే వేతన పెంపుదల జరిగింది. గతంలో ఉన్నది ఉద్యోగులను వేధించే ప్రభుత్వమని తమది ఉద్యోగ మిత్ర (ఎంప్లాయ్ ఫ్రెండ్లీ) ప్రభుత్వమని గొప్పగా చెప్పుకొనే వైఎస్ఆర్‌సిపి ఇప్పుడు వేతన పెంపుదల ఐదేళ్లకు గాని చేయబోమని ప్రకటించడమే ఉద్యోగ మిత్రుత్వమా? అంతేకాదు అదేదో గత ప్రభుత్వం అలా చేసింది గాని మేము మాత్రం ఐదేళ్లకే చేస్తాం అన్నదే వీరి విధానం అయ్యుంటే 2018లో వేతన పెంపు జరగగా ఒక ఏడాది దాటాక ఆ వెయ్యి రూపాయలైనా ఎందుకు పెంచింది? ఈ పెంపునకు ప్రాతిపదిక ఏమిటి?

అంటే ఏదో నోటికి వచ్చిన ఒక మాట చెప్పడం తప్ప ఒక సూత్రబద్ధమైన విధానం లేదా వైఖరి ఈ ప్రభుత్వానికి లేదన్నది స్పష్టమవుతోంది.

ఒక్క సంవత్సరంలోనే...

గడచిన ఏడాది కాలంలో దేశంలోని 8-9 రాష్ట్రాల్లో అంగన్వాడి మిగతా 2లో



ఏడాది కాలంలో వేతనాలు పెంచిన రాష్ట్రాలు

సంఖ్య	రాష్ట్రం	పెంచిన నెల
1.	మహారాష్ట్ర	మార్చి
2.	ఛత్తీస్‌గఢ్	ఏప్రిల్
3.	రాజస్థాన్	ఏప్రిల్
4.	మధ్యప్రదేశ్	జూన్
5.	కేరళ	నవంబర్
6.	హర్యానా	నవంబర్
7.	బీహార్	జనవరి 24
8.	అరుణాచల్ ప్రదేశ్	జనవరి 24
9.	ఒడిషా	2024

గత నెలరోజుల్లో మరణించిన అంగన్‌వాడీలు

సంఖ్య	పేరు	పని	జిల్లా
1.	వనమ్మ	వర్కర్	నెల్లూరు
2.	సుగుణమ్మ	హెల్పర్	అంబేద్కర్ కోనసీమ
3.	కనకదుర్గ	వర్కర్	కృష్ణా
4.	అశ్వత్థమ్మ	హెల్పర్	శ్రీ సత్యసాయి
5.	అంజమ్మ	హెల్పర్	బాపట్ల
6.	తవిటమ్మ	హెల్పర్	మన్యం పార్వతీపురం
7.	ధరనలక్ష్మీ	వర్కర్	చిత్తూరు

తుది మెరుగులు దిద్దుకుంటున్న అంబేద్కర్ విగ్రహం

- 19న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- 20 నుంచి ప్రజాసందర్శనకు అనుమతి
- నిర్మాణ పనులను పరిశీలించిన విజయసాయి

6

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నెల్లూరులో ఎంపి ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో కారం తింటూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రకాశం జిల్లా ఒంగోలులో గారెలు వండి నిరసన తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

• సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించం • 36వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వేతనాలు పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ వైఖరిని నిరసనగా ముగ్గులు వేస్తూ, పిండి వంటలు వండుతూ, గుంజీలు తీస్తూ, సాష్టాంగ నమస్కారాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. పలుచోట్ల సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. పాలకుల మొండి వైఖరికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు..

ప్రకాశం జిల్లా ఒంగోలులో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. తొలుత ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గారెలు వండి నిరసన తెలిపారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతపురం కలెక్టరేట్ ఎదుట మట్టి తిని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గుంటూరు జిల్లా పెదనందిపాడులో సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నూతన వస్త్రాలు సమర్పించారు. 'రాజన్నా.. నీ బిడ్డ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి బుద్ధులు ప్రసాదించి అంగన్‌వాడీల జీతాలు పెంచే విధంగా చూడు' అని వేడుకుంటూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనకాపల్లిలో ముగ్గులు వేసి, పాటలు పాడుతూ, దేవరాపల్లిలో ఆకులు చేతిలో పట్టుకుని ప్రదర్శనలు చేశారు. సబ్బవరంలో అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం నేతలు మద్దతు తెలిపారు. అల్లూరి జిల్లాలో అన్ని సమ్మె శిబిరాల వద్ద ముగ్గులు వేసి, గిరిజన సంప్రదాయ నృత్యాలు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు. డిప్యూటీ సిఎం రాజన్నదొరకు వినతిపత్రం అందజేశారు. పార్వతీపురంలో సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జోగారావుకు అంగన్‌వాడీలు వినతి పత్రం అందజేసి తమ సమస్యలు విన్నవించారు. కురుపాంలో గంగిరెద్దుకు వినతినిచ్చారు. ప్రకాశం జిల్లా వెలిగండ్లలో వంటా వార్పు చేశారు. యర్రగొండపాలెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి డేవిడ్‌రాజు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కొండపిలో రోడ్డుపై సంక్రాంతి ముగ్గులు వేశారు. నెల్లూరులో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వారి వారి క్యాంపు కార్యాలయాల్లో కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట దీక్షా శిబిరంలో మట్టి తిని నిరసన తెలిపారు. బుక్కరాయసముద్రంలో ఎస్మా ప్రతులను దగ్ధం చేశారు. గుమ్మఘట్ట, గుంతకల్లులో గంజి తాగి నిరసన చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరులో రొట్టెలు కాలుస్తూ నిరసన వ్యక్తం చేశారు. కర్నూలు ధర్నా చౌక్‌లో మోకాళ్లపై నిలబడి, ఆదోనిలో ఎస్మా కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. నంద్యాలలో గాలిపటాలు ఎగరేస్తూ, ఆత్మకూరులో కళ్లకు గంతలు కట్టుకుని, బండి ఆత్మకూరులో పచ్చిగడ్డి తింటూ, బేతంచెర్లలో విస్తరాకుల్లో మట్టి తింటూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో వాకర్స్‌తో, మైలవరంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సంతకాలు సేకరించారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు గంజి తాగి నిరసన తెలిపారు. దీక్షా శిబిరాన్ని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.నాగబ్రహ్మాచారి పాల్గొని సంఘీభావం తెలిపారు. పెదనందిపాడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి ప్రారంభించి సంఘీభావం తెలిపారు. పల్నాడు జిల్లా వినుకొండలో ఉరివేసుకుని నిరసన తెలిపారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద జగనన్నకు సాష్టాంగ నమస్కారాలు చేశారు. కుక్కునూరులో పిండి వంటలు చేసి, జీలుగుమిల్లిలో కుర్చీలాట ఆడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో గడ్డి తింటూ, వీరవాసరంలో మంత్రుల మాస్కులు ధరించి తాడు లాగే ఆట ఆడుతూ నిరసన తెలిపారు. పలుచోట్ల సంతకాలు సేకరించారు. పోడూరులో పిండి వంటలు చేసి నిరసన వ్యక్తం చేశారు. భీమవరం మండలం బేతపూడిలో అంగన్‌వాడీ కార్యకర్త మరియమ్మ గుండెపోటుకు గురవ్వడంతో ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో పిండి వంటలు చేశారు. మండపేటలో హరిదాసు వేషధారణలో నిరసన తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ఇంటింటికీ వెళ్లి సంతకాలను సేకరించారు. తూర్పుగోదావరి, విజయనగరం, కృష్ణా జిల్లాల్లో సమ్మెను కొనసాగించారు.

ప్రభుత్వ వైఖరి సమర్ధనీయం కాదు

భూకేంద్రీకరణ కోసమే కొత్తగా భూ యాజమాన్య హక్కు చట్టం : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

గత 36 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏ మాత్రమూ సమర్థనీయం కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షమందికిపైగా ఉన్న అంగన్‌వాడీలు పండగ రోజుల్లోనూ శిబిరాల్లో ఉంటూ నిరసనలు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపకపోగా చాలా తేలిగ్గా తీసుకుందన్నారు. మొదట అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను అధికారులు పగల గొట్టారని, ఇప్పుడు ఎస్మా ప్రయోగిస్తున్నామంటూ నోటీసులు ఇవ్వడం, లక్షమందిని ఉద్యోగాల నుంచి తీసేస్తామని బెదిరిస్తున్నారని వివరించారు. అంగన్‌వాడీల పిల్లలకు, తల్లులకు పాలు, గుడ్లు, పౌష్టికాహారం అందించనందుకే ఎస్మా ప్రయోగించామంటూ రాష్ట్ర ప్రభుత్వం కారణాలు చూపుతోందని దుయ్యబట్టారు. గతేడాది మూడు నెలలు అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు రాష్ట్ర ప్రభుత్వమే అందించలేదని గుర్తు చేశారు. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై ఎస్మా ప్రయోగించాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. చర్చలకు పిలిచి జులైలో వేతనం పెంచుతామని చెబుతున్నారని, ఇది ఎన్నికల హామీనా? లేక ప్రభుత్వ నిర్ణయమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా జిఒ రూపంలో ఉండాలన్నారు. అలా కాకుండా ఎన్నికల తర్వాత పెంచుతాం. సమ్మె విరమించడంటే అప్పుడు ఏ ప్రభుత్వం ఉంటుంది? ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కనీస వేతనం అమలు చేయాలని అంగన్‌వాడీలు కోరుతున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేని ప్రభుత్వం చెప్పడంతో కనీసం మూడు, నాలుగు వేలు పెంచడని అంటున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. తెలంగాణలో కన్నా వెయ్యి రూపాయిలు ఎక్కువ ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం 2018లో పెంచిన దాన్నే తాము పెంచామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రెండు పర్యాయాలు పెంచినా ఈ ప్రభుత్వం ఒకసారి కూడా వేతనం పెంచలేదన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూయాజమాన్య హక్కు పేరుతో కొత్తగా తెచ్చిన చట్టం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. భూకేంద్రీకరణ వల్ల లబ్ధి పొందే కంపెనీలు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ప్రయోజనకరమని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 80 శాతం భూమికి శాశ్వత యాజమాన్య హక్కు కలిగి ఉన్నారన్నారు. కొత్తగా దీనివల్ల ఏమీ ఉపయోగం లేదని తెలిపారు. సర్వేలు, డ్రోన్‌లు ఉపయోగించి చేస్తోన్న ఈ ప్రక్రియలో తప్పిదాలు చోటు చేసుకుంటున్నాయని, కొత్త వివాదాలు తెరపైకి వస్తున్నాయని అన్నారు. తహశీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే రెండేళ్లలోపు పరిశీలించి హక్కు లేదా సర్టిఫికెట్ ఇస్తారని పేర్కొన్నారని, ఈ పద్ధతి శాశ్వత హక్కుగా ఉందా? లేక ఇప్పటికే శాశ్వత హక్కు ఉన్న వారికి తాత్కాలిక హక్కుగా మార్చడమా? అని ప్రశ్నించారు. గిరిజన భూములకు కూడా రక్షణ ఉండదని తెలిపారు. భూమి మీద ప్రభుత్వ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. దీనివల్ల రియల్ ఎస్టేట్ కంపెనీలు, కార్పొరేట్ కంపెనీలకు భూములు కావాలంటే సేకరించడానికి దోహదం చేస్తుందన్నారు. న్యాయవాదులు చేపట్టిన ఆందోళనకు శ్రీనివాసరావు మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో పోటీపై స్పందిస్తూ, దేశాన్ని మతం పేరుతో నాశనం చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందన్నారు. లౌకిక పార్టీలతో చర్చించి ముందుకు సాగుతామని చెప్పారు. రాష్ట్రానికి బిజెపి అన్ని రకాలుగా అన్యాయం చేసినా వైసిపి, టిడిపి, జనసేన పార్టీ నోరు విప్పడం లేదన్నారు. వీటితో ఎలాంటి అవగాహనా ఉండబోదని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, చాలీ చాలని జీతాలతో ఎలా బతకాలని యూనియన్ నేతలు ప్రశ్నించారు. తెలంగాణ కంటే అదనంగా వెయ్యిరూపాయలు పెంచుతామని సిఎం ప్రకటించి ఎన్నికల ప్రణాళికలో పెట్టారన్నారు. కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని, సంతకాల కార్యక్రమం పూర్తికాగానే సిఎంకు త్వరలో పంపిస్తామన్నారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించమని తాము విజ్ఞప్తి చేస్తే ఎస్మా ప్రయోగించి ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తూ షోకాజ్ నోటీసులివ్వడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. మీడియాసమావేశంలో సిఐటియు నేతలు జె రత్నకుమారి, ఉమాదేవి, రమాదేవి, ఐఎఫ్‌టియు నుంచి పద్మ, రవిచంద్ర, ఎఐటియుసి నుంచి పి ప్రకాష్, కెఆర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్వాడీల మొర ఆలకించండి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులకు వేతనాలు పెరిగాయి. 2023 మార్చిలో మహారాష్ట్ర, ఏప్రిల్‌లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ జూన్లో, నవంబర్ నెలలో కేరళ, హర్యానా తరతమ స్థాయిలో వేతనాలు పెంచాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అత్యధికంగా 54 శాతం పెంచింది. మన పొరుగునే ఉన్న ఆ గిరిజన రాష్ట్రంలో ప్రభుత్వం తీరు అలా ఉంటే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామని చెప్పే ఈ రాష్ట్ర పాలకులు అందులో సగం శాతమైనా వేతన పెంపుదల చేయలేరా? కింది పట్టిక చూస్తే ఏ యే రాష్ట్రాల్లో ఎలా పెరిగింది గమనించవచ్చు. కొత్త సంవత్సరంలో బీహార్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతన పెంపుదల ప్రకటించింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 16న అంగన్వాడీలకు వేతనం పెంచింది. మరో వెనుకబడిన రాష్ట్రంగా చెప్పబడే ఒడిశాలోను త్వరలో అంగన్వాడీలు, ఆశాలకు వేతనం పెంచబోతున్నట్టు క్యాబినెట్ మంత్రి హోదా కలిగిన ప్రభుత్వ నేత గత వారం వెల్లడించారు. అంగన్వాడీలు దేశంలో గణనీయమైన రాష్ట్రాల్లో వేతన పెంపుదల సాధించు కున్నారు. ఈ నేపథ్యంలోనైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచించడం మంచిది.

కోర్టులు చెప్పినా వినరా?

రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానాలు చెప్పిన మాటలు కూడా చెవికెక్కుతున్న పరిస్థితి లేదు. అంగన్వాడీలు చేస్తున్న ప్రధాన డిమాండ్లలో రెండవది గ్రాట్యుటీ చెల్లింపు. సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం దాదాపు ఏడాది క్రితమే ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నదే ఆ డిమాండ్. దాన్ని సైతం అమల్జేయకుండా మంత్రులు 'అలా అయితే కోర్టు ధిక్కార నేరం కింద మా మీద సుప్రీంకోర్టులో కేసు వేసుకోండి' అని చర్చల్లో వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం వారి విజ్ఞతకే వదిలిపెట్టాలి. అంతేకాదు పొరుగున ఉన్న కర్ణాటకలోనూ అంగన్వాడి వర్కర్‌కు రూ.11,500, హెల్పర్‌కు రూ.7,000 వేతనం చెల్లిస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనే 2023 నవంబర్ 27న ఆ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎంఎస్ సంజయగౌడ్ ఇచ్చిన తీర్పులో అంగన్వాడీలు లబ్ధిదారులకు సకల సేవలను సమర్ధవంతంగా అందజేస్తున్నారని, వారికిస్తున్న వేతనాలు ఏ మాత్రం బాగోలేవని వ్యాఖ్యానించారు. మనతో సమాన వేతన విధానం గల సరిహద్దు రాష్ట్రం పట్ల అక్కడి హైకోర్టు అంత స్పష్టంగా తీర్పునిచ్చినా ఇక్కడి ప్రభుత్వం మాత్రం 'మేము చాలా ఇచ్చేస్తున్నాం' అనే రీతిలో వ్యవహరించడం 'నవ్విపోదురుగాక...' అన్నట్టుంది.

ఇంకెందరు బలి కావాలి?

అంగన్వాడీలు ఆందోళన చేస్తున్నా వేతనాల విషయంలో ప్రభుత్వం మొండి పట్టుదలకు పోవడంతో కొంతమంది వర్కర్లు హెల్పర్లకు ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యాయి. ఒత్తిడికి గురైన పేద మహిళలు నిరసన శిబిరాల్లో లేక ఆందోళ నకు వెళ్తున్నప్పుడో తనువు చాలించిన పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం. ఇప్పటికే రాష్ట్రంలో ఏడుగురు అంగన్వాడీలు హఠాన్మరణం చెందారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో స్పందించి అంగన్వాడీలకు వేతనం పెంచాలి. లేకపోతే 'ఇంకెంత మంది బలి కావాలి ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి' అని అంగన్వాడీలు ఊరూ వాడా నినదిస్తారు... ఈ ప్రభుత్వాన్ని నిలేస్తారు. తస్మాత్ జాగ్రత్త!

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కోర్టుల తీర్పులకూ వక్రభాష్యాలు చెప్పడం వైసిపికే చెల్లు: అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అబద్ధాలు, అసత్య ప్రచారాలే అజెండాగా అధికార వైసిపి నాయకులు, మంత్రు లు పనిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు విమర్శించారు. రాజకీ య ప్రయోజనాల కోసం కోర్టు తీర్పులకు కూడా వక్రభాష్యాలు చెప్పడం వైసిపికే చెల్లిందన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సర్వోన్నత న్యాయం స్థానం ఇచ్చిన తీర్పును కూడా వక్రీకరించడం వైసిపి నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుపై విషం చిమ్మడం వైసిపికి పరిపాటిగా మారిందన్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం జడ్జిమెంట్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయినందున భారత ప్రధాన న్యాయమంత్రి (సిజెఐ)కి నివేదిస్తే దాన్ని కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవడం తగదన్నారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా అరెస్టు జరిగిన ఈ కేసులో 17ఎ పై న్యాయమూర్తులు తమ అభిప్రాయాలు చెప్పా రు. అయితే ఈ అభిప్రాయాలను తప్పుదోవ పట్టించేలా వైసిపి వక్రీకరిస్తోందని విమర్శించారు. ఈ కేసు పూర్తిగా 17ఎ వర్తిస్తుందా లేదా అనే అంశానికి సంబంధిం చి సాగిందని, కేసు మూలాలు, ఇతర అంశాలు ఏవీ ఈ తీర్పులో చర్చకు రాలేదని గుర్తు చేశారు. చంద్రబాబు కేసుల్లో ఇప్పటికీ ఒక్క ఆధారం కూడా చూపలేకపో యారని విమర్శించారు. హైకోర్టు బెయిల్ ఉత్తర్వుల్లో సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. రూ.43 వేల కోట్ల అవినీతిలో కూరుకుపోయి 3,500 వాయిదాలతో రోజులు నెట్టుకొస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దళం కూడా తమపై విమర్శలు చేస్తే ప్రజలెవ్వరూ హర్షించరని తెలిపారు.

విశాఖ ద్వారకా బస్సు స్టేషన్

బోసిపోయిన విశాఖ

ప్రజాశక్తి- విశాఖ

మహా విశాఖ నగరం సోమ, మంగళవారాల్లో బోసిపోయింది. నగరవాసుల్లో అత్యధికులు సంక్రాంతి పండగకు స్వస్థలాలకు తరలివెళ్లిపోవడంతో నగరం నిర్మానుష్యంగా మారింది. నిత్యం వాహనాల మోత, ట్రాఫిక్ జామ్‌లతో పద్మవ్యూహాన్ని తలపించే నగరంలోని రోడ్లన్నీ ఖాళీగా కనిపించాయి. వారం రోజులుగా అడుగుపెట్టేందుకూ ఖాళీలేని ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వేస్టేషన్లలో సోమవారం జనమే కానరాలేదు. మంగళవారం సాయంత్రం నుంచి మళ్లీ తిరుగు ప్రయాణాలతో కాసింత సందడి వాతావరణం కనిపించింది. సోమవారం విశాఖ నుంచి నుంచి 400 స్పెషల్ సర్వీసులను నడిపితే మంగళవారం నాటికి 200కి కుదించినట్టు సమాచారం. జనాలు లేకపోవడంతో హోటళ్లలో విక్రయాలు తగ్గిపోయాయి. చాలాచోట్ల మూతపడ్డాయి.

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్(అనంతపురం జిల్లా)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా యల్లనూరు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి ఇంద్రసేనారెడ్డి (49) పుట్టు మూగవారు. తనకున్న మూడు ఎకరాల పొలంలో గత కొన్నేళ్లుగా చీని పంట సాగు చేస్తున్నారు. పంట సాగు నిమిత్తం దాదాపు రూ.17 లక్షల వరకు అప్పులు చేశారు. పంటలో నష్టాలు రావడంతో చేసిన అప్పులు తీర్చడం కష్టమై మనస్తాపంతో ఇంట్లోనే పురు గుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఆయనను తాడిపత్రి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇంద్రసేనా రెడ్డికి భార్య రామాంజనమ్మ, ఇద్దరు కుమారు లు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీలకు నోటీసులు

ప్రజాశక్తి- గుంటూరు

గుంటూరు జిల్లా మంగళగిరి, ఫిరంగపురం, మేడికొండూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీలకు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. విజయవాడలో బుధవారం చేపట్టనున్న నిరవధిక నిరాహార దీక్షలకు వెళ్లవద్దని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. తాడేపల్లికి చెందిన సిఐటియు నాయకులు వేముల దుర్గారావుకు కూడా పోలీసులు నోటీసులు ఇచ్చారు.

'సంక్రాంతి దందా'పై జివిఎల్ దాటవేత

కమ్యూనిస్టు పార్టీలు, కమ్యూనిస్టు పత్రికలపై అనుచిత వ్యాఖ్యలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఈ నెల 12 నుంచి 15 వరకూ 'జివిఎల్ టీం-ఎస్‌బిఐ' బ్యానర్‌పై అట్టహాసంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఎస్‌బిఐ నుంచే కాకుండా ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుంచీ వసూలు చేసిన నిధులపై రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు సమాధానం చెప్పకుండా దాట వేశారు. సంక్రాంతి సంబరాల అనంతరం మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. 'కల్చరల్ కార్యక్రమాలు ఘనంగా చేశారు కదా... ఎంత ఖర్చయింది? ఎవరెవరికి ఎంతెంత రెమ్యునరేషన్ ఇచ్చారు? ఈ నిధులు ఎలా వచ్చాయి' అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా వాటికి సమాధానం చెప్పకుండా సమావేశం అయిందనిపించారు. ఓ కమ్యూనిస్టు పార్టీ తనపై విమర్శలు చేసిందంటూ ఎదురు దాడికి దిగారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కనుమరుగైపోయాయని అనుచిత వ్యాఖ్యలు చేశారు. వాటి విమర్శలను, కమ్యూనిస్టు పార్టీ పత్రికలో తనపై వచ్చే వార్తలను పట్టించుకోబోనని అన్నారు.

జివిఎల్‌ది పక్కా రాజకీయ అవినీతి : సిపిఎం

సంక్రాంతి సంబరాల పేరిట లక్షలాది రూపాయలు దంచుకోవడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'జివిఎల్ టీం-ఎస్‌బిఐ కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహించడమేంటి? ఇది పక్కాగా రాజకీయ అవినీతి. కేంద్రాన్ని అడ్డం పెట్టుకుని విశాఖలో జివిఎల్ అధికార దుర్వినియోగం చేయడం దారుణం' అని పేర్కొన్నారు. సంబరాలకు ఎంతెంత వసూలు చేశారో ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎస్‌ఆర్ నిధులను సామాన్య ప్రజల సంక్షేమం, అత్యవసర సదుపాయాలకు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా బిజెపి వాడుకోవడం భారతీయ సంస్కృతా అంటూ ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జివిఎల్ వ్యవహారంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఉరవకొండలో ఉద్రికత్త

తప్పుడు ఫిర్యాదుపై కార్మికులకు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి- రాయదుర్గం (అనంతపురం)

అధికారి తప్పుడు ఫిర్యాదుతో అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. తమకు బకాయి ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ రాయదుర్గం, కల్యాణదుర్గం నియోజకవర్గాలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోగా, తాగునీటి పథకం పైపులు ధ్వంసం చేశారని ఆరోపిస్తూ ఉరవకొండ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాసులు సోమవారం ఫిర్యాదు చేశారు. దీంతో, ఆరుగురు కార్మికులపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవ్వడంతో కార్మికులతోపాటు సిఐటియు నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడు ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను తప్పుడు ఫిర్యాదుపై నిలదీశారు. ఈ సందర్భంగా కార్మికులకు, అధికారులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో, ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకొని వారికి నచ్చజెప్పారు. విచారణ తర్వాతే దీనికి అనుగుణంగా కేసు నమోదు చేస్తామని నచ్చజెప్పి కార్మికులను అక్కడి నుంచి పంపేశారు.



ఉరవకొండ పోలీసు స్టేషన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న శ్రీరామిరెడ్డి తాడునీటి పథకం కార్మికులు, సిఐటియు నాయకులు

వాణిజ్యం, వ్యాపారం మరింత సులభతరం

(మొదటిపేజీ తరువాయి)

దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, నాసిన్ డిప్యూటీ జనరల్ కెఎన్.రాఘవన్, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో సోమందేపల్లికి చెందిన సిపిఎం నాయకులను పోలీసులు సోమవారం రాత్రి అరెస్టు చేసి మడకశిర స్టేషన్‌కు తరలించారు. నాసిన్ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం గతంలో ఈ నాయకులు పోరాడారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల నాయకులు ఎస్.చాంద్ బాషా, బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశులు, సిఐటియు మండల కార్యదర్శి కొండా వెంకటేశ్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో పెట్టారు. ప్రధాని పర్యటన అనంతరం వారిని విడుదల చేశారు. అక్రమ అరెస్టులను సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ఖండించారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలని అడిగేందుకు వీల్లేకుండా సిపిఎం నాయకులను ప్రభుత్వ ప్రోద్బలంతో ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.

టిడ్కో ఇళ్ల అప్పగింతకు మీనమేషాలు

- ఆగ్రహంతో లబ్ధిదారులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

టిడ్కో ఇళ్ల అప్పగింతకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ఏళ్ల తరబడి ఎదురు చూస్తోన్న లబ్ధిదారులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఇళ్లను తమకు అప్పగించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? లేదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడ్కో ఇళ్ల పంపిణీ తంతును ప్రభుత్వం మరోసారి తెరపైకి తెచ్చింది. పట్టణ పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో 2.62 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం వీటిని పూర్తి చేయకుండానే లబ్ధిదారులకు అర్ధక పత్రాలు అందజేసింది. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం ఇచ్చిన పత్రాలను రద్దు చేసి వైసిపి ప్రభుత్వంతో మరోసారి లబ్ధిదారులకు పత్రాలు ఇచ్చింది. ఆయా గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాల కల్పన పేరిట ఇళ్ల అప్పగింతకు మూడేళ్లపాటు అదిగో... ఇదిగో అంటూ నెట్టుకొచ్చింది. టిడ్కో ఇళ్లను వెంటనే అప్పగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడంతో కొన్ని పట్టణాల్లో సుమారు 1.10 లక్షల ఇళ్ల వరకు పంపిణీ జరిగింది. ఈ పేరుతో 2022లో ప్రభుత్వం సంబరాలను కూడా చేపట్టింది. టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ విజయనగరం ఉమ్మడి జిల్లాకు చెందినవారు కావడంతో విజయనగరం నగర పరిధిలోని సారిపల్లిలో ఈ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అప్పట్లో ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయనగరం పరిధిలోని సారిపల్లిలో 2,656 మంది లబ్ధిదారులకు, సోనియానగర్‌లో 1,120 మంది లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాల్సి ఉండగా, సారిపల్లిలో 1,600 మందికి, సోనియానగర్‌లో 32 మందికి మాత్రమే ఇళ్లు అప్పగించారు. విజయనగరం జిల్లా కేంద్రంలో ఇంకా 2,112 మందికి ఇళ్లు అప్పగించాల్సి ఉంది. నెల్లిమర్ల మండల కేంద్రంలో 576, బొబ్బిలిలో 1680, రాజాంలో 336 చొప్పున మూడు కేటగిరీల్లో మొత్తం 6,368 ఫ్లాట్ల నిర్మాణాలు చేపట్టినట్టు అధికారులు చెబుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, పార్వతీపురం, పాలకొండ పట్టణాల సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గృహ సముదాయాల్లో కలిపి 1.50 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాల్సి ఉంది. దీంతో, అద్దె భారాన్ని భరించలేకపోతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో విజయనగరంలోని టిడ్కో ఇళ్లను టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ ఐదు రోజుల క్రితం పరిశీలించారు. ఫిబ్రవరి నెలాఖరులోపు రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విజయనగరం సమీపంలోని సారిపల్లి వద్ద నిర్మించిన టిడ్కో కాలనీని పరిశీలిస్తున్న చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ (ఫైల్ ఫోటో)

ఇల్లు అప్పగించకపోవడంతో ఇబ్బందులు

టిడ్కో ఇల్లు అప్పగించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. టిడ్కో ఇంటికి మూడేళ్ల క్రితం రూ.50 వేలు డిపాజిట్ చేశాం. ఇప్పటికీ ఇల్లు పూర్తి చేసి అప్పగించలేదు. వెంటనే టిడ్కో ఇంటి నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలి.

- కాకల పద్మ, టిడ్కో గృహ లబ్ధిదారు, బొబ్బిలి

ప్రభుత్వంపై నమ్మకంతో సమ్మె విరమించండి

- అంగన్‌వాడీలతో మంత్రి బొత్స

ప్రజాశక్తి-మెరక ముడిదాం (విజయనగరం)

ప్రభుత్వంపై నమ్మకముంచి అంగన్‌వాడీలు సమ్మె విరమించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. అంగన్‌వాడీల డిమాండ్లలో చాలా వాటికి ప్రభుత్వం అంగీకరించిందని, సమ్మె కాలంలో జీతాలూ ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు జీతాలు పెంచడం సరికాదని, రెండు నెలలు ఆగితే వెయ్యి కాదు రెండు వేల ఇస్తామని తెలిపారు. విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం సోమలింగా పురంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిరిపురం వెంకట రమణరాజు ఇంటికి కనుమ పండగ సందర్భంగా మంగళవారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ నాయకులు పి మాలతితో పాటు పలువురు కార్యకర్తలు మంత్రిని కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ప్రభుత్వం మీ సమస్యలపై సానుకూలంగా ఉందన్నారు. పెద్ద మనసుతో గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అందిస్తున్న సేవలను అందించాలని కోరారు.

kotak కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051 కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటీ పార్క్, జనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ రుణగ్రహీతలు/బకాయిదారులు బంగారు ఆభరణాలను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలను వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించింది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తదుపరి ఇక్కడ నిర్వహించబడుతుంది:- తేదీ: 25 జనవరి-2024 & 29 జనవరి-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎసి నెం.	కర్జదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేదీ
GLN2639267	ఆకాశగిరి విజయ్ కుమార్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	ఏలూరు	57.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2653590	వాలువుల అరుణ ప్రశాంత్	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రినగర్	8.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2750833	బాలా శేషు బాబు	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	73.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2855789	బాలా శేషు బాబు	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	48.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2925770	బాలా శేషు బాబు	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	38.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2802855	అట్లూరి రాధ	ఆం.ప్ర	విజయవాడ	నంద్యాల్	132.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2895520	అంగిరేకుల కోటేశ్వర రావు	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	72.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2781533	అరిగి గౌరి	ఆం.ప్ర	విజయవాడ	సీతమ్మధార	58.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2723915	అనుమోలు సుధాకర్	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	28.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2902006	అశోక్ కుమార్ నాదెళ్ళ	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	207.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2902044	అశోక్ కుమార్ నాదెళ్ళ	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	199.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2438397	అట్లూరి నంద కుమారి	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	89.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2853232	బానా చౌడప్ప	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	30.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2918525	బాణాల పుష్ప	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	41.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2914390	బండి జగదీశ్వర రావు	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రినగర్	26.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2869563	బండి రామక్రిష్ణ ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	20.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2812747	బాథో గోవిందా	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	5.33	25-01-2024 తేదిన/ తరువాత
GLN2942850	బీమతాటి సునీల్‌బాబు	ఆం.ప్ర	విజయవాడ	నెల్లూరు	15.95	25-01-2024 తేదిన/ తరువాత
GLN2695800	బొక్కాబాబు కోటేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	నందిగామా	15.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2746652	బొల్లి మహేష్ బాబు	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	34.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2719305	బోండా దుర్గాబాయి	ఆం.ప్ర	విజయవాడ	ఏలూరు	46.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2931934	బొందిలి నాగలక్ష్మి బాయి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	45.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2775308	చల్లపల్లి దేవి భవాని	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ 1	26.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2854590	చింతా పార్థసారథి	ఆం.ప్ర	విజయవాడ	అనకాపల్లి	59.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2937963	దేవిశెట్టి రంగారెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	అరుండేల్‌పేట్	40.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2677030	ధర్మవరం సుబహన్ బాషా	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్	108.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2761933	ధర్మవరం సుబహన్ బాషా	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	12.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2939390	దొరయ్య మత్తడి	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	19.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2827368	ఈపి లక్ష్మి	ఆం.ప్ర	విజయవాడ	పర్వతీపురం	74.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2930128	గాజులపల్లి నాగరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	50.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2900023	గరగ జగదీష్ బాబు	ఆం.ప్ర	విజయవాడ	తనుకు	48.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2767828	గోపవరం లక్ష్మి ప్రసన్న	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	46.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2593360	గోపురం మహమ్మద్ యూసుఫ్	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్	22.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2761210	గోపురం మహమ్మద్ యూసుఫ్	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్	102.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2941339	గూడపాటి కనకరత్నం	ఆం.ప్ర	విజయవాడ	తనుకు	24.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2902362	గురజన వీర వెంకట లక్ష్మిదేవి	ఆం.ప్ర	విజయవాడ	దనవాయిపేట్	14.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2907517	ఇంద్ల శ్రీనివాస రావు	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	7.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2749322	జానా బాబురావు	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	20.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2701290	జివ్వాని రమేష్	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	221.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2663684	జయవరపు తులసి వెంకటరత్నం	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	23.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2839010	జొన్నలగడ్డ సత్యనారాయణ	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	36.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2733531	కె ముని క్రిష్ణయ్య	ఆం.ప్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	70.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2747764	కె ముని క్రిష్ణయ్య	ఆం.ప్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	84.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2935200	కాజా సాంబశివ రావు	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	17.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2890896	కమతం మాదవి	ఆం.ప్ర	విజయవాడ	పాపనైదుపేట్	37.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2934343	కమతం మాదవి	ఆం.ప్ర	విజయవాడ	పాపనైదుపేట్	31.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2783260	కర్రు ధనరాజ్	ఆం.ప్ర	విజయవాడ	రాంచంద్ర	21.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2573774	కార్తీక్	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్	49.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2680190	కాసరగడ్డ వెంకట నరేంద్ర	ఆం.ప్ర	విజయవాడ	నందిగామా	56.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2930653	కట్టా రజని	ఆం.ప్ర	విజయవాడ	నందిగామా	146.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2931340	కట్టా అప్పల నరసింహారావు	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	48.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2931838	కట్టా అప్పల నరసింహారావు	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	88.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2928528	కాయిత లక్ష్మీపతి	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	433.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2576049	కొదమగుల్ల భారత్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	24.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2942865	కొలికిపాముల రత్తాలు	ఆం.ప్ర	విజయవాడ	ఏలూరు	19.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2740266	కొండ్ర లక్ష్మీనారాయణమ్మ	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	43.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2768370	కొత్తమాసి విజయ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	నంద్యాల్	41.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2929851	కూకట్లపల్లె కుమారి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపూర్	12.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2840946	లక్కంశెట్టి గౌరిక	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	224.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2934830	లక్కంశెట్టి గౌరిక	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	106.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2868152	లక్ష్మీ లలిత జె	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	120.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2923523	ఎం బాలాజీ వెంకటేశ్వర్లు	ఆం.ప్ర	విజయవాడ	తరుపతి	93.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2832130	మాదినేని ఆది నారాయణ	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	179.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2595342	మంగళపూడి కిషోర్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	114.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2820637	మన్నె బుచ్చయ్య	ఆం.ప్ర	విజయవాడ	విద్యానగర్	131.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2927358	మట్టపల్లి చౌడమ్మ	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	36.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2896236	మొగరాల చిరంజీవి	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	10.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2928995	మహ్మద్ నయీమ్ సిద్దిక్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	47.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2691469	మూలేమాన్ ఖాదర్ లింగ	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	19.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2901844	ముంద్రు సుధాకర్	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	40.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2686828	నారాయణ శ్రీనివాసులు	ఆం.ప్ర	విజయవాడ	నెల్లూరు	16.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2933081	ఓసూరి శ్రీకాంత్	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	37.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2791854	ఓసూరి రాజు	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	24.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2897840	పి రాజేష్	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	60.50	25-01-2024తేదిన/ తరువాత
GLN2770057	పి హీనా కౌసర్	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	88.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2616549	పి ఎన్ మల్లేశ్వర రావు లాం	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	56.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2664367	పి రవితేజ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	69.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2567645	పేరాల ముని రామయ్య	ఆం.ప్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	126.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2778001	పేరూర్ అమానుల్లా ఖాన్	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	110.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2904234	పిల్లెం సురేష్	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	27.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2894123	పొక్కులూరి రామ్ సందీప్	ఆం.ప్ర	విజయవాడ	దనవాయిపేట్	62.40	25-01-2024 తేదిన/ తరువాత
GLN2943104	పొలిమెట్ల రచన	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	23.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2943119	పొలిమెట్ల రచన	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	11.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2912105	పొట్నూరు దినేశ్వర రావు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	21.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2913719	పొట్నూరు దినేశ్వర రావు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	88.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2682375	ప్రత్తిపాటి జాన్ జోషి	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	7.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2759865	రాచా రామలక్ష్మి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	35.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2756506	రంగ మురళీ క్రిష్ణమూర్తి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	36.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2931804	రెడ్డం నరసింహా రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	137.90	25-01-2024 తేదిన/ తరువాత
GLN2700231	ఎస్ ఏ మహ్మద్ సబ్బీర్	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	34.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2874210	ఎస్ బాలక్రిష్ణ నాయక్	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	41.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2741079	ఎస్ కె షఫీ	ఆం.ప్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	51.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2863800	సంద్ర రమేష్	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్	87.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2818554	సయ్యద్ ఆదం షఫివుల్లా	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	16.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2681972	శీలం జితేంద్ర	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	57.70	25-01-2024 తేదిన/ తరువాత
GLN2782890	షేక్ రషీద్	ఆం.ప్ర	విజయవాడ	నెల్లూరు	16.34	25-01-2024 తేదిన/ తరువాత
GLN2779595	షేక్ అబ్దుల్ కరీం	ఆం.ప్ర	విజయవాడ	నందిగామా	13.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2668992	షేక్ బషీర్ అహ్మద్ రాహుల్	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	33.69	25-01-2024 తేదిన/ తరువాత
GLN2842185	షేక్ మోటాడు గౌస్ పీర్	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	15.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2746165	శిల్ప కందేపు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజీపల్లి	47.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2746199	శిల్ప కందేపు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజీపల్లి	55.80	25-01-2024 తేదిన/ తరువాత
GLN2711572	శ్రీగిరిరాజు రాధాదేవి	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	19.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2761990	శ్రీకాంత్ బొంత	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	8.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2921482	శ్రీరామ్ రవి కుమార్	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట్	11.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2733420	శ్రీశైలపు నాగేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	165.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2754017	శ్రీశైలపు నాగేశ్వర రావు	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	117.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2671666	సుధీర్ ఎస్	ఆం.ప్ర	విజయవాడ	తిరుపతి	8.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2930243	స్వరూప రాణి ముడిలి	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	48.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2726082	సయ్యద్ మహమ్మద్ అలీ	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	13.50	25-01-2024 తేదిన/ తరువాత
GLN2754262	సయ్యద్ మహమ్మద్ అలీ	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	21.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2739170	తలారి మాధవి	ఆం.ప్ర	విజయవాడ	అనంతపూర్	62.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2834518	తల్లం సుచిత్ర	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	162.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2905235	తమ్మారెడ్డి శివ వెంకట సత్యనారాయణ రావు	ఆం.ప్ర	విజయవాడ	లతితానగర్	25.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2820453	తమ్మిశెట్టి వెంకట రమణయ్య	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపూర్	24.20	25-01-2024 తేదిన/ తరువాత
GLN2934136	ఉషారాణి.	ఆం.ప్ర	విజయవాడ	పెనుకొండ	23.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2938646	వాడపల్లి పృథ్వీ రాజ్	ఆం.ప్ర	విజయవాడ	అనకాపల్లి	94.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2704500	వాసంశెట్టి దుర్గప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్ర	18.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2914613	వేమా శ్రీనివాస రావు	ఆం.ప్ర	విజయవాడ	విజయనగరం	23.00	25-01-2024 తేదిన/ తరువాత
GLN2594250	వెంకటరెడ్డి గారి యోగానంద్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	195.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2764902	వెంకటేశ్వర్లు సిరంశెట్టి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ్	487.10	25-01-2024 తేదిన/ తరువాత
GLN2577223	విలయకులు అయ్యన్న	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	19.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2930672	వుప్పాల సాయిశ్యామ్	ఆం.ప్ర	విజయవాడ	వాల్తేరు	111.60	25-01-2024 తేదిన/ తరువాత
GLN2688462	యండ్రపు పద్మావతి	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	47.30	25-01-2024 తేదిన/ తరువాత
GLN2913950	యెలగల యెరుకునాయుడు	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	17.80	25-01-2024 తేదిన/ తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఓరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.

వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.

వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.,
ఫోన్-9700699936/9110330228

షెడ్యూల్-13 ఫైళ్లన్నీ ఆర్థికశాఖ వద్దే

- సిఎస్‌కు విద్యాశాఖ నివేదిక

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి హామీలుగా వచ్చిన జాతీయ స్థాయి సంస్థల్లో మౌళికాభివృద్ధి పనులు ఇబ్బందుల్లో పడుతున్నాయి. ఈ అభివృద్ధికి సంబంధించిన ఫైళ్లు ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. దీనిపై ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన సమీక్షలో విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఆ తరువాత ఆ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని ఆర్థికశాఖకు కూడా లేఖ రాశారు. ప్రధానంగా తొమ్మిది సంస్థల వివరాలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆర్థికశాఖకు రాసిన తమ లేఖలో పేర్కొన్నారు. కర్నూలులోని ట్రిపుల్ ఐటి (డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్), తిరుపతిలోని సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, అనంతపురంలోని సెంట్రల్ యూనివర్శిటీ, తాడేపల్లిగూడెంలోని నిట్‌కు సంబంధించిన తొమ్మిది ఫైళ్ల ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

వీటిల్లో కర్నూలు సంస్థకు సంబంధించి రోజుకు రెండు మిలియన్ లీటర్ల నీటి సరఫరాకోసం 22 కోట్ల రూపాయలు, అదే పనులను ఆర్‌డబ్ల్యుఎస్ నుంచి కర్నూలు మున్సిపాల్టీకి తరలించే ఫైలుతోపాటు విద్యుత్ లైన్ల పనుల ఫైలు కూడా పెండింగ్‌లోనే ఉంది. తిరుపతి ఐఐఎస్ఇఆర్ సంస్థకు సంబంధించి కాంపౌండ్ వాల్ పనులు, అనంతపురం జిల్లాలోని సెంట్రల్ యూనివర్శిటీకి సంబంధించి అనంతపురం-తాడిప్రతి మధ్య రెండు లేన్ల రోడ్డు నిర్మాణ పనులు, ఇదే సంస్థకు నీటి సరఫరా ఫైలు, తాడేపల్లిగూడెంలోని 33కెవి, 11 కెవి స్థాయి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు పనుల ఫైలు కూడా ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు విద్యాశాఖ తమ లేఖలో పేర్కొంది. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకుగాను అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

వలంటీర్లకు ప్రచార బాధ్యతలు!

- ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవాలని ఎమ్మెల్యేల సూచన
- వలంటీర్లకు వందనం పేరుతో చైతన్య సదస్సులు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల్లో వలంటీర్లను ఉపయోగించవద్దని ఎన్నికల సంఘం చెబుతున్నా వైసిపి ప్రభుత్వం ప్రచార బాధ్యతను వలంటీర్లకు అప్పగిస్తోంది. వలంటీర్లకు ప్రత్యేక తాయిలాలు ఇచ్చి వారి ద్వారా ప్రజలను వైసిపికి అనుకూలంగా మార్చే ప్రయత్నాలు చేస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి మేలు చేసేలా ప్రచారం చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయాల వలంటీర్లకు మంత్రులు, ఎమ్మెల్యేలు తర్ఫీదు ఇస్తున్నారు. ప్రతి వలంటీరు పరిధిలోని నివాసాల డేటాను ఇప్పటికే వైసిపి సమీకరించింది. దీని ఆధారంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలను కలిసేందుకు కార్యాచరణ రూపొందించారు. వలంటీర్లు వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఎలా ప్రచారం చేయాలో నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, వైసిపి సమన్వయకర్తలు వివరిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే తొలివేటు వలంటీర్లపైనే పడుతుందని, వలంటీర్ల వ్యవస్థ ఉండదని వారిని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగవని, ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు పింఛన్లు ఇవ్వరని ప్రజలకు వివరించాలని సూచిస్తున్నారు. వైసిపి నాయకుల సిఫార్సుల మేరకు మిమ్మల్ని (వలంటీర్లు)ను నియమించామని, మీరు మా పార్టీ కార్యకర్తల కన్నా ఎక్కువని ఈ సమావేశాల్లో చెబుతున్నారు. వలంటీర్ల నియామకానికి ఎటువంటి రాత పరీక్షలూ నిర్వహించలేదని, వైసిపి నాయకులు సూచించిన వారికే అవకాశం ఇచ్చామని, వలంటీర్లుగా మీరు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలని వివరిస్తున్నారు. 'వైసిపి గెలవకపోతే మీరు ఉండరు... మేం ఉండం' అని ఇటీవల గుంటూరులో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు టిడిపి గెలవకుండా వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులకు వాస్తవ పరిస్థితుల వివరించాలని, టిడిపి గెలిస్తే సంక్షేమ పథకాలు ఇంత పక్కాగా అమలు కావని తెలియజేయాలని సూచించారు. వలంటీర్ పరిధిలోని ఒక్కో ఇంటిని ఒక్కొక్క రోజు సందర్శించి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వైసిపికి ఓటు వేయించేలా ప్రయత్నించాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని నియోజకవర్గాల్లో జరిగిన వలంటీర్ల సమావేశంలో ఏటూ తేల్చుకోకుండా తటస్థులుగా ఉన్న వారిని వైసిపికి అనుకూలంగా మార్చేలా ప్రయత్నించాలని ఎమ్మెల్యేలు సూచించారు. తద్వారా ఒక్కో వలంటీరు కనీసం 50 మంది ఓటర్లను మార్చగలిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అధికార లాంఛనాలతో ఆర్మీ ఉద్యోగి అంత్యక్రియలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు (బాపట్ల)

శ్రీరాములు అంతిమయాత్రలో పాల్గొన్న ఆర్మీ ఉద్యోగులు, గ్రామస్తులు, నాయకులు

విధి నిర్వహణలో భాగంగా కాశ్మీర్ లోయలో పడి మృతి చెందిన ఆర్మీ ఉద్యోగి పప్పల శ్రీరాములు అంతిమయాత్ర బాపట్ల జిలా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. శ్రీరాములు గత పదేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. ప్రస్తుతం చండీగఢ్ మంచు పర్వతాల్లో విధులు నిర్వహిస్తుండగా గత నెల 27న జారి లోయలో పడిపోయారు. తోటిసైనికులు గమనించి శ్రీరాములను వైద్య చికిత్స నిమిత్తం వైద్య శాలలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని సోమవారం రాత్రికి చెరుకుపల్లికి తరలించారు. మంగళవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీరాములు భౌతికకాయాన్ని ఆర్మీ సిబ్బంది, గ్రామస్తులు, వైసిపి వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ACRE MAKING ASSETS WORK

అసెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
(ఏసిఆర్ఇ-112-ట్రస్టు యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది)

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం 502, సి వింగ్, వన్ బికెసి, ప్లాట్ నెం సి 66, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబై-400 051
రిజిస్టర్డ్ ఆఫీస్: 14వ అంతస్తు, ఏరోస్ కార్పొరేట్ టవర్, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019

వేలం అమ్మకపు ప్రకటన (SARFAESI చట్టం, 2002 క్రింద)

చరా & స్థిరాస్తి అమ్మకం కొరకు భౌతిక వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002** యొక్క రూల్ **8(6)**, రూల్ **6(2)** & రూల్ **9(1)**తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, **2002** క్రింద ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి **(1)** నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ **("ఎన్ఎఫ్‌సిఎల్/రుణగ్రహీత"), (2)** శ్రీ కె.ఎస్.రాజు **("హామీదారు1); మరియు (3)** శ్రీ కె.రాహుల్ రాజు **("హామీదారు 2")** లకు ప్రకటన ఇవ్వడమేమనగా దిగవ వివరించిన చరా మరియు స్థిరాస్తి ("సెక్యూర్డు అసెట్") అనునవి ఏసిఆర్ఇ-112-ట్రస్ట్ ('ఏసిఆర్ఇ')యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నా అసెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు చార్జ్ చేయబడినవి, దానిని ఏసిఆర్ఇ యొక్క అధీకృతఅధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, అవి **"ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే మరియు 'నో రికోర్స్" ప్రతిపాదిక" 11 అక్టోబర్, 2023 మరియు 12 అక్టోబర్, 2023**న విక్రయించబడును.

1. రుణగ్రహీత పేరు: నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
2. సెక్యూర్డు అసెట్ వివరణ: దిగువ వివరించినట్లుగా
3. రిజర్వు ధర: **రూ.1,600,00,000 (భారతీయ రూపాయలు ఒకవేయి ఆరు వందల కోట్లు మాత్రమే) (స్థలం: రూ.1,068 కోట్లు; బిల్డింగ్: రూ.120 కోట్లు, ప్లాంట్, మెషినరీ, చరా & ఇతర ఆస్తులు. రూ.412 కోట్లు) కంపోజిట్ లాట్‌గా విక్రయించబడును.**
4. ధరావత్తు (ఈఎండి): **రూ.10,00,00,000** (భారతీయ రూపాయలు పది కోట్లు మాత్రమే)
5. రుణగ్రహీత యొక్క బాకీపడిన బకాయిలు: **10 డిసెంబర్, 2023** నాటికి **రూ.3858,36,29,817/- (భారతీయ రూపాయలు మూడువేల ఎనిమిదివందల యాభైఎనిమిది కోట్ల ముప్పైఆరులక్షల ఇరవైతొమ్మిది వేల ఎనిమిది వందలపదిహేడు మాత్రమే)**, తుది చెల్లింపు తేది వరకు **10 డిసెంబర్, 2023** సంబంధి పత్రాల రేటుతో దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలతో.
6. ఏసిఆర్ఇకు తెలిసిన రుణభారాలు: బిడ్ పత్రంలో పేర్కొన్నట్లుగా వివరాలు.

నియమ & నిబంధనలు

1. నిర్ణీత **"బిడ్ పత్రం"** తోసహా చదవగల ఈ ప్రకటనలో ఇన్‌కార్పొరేట్ చేసిన నియమ నిబంధనలకు కచ్చితంగా లోబడి అమ్మకం జరుగుతుంది. బిడ్ పత్రంను వారి కార్పొరేట్ ఆఫీసు: యూనిట్ నెం 502, సి వింగ్, వన్ బికెసి, ప్లాట్ నెం సి 66, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబై-400 051, టెలి నెం.+91 9769423805 /+91 8349184431 నుండి ఏసిఆర్ఇ**-112-**ట్రస్ట్ **(బ్యాంకు ఖాతా వివరాలు: ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, సిసి-22, హోటల్ కన్‌క్లేవ్ ఎగ్జిక్యూటివ్, కల్‌కాజీ, పారస్ సినిమా ఎదురుగా, ఢిల్లీ-110019, ఖాతా నెం.0901102000040202,** IFSC-IBKL0000901) వారిపేరున రూ.5000 (నాన్-రీఫండబుల్/నాన్-అడ్జస్టబుల్) చెల్లింపుపై అధీకృత అధికారి నుండి పొందవచ్చును.
2. ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పించుటకు చివరి తేది: బిడ్ పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం. ఆసక్తిగల బిడ్డరుదారులు రూ.10.00 కోట్ల ధరావత్తుతోసహా నిర్ణీత ఫార్మాట్‌లో వారి ఇఓఐను పై పేర్కొన్నట్లు ఏసిఆర్ఇ యొక్క కార్పొరేట్ ఆఫీసువద్ద **25.01.2024**న మ**.3.00**గం.లలోపు ఏసిఆర్ఇ యొక్క అధీకృత అధికారికి సమర్పించాలి.
3. ఆఫర్/బిడ్ సమర్పించుటకు చివరి తేది: బిడ్ పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం. ఆసక్తిగల బిడ్డరుదారులు పై పేర్కొన్న ప్రదేశం లేదా గుర్తించిన ఇతర ప్రదేశం నుండి ఏసిఆర్ఇ యొక్క అధీకృత అధికారికి **21.02.2024**న మ**.3.00**గం.లోపు లేదా ముందుగా ఏసిఆర్ఇ యొక్క అధీకృత అధికారికి డిపాజిట్‌చేసిన రజువుతోసహా బిడ్ పత్రంలో ఇచ్చినట్లుగా ఫార్మాట్‌లో వారి బిడ్‌ను సమర్పించాలి. బిడ్లు అదే రోజున సా.5.30గం.లకు తెరువబడును.
4. భౌతిక వేలం తేది& సమయం: **22.02.2024**న **రా.9.30**గం.లకు. **అసెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్,** యూనిట్ నెం 502, సి వింగ్, వన్ బికెసి, ప్లాట్ నెం సి 66, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబై-400051.
5. ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని/ అన్ని బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు సంపూర్ణ హక్కును అధీకృత అధికారి కలిగియున్నారు.
6. ఆసక్తిగల బిడ్డర్లు ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 29ఏ ప్రకారం అండర్‌టేకింగ్/అఫిడవిట్/డిక్లరేషన్ కింద తాముఋణగ్రహీత కంపెనీకి సంబంధించిన పార్టీ కాదని మరియు వారి బిడ్‌లతో పాటు ఆస్తి/యజమాని కాదని మరియు బిడ్ డాక్యుమెంట్ ప్రకారం ఇతర సహాయక పత్రాలను కూడా సవసర్పించాలి.
7. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు బిడ్ పత్రంను రిఫర్ చేయండి.

స్థిరాస్తి యొక్క వివరణ

1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ తాలుకా వద్ద అవార్డు నెంబరు 26/77, 27/77, 28/77, 2/87, 3/87, 4/87, 5/87, 7/87, 10/88, 1/92, 2/92 కలిగియున్న సూర్యారావుపేట గ్రామం వద్దగల (మెమోరండం ఆఫ్ ఎంట్రి యొక్క రెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న రిలిజైన ఆస్తులు మినహా & ఏసిఆర్ఇకు తనఖాపెట్టిన దిగువ సర్వేనెంబర్ల(క్రింద కవరుచేసిన విస్తీర్ణం) 451.97 ఎకరాల విస్తీర్ణపు రుణగ్రహీత భూముల యొక్క అట్టి మొత్తం భాగం మరియు దిగువ సర్వే నెంబర్లలో కలవు: 277/2, 277/3, 278/2, 278/3, 279/2, 279/3, 279/4, 280/1, 280/2, 280/3, 280/4, 281/1A, 281/1B, 281/2A, 281/2B, 281/3A, 281/3B, 281/4A, 281/4B, 282/1, 282/2, 283/2, 286, 287/1, 288/1, 288/2, 289/1, 289/2, 292/1, 292/2, 292/3, 293/1, 293/2, 293/3, 294/1, 294/2, 294/3, 298/2, 298/3, 300/2, 301/1, 301/2, 302/1, 302/2, 302/3, 303/1, 304/1, 305/1, 305/2, 1987/2, 1988/4B, 1989/1B, 271/1B, 271/1C, 271/2, 272/3, 272/2, 241/1, 241/2, 241/3, 241/4, 1986/1B2, 1980/1, 1981/4, 1988/11A, 1988/3, 1988/4A, 241/9, 243/2, 273/1, 273/2, 273/3, 273/7, 273/10, 277/1, 279/1, 298/1, 274, 275, 276, 278/1, 242/2, 243/3, 243/4, 271/1B, 272/1, 251/7B, 251/8A, 251/8C, 251/9B, 251/10, 251/11, 251/12, 251/13, 251/14, 251/15, 271/1A2, 250/2B, 251/1B, 251/2, 244/2, 245/1, 245/2 and 245/3.

2) [illegible]

3) [illegible]

4) [illegible]

చరాస్తి యొక్క వివరణ

[illegible] complaint@acreindia.in [illegible] www.acreindia.in/compliance [illegible] www.acreindia.in [illegible]

తేది: 17-01-2024
ప్రదేశం: ముంబయి

అధీకృత అధికారి, అసెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
(ఏసిఆర్ఇ-112-ట్రస్టు యొక్క ట్రస్టీగా తన సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది)

షర్మిలతో వైసిపికి కచ్చితంగా నష్టమే

- నరసాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ల (పశ్చిమగోదావరి జిల్లా)

కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల ప్రభావంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపికి కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో నష్టం కలుగుతుందని నరసాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజు చెప్పారు. ఆమె చాలామంది ఓటర్లను ప్రభావితం చేస్తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలోని తన నివాసంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌కు ప్రభుత్వ సొమ్ము నొక్కేయడమే గాని, ఖర్చు చేయడం తెలియదని ఆరోపించారు. జగన్ తనకు ఏనాడు సాయం చేయలేదని, తాను జైలులో ఉండగా సాయం చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు నిజమైన మిత్రులని చెప్పారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకించినందునే జగన్ తనపై పగబట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన 135 స్థానాలు కైవసం చేసుకుంటాయని చెప్పారు.

గృహనిర్మాణ సంస్థ చైర్మన్‌గా నేడు మేడపాటి షర్మిల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్‌గా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మేడపాటి షర్మిల రెడ్డి బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

ఎపిఎస్ 'సేంద్రీయ తేనె' ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీ ఎపిఎస్ ఇండియా లిమిటెడ్ తాజాగా సేంద్రీయ తేనెను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. దీన్ని బాలీవుడ్ నటీ సాన్యా మల్హోత్రా ఆవిష్కరించారు. "నేడు మా నిబద్ధతను ఒక అడుగు ముందుకు తీసుకెళుతూ.. సేంద్రీయ తేనెని అందజేస్తున్నాము. ఇది తేనెటీగలు, పర్యావరణం. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వినియోగదారులకు మేము ఇచ్చిన వాగ్దానం." అని ఎపిఎస్ ఇండియా ఎండి అమిత్ ఆనంద్ పేర్కొన్నారు.

అదానీ షేర్లను భారీగా విక్రయించిన ఎల్ఐసి

- మూడు కంపెనీల్లోని 3.72 కోట్ల స్టాక్స్ అమ్మకం

ముంబయి : అదానీ గ్రూప్‌లో ప్రధాన సంస్థాగత ఇన్వెస్టర్ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) భారీగా షేర్లను విక్రయించింది. 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కోట్లాది షేర్లను విక్రయించి లాభాల స్వీకరణకు మొగ్గు చూపింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్‌లోని దాదాపు 3,72,78,466 షేర్లను అమ్మేసింది. మరోవైపు అంబూజా సిమెంట్‌లో కేవలం 4500 షేర్లను కొనుగోలు చేసింది. అదానీకి చెందిన మూడు కంపెనీల్లో భారీగా వాటాలను విక్రయించడం ద్వారా ప్రభుత్వ రంగ దిగ్గజం ఎల్ఐసి భారీ లాభాలను స్వీకరించిందని తెలుస్తోంది. అదానీ గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ షేర్ల విలువ అమాంతం పడిపోయింది. ఆ సమయంలోనూ ఎల్ఐసి పెట్టుబడులు పెట్టడం ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. జనవరి 27 నాటికి అదానీ గ్రూపు కంపెనీల్లో ఎల్ఐసి మొత్తంగా రూ.56,142 కోట్ల పెట్టుబడులను కలిగి ఉంది. 2023 సెప్టెంబర్ చివరి నాటికి రూ.45,025 కోట్ల పెట్టుబడులు ఉండగా.. డిసెంబర్ ముగింపు నాటికి రూ.58,374 కోట్లకు చేరాయి.

2023 సెప్టెంబర్ ముగింపు నాటికి అదానీ ఎనర్జీలో ఎల్ఐసి వాటా 3.68 శాతంగా ఉండగా.. డిసెంబర్ ముగింపు నాటికి 3 శాతానికి తగ్గించుకుంది. గడిచిన త్రైమాసికంలో ఈ స్టాక్ 42 శాతం పెరిగింది. కాగా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 4.23 శాతం నుంచి 3.93 శాతానికి కోత పెట్టుకుంది. ఈ సూచీ నిఫ్టీలో 29 శాతం ర్యాలీ చేసింది. అదాని పోర్ట్స్‌లో సెప్టెంబర్ ముగింపు నాటికి 9.07 శాతం వాటా ఉండగా.. డిసెంబర్ ముగింపు నాటికి 7.68 శాతానికి తగ్గించుకుంది. ఇదే సమయంలో అదానీ పోర్ట్స్ సూచీ 46 శాతం లాభపడింది. ఈ ఒక్క కంపెనీలోనే ఎల్ఐసి రూ.20,000 కోట్ల విలువ చేసే పెట్టుబడులు ఉన్నాయి. గతేడాది చివరి త్రైమాసికంలో అదానీ గ్రూపునకు చెందిన ఎసిసి, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ సూచీల్లో ఎల్ఐసి పెట్టుబడులు యథాతథంగా ఉన్నాయి. ఈ త్రైమాసికంలో అదానీ గ్రూపులోనే అదానీ గ్రీన్ సూచీ అత్యధికంగా 73 శాతం పెరగడం విశేషం. కాగా.. అంబూజా సిమెంట్స్‌లో 4500 షేర్లను కొనుగోలు చేయడం ద్వారా ఇందులోని ఎల్ఐసి వాటా 6.29 శాతంగా ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా కూడా అదానీ గ్రూపుల్లోని స్టాక్స్ ఎల్ఐసి విక్రయించి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సంపాదకీయం

మోసపూరిత ప్రచారం

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు... నాగులో నాగన్న... అని సగటు జీవి ఈసురోమంటుంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు, దళారీలకు సూపర్ లాభాలు సాధించి పెట్టే పనిలో నిమగ్నమైంది. ఆర్థిక వ్యవస్థ 2027 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, వృద్ధి రేటు పరవళ్లు తొక్కుతోందన్నట్టుగా మోడీ సర్కార్, దాని అధీనంలోని ప్రచార బాకాలు మోత మోగిస్తున్న తరుణంలో దేశ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితికి దర్పణం పట్టే కొన్ని చేదు నిజాలు బయటకొస్తున్నాయి. గత సంవత్సరం నవంబరులో దేశ పారిశ్రామికాభివృద్ధి ఎనిమిది నెలల కనిష్ట స్థాయికి అంటే 2.4 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం గత డిసెంబరులో నాలుగు నెలల గరిష్ట స్థాయికి అంటే 5.69 శాతానికి ఎగబాకింది. ముఖ్యంగా ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సగటు జీవి చేసే ఖర్చులో ఎక్కువ భాగం ఆహారంపైనే వెచ్చిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బియ్యం, వంట నూనెలు, పప్పులు, కూరగాయలు, గుడ్లు వంటి నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుని నడ్డి విరుస్తున్నాయి. వినియోగదారుల ధరల సూచీ ప్రాతిపదికన అంచనా వేసిన ద్రవ్యోల్బణం డిసెంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరింది. ధరల రిటైల్ ద్రవ్యోల్బణం నవంబర్‌లో 14 బేసిక్ పాయింట్లు పెరిగి 5.69 శాతానికి చేరింది. గత నవంబరులో 8.70శాతంగా ఉన్న ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం, డిసెంబరు నాటికి 9.53%కి పెరిగింది. జాతీయ సగటుతో పోలిస్తే గత డిసెంబరులో తొమ్మిది రాష్ట్రాలలో అధిక ద్రవ్యోల్బణ రేటు నమోదైంది. 2022తో పోలిస్తే భారతీయుల సగటు జీవన వ్యయం (ద్రవ్యోల్బణం) 5.69 శాతానికి చేరుకుంది. ఒడిషాలో 8.73 శాతం, గుజరాత్‌లో 7.07 శాతం, రాజస్థాన్‌లో 6.95 శాతం పెరిగింది. పప్పుల ధరలు 43 నెలల గరిష్టస్థాయికి 20.7 శాతానికి పెరిగాయి. 2022 డిసెంబర్‌తో పోలిస్తే ప్లేట్ (థాలీ) భోజనం ధర 12 శాతం పెరిగిందని తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. బిజెపి ప్రభుత్వం వర్గ నైజాన్ని తెలుసుకోడానికి ఇదొక తిరుగులేని ఉదాహరణ.

పారిశ్రామిక రంగం విషయానికొస్తే గత నవంబర్‌లో పారిశ్రామిక వృద్ధి 1.2 శాతమే నమోదైంది. వినియోగ వస్తువుల ఉత్పత్తి 5.4 శాతం తగ్గింది. కోవిడ్ మహమ్మారి రెండోసారి విరుచుకుపడిన 2021 జూన్ తర్వాత ఇంత దారుణమైన వృద్ధిరేటు ఇదే. ఈ పరిణామాలకుతోడు కేంద్రం ఉపాధి హామీ చట్టం అమలులో సవాలక్ష నిబంధనలు పెడుతూ ఉసురుతీస్తోంది. పట్టణాల్లోనూ ఉపాధి దొరక్క కాయకష్టం చేసుకునే కూలీలు తిరిగి పల్లెలకు వలస వచ్చే పరిస్థితి, ఈ రివర్స్ వలసలతో గ్రామాల్లో ఉపాధి హామీపై ఒత్తిడి పెరిగింది. పెరిగిన డిమాండ్‌కు తగినట్టుగా ఉపాధి హామీకి కేంద్రం నిధులు పెంచాల్సింది పోయి, ఎడాపెడా కోతలు పెడుతున్నది. ఫలితంగా నిరుద్యోగిత గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరింది. కుటుంబాల నికర ఆర్థిక పొదుపు మొత్తాలు గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 5.1 శాతానికి పడిపోయాయి. రిటైల్ రుణాలు గత ఆరేళ్లలో పెరిగి గత ఏడాది మార్చికి 51.7 లక్షల కోట్లకు చేరాయి. ఇది మొత్తం బ్యాంకు రుణాల్లో 30 శాతంగా ఉన్నాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని, దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ గణాంకాలు బట్టబయలు చేశాయి. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి దేశంలో విదేశీ పెట్టుబడులు 3,800కోట్ల డాలర్ల నుండి 1300కోట్ల డాలర్లకు క్షీణించాయి. జి-20 కూటమిలో తలసరి ఆదాయం అతి తక్కువగా ఉన్న దేశం భారత్ అన్న విషయాన్ని మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దాచిపెడుతోంది.

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో 25 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు పన్నుల మినహాయింపు రూపంలో కట్టబెట్టింది. కార్పొరేట్లకు పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల దేశంలోకి పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయని, ఉపాధి పెరుగుతుందని ప్రభుత్వం చేసే వాదనలో ఏమాత్రం పసలేదని క్షేత్ర స్థాయిలో అనుభవం తెలియజేస్తున్నది. అయినా ప్రభుత్వ ధోరణిలో మార్పు లేదు. ప్రభుత్వం బడా కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చే బదులు చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చేయూతనిస్తే ఆర్థిక వ్యవస్థకు అది ఎంతో మేలు చేకూర్చుతుంది. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్లీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్‌లోకి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్‌లో సరుకులకు గిరాకీ పెరగడానికి దోహదపడుతుంది. అదే బడా కార్పొరేట్లకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తే అందులో ఎక్కువభాగం కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో ఉండిపోతుంది. మార్కెట్‌లో డిమాండ్ పెరగడానికి అది ఏ విధంగానూ దోహదపడదు. ధరలను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఇందుకు అది అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలే కారణం. కార్పొరేట్, కమ్యూనల్ అనుకూల విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి.

మహనీయుల మాట



ఒక మంచి అనుకరణ ఒక గొప్ప వాస్తవికతతో సమానం.
- వోల్టేర్, ఫ్రెంచ్ రచయిత, తత్వవేత్త.

పెన్షన్ల గురించి ...

ప్రస్తుతం నయా ఉదారవాద వ్యవస్థ అధికోత్పత్తి సంక్షోభంలో తీవ్రంగా కూరుకుపోతున్న పరిస్థితుల్లో... ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా ఆ సంక్షోభాన్ని నివారించడానికి పూనుకోవచ్చు. అలా చేసినందువలన సామాన్య ప్రజలకు కాస్తంత గౌరవప్రదమైన జీవన పరిస్థితులను కల్పించినట్టౌ ఔతుంది. కాని నయా ఉదారవాదం సంపన్నుల మీద పన్నులను పెంచడానికి ఒప్పుకోదు. అటు ద్రవ్య లోటును పెంచి ప్రభుత్వం ఖర్చు చేయడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈ నయా ఉదారవాద చట్రంలో ఆర్థిక వ్యవస్థ కొనసాగుతున్నంత కాలమూ పెన్షన్ సమస్యకు పరిష్కారం లభించదు. సంక్షోభాన్ని, దాని భారాలను ఎదిరించి పోరాడే క్రమంలో నూతన వ్యవస్థను నిర్మించుకోవడమే పరిష్కారం.

మనకిప్పుడు ఒక వింత దృశ్యం కనిపిస్తోంది. ప్రపంచం లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలోకెల్లా మనది అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రధానమంత్రి మొదలు ప్రభుత్వ అధికార ప్రతినిధులందరూ అదే పనిగా విసుగెత్తి పోయేలా ప్రచారం చేస్తూనే వున్నారు. త్వరలోనే అది 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ కానుందని, జిడిపి వృద్ధి రేటులో చైనానే మించిపోతుందని గొప్పలు పోతున్నారు. అదే ప్రభుత్వ ప్రతినిధులు, నాయకులు పాత పెన్షన్ విధానం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించే విషయం వచ్చేసరికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ప్రకటిస్తున్నారు. ఇక అసంఘటిత రంగంలో పని చేస్తూ, ఎటువంటి పెన్షన్ సదుపాయమూ లేని కోట్లాదిమంది కార్మికులకు సార్వత్రిక పెన్షన్ చెల్లించే సంగతి గురించి చెప్పేదేముంది?

ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ తన దేశంలోని వృద్ధులకు పెన్షన్లు చెల్లించే పరిస్థితిలో లేదు. అంతే కాదు, తన దేశంలోని మాతృమూర్తులకు కడుపు నిండా తిండి పెట్టలేని స్థితిలో ఉంది. 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్కులైన స్త్రీలలో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య, సంక్షేమ సర్వే వెల్లడించింది. ఇది 2019-20 నాటి సర్వే. ఇక ప్రపంచంలోనే అతి వేగంగా పెరుగుతున్న మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆకలి సూచికలో 125 దేశాలకు గాను 111వ స్థానంలో ఉంది. అంటే తన ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించలేని స్థితిలో ఉంది. కనీసం 2200 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని రోజూ పొందలేకపోతే అలాంటివారు నిష్టదరిద్రంలో ఉన్నట్టేనని పాత ప్లానింగ్ కమిషన్ నిర్ధారించింది. ఆ విధంగా చూస్తే గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 80 శాతం మంది నిష్టదరిద్రులు ఉన్నారు. 2017-18 జాతీయ శాంపిల్ సర్వేలో ఈ విషయం బైటపడింది.



ప్రభాత్ పట్నాయక్

కొత్త పెన్షన్ స్కీములో పెన్షన్ కోసం ఉద్యోగుల జీతాల నుండి ప్రతీ నెలా మినహాయిస్తున్నారు. పాత పెన్షన్ విధానం అటువంటిది కాదు. ఆ విధానం ప్రకారం పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు. దానిని చెల్లించే బాధ్యత యజమాని అయిన ప్రభుత్వానిదే. ఐతే ఆ పాత పెన్షన్ విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని అడుగుతున్న వారందరికీ ప్రభుత్వ అధికార ప్రతినిధులు, మంత్రులు అందరూ చెప్తున్న సమాధానం ఒక్కటే. "ప్రభుత్వం దగ్గర అంత స్తోమత లేదు". పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి రిటైర్ అయ్యేనాటికి అతనికి, లేదా ఆమెకు వచ్చే నెల జీతంలో బేసిక్ పే, కరువు భత్యం లెక్కించి, అందులో సగం పెన్షన్‌గా చెల్లించడం జరుగుతుంది. ఆ తర్వాత పెరిగే ధరలకు అనుగుణంగా ఆ పెన్షన్‌ను సవరిస్తారు. ధరల పెరుగుదల ప్రభావాన్ని పరిగణించి, నిజ పెన్షన్ విలువను అందుకు అనుగుణంగా లెక్కిస్తే ఆ పెన్షన్‌లో నిజానికి ఏ పెరుగుదలా లేనట్టే.

ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ 6-7 శాతం చొప్పున ప్రతీ ఏడూ పెరుగుతోంది. కాని పెన్షనర్ల సంఖ్య అంత వేగంగా పెరగడం లేదు. అంటే జిడిపిలో పెన్షన్ కోసం చెల్లించే మొత్తం శాతం (జిడిపికి పెన్షన్ మొత్తానికి మధ్య నిష్పత్తి) ఏటికేడూ పడిపోతోందన్నమాట. అలా పడిపోతున్నప్పుడు ఆ పెన్షన్ చెల్లించడం ప్రభుత్వానికి ఏళ్ళు గడుస్తున్న కొద్దీ తేలిక కావాలి. ప్రభుత్వం చెప్పే లెక్కల్ని బట్టే ఇది నిర్ధారణ అవుతోంది. కాని, ఇందుకు పూర్తి విరుద్ధంగా పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయడం మోయలేని భారం అవుతుందని ఎందుకు ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారు? అంటే జిడిపి వృద్ధి వేగంగా ఉన్నకాలంలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బలహీనపడుతున్నట్టు అనుకోవాలి. ఏ విధంగా చూసినా, అలా అనుకోలేము. అసలు కారణం ఏమంటే, ఈ ప్రభుత్వం జిడిపిలో మరింత ఎక్కువ వాటా పెట్టుబడిదారులకు దక్కేలా చేయాలని భావిస్తోంది. అలా చేయడాన్ని సమర్థించుకోడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఒక వాదన ఉండనే వుంది. పెట్టుబడిదారులకు ఎంత ఎక్కువ వాటా దక్కితే అంత ఎక్కువగా వాళ్ళు పెట్టుబడులు పెట్టి జిడిపి మరింత ఎక్కువగా వృద్ధి చెందడానికి తోడ్పడతారు అన్నదే ఆ వాదన.

ఈ వాదన ఏ మాత్రమూ సమర్ధనీయం కాదు. పెట్టుబడిదారులకు ఎక్కువ ధనాన్ని ఇస్తే వాళ్ళు ఎక్కువ పెట్టుబడులు పెడతారు అనే వాదన ఎంత పసలేనిదో దాదాపు ఒక శతాబ్దం క్రితమే బూర్జువా ఆర్థిక శాస్త్రవేత్త అయిన కీన్స్, పోలిష్ ఆర్థికవేత్త, మార్క్సిస్టు అయిన మైకేల్ కాలెక్కి నిరూపించారు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో సప్లైకి తగిన స్థాయిలో డిమాండ్ లేని పరిస్థితే సాధారణంగా కొనసాగుతూ వుంటుంది. అటువంటి వ్యవస్థలో ఉత్పత్తి, పెట్టుబడి, వృద్ధి పెరగాలంటే దానికి ముందు పెరగవలసినది మొత్తం డిమాండ్. అంతే కాని, పెట్టుబడిదారులకు ధనాన్ని ఎక్కువ ధారపోస్తే దానివలన ప్రయోజనం ఉండదు. ఈ సంగతి మోడీ ప్రభుత్వానికి కూడా తెలుసు. కాని, పాత పెన్షన్ విధానాన్ని అముల చేయడానికి తిరస్కరిస్తోంది. దానిని బట్టి ఈ ప్రభుత్వం పెట్టుబడిదారుల పక్షాన వ్యవహరిస్తున్న ప్రభుత్వం అని స్పష్టం అవుతోంది.

ప్రభుత్వం జిడిపి వృద్ధి రేటు పెరుగుదల పట్ల ప్రదర్శిస్తున్న ఈ వ్యామోహం, ఆ వృద్ధిరేటు గురించి ప్రచారం చేసుకుంటున్న తీరు అర్ధరహితం. ఇటువంటి ధోరణినే గతంలో కొందరు మహారాజులు ప్రదర్శించారు. ప్రజలకి ఉపాధి లేకుండా చేసి, వాళ్ళు అడుక్కు తినే పరిస్థితిలో ఉన్నప్పుడు బలవంతంగా వాళ్ళతో చాకిరీ చేయించి పెద్ద పెద్ద కోటలను, రాజ హర్మ్యాలను నిర్మించారు. తమ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందంటూ గొప్పలు పోయేవారు. అందుకు తార్కాణంగా ఆ కోటలను, భవంతులను చూపించేవారు. ఈ క్రమంలో ప్రజల పట్ల తమ ప్రవర్తన ఎంత అమానవీయంగా ఉన్నా అది వాళ్ళకేమీ పట్టేదే కాదు. బహుశా అడుక్కు తినే స్థితిలో ప్రజలు ఉండడం గర్వకారణంగా వాళ్ళు పరిగణించి వుండాలి. అదే మాదిరిగా ఇప్పుడు కూడా కోట్లాదిమంది వృద్ధులు అత్యంత దయనీయ స్థితిలో జీవించేటందుకు నెట్టబడుతున్నారు. వారిలో చాలా తక్కువ మందికి ప్రభుత్వం నెలనెలా ఇచ్చే రూ.200 దక్కుతోంది. అది చాలా స్వల్పం. ఇలా జరగడానికి కారణం ప్రభుత్వం దగ్గర ఆర్థిక వనరులు లేకపోవడం ఎంత మాత్రమూ కానే కాదు. వనరులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే కారణం. ఆ విధంగా కట్టబెట్టడాన్ని సమర్థించుకోడానికి ప్రభుత్వం చేస్తున్న వాదన బొత్తిగా అర్థం లేనిది.

ఈ వనరుల సమస్యను మరికాస్త వివరంగా పరిశీలిద్దాం. 2018-19 నాటికి దేశంలో 60 ఏళ్ళు పైబడినవారు సుమారు 13 కోట్ల మంది ఉన్నారు. వాళ్ళు జీవించడానికి నెలకు తలా రూ.3000 కావాలి. ఆ ఏడాది స్థూల జాతీయ ఆదాయం రూ.187 లక్షల కోట్లు, లేదా రూ.187 ట్రిలియన్లు. వృద్ధులకు గనుక నెలకు తలా రూ.3000 చొప్పున చెల్లించాలంటే అందుకు కావలసిన మొత్తం స్థూల జాతీయాదాయంలో 2.5 శాతం మాత్రమే. ఈ మొత్తాన్ని చెల్లించాక దానిని అందుకున్న పెన్షనర్లు తిరిగి దానిని ఖర్చు చేస్తారు. ఆ ఖర్చులో పన్నుల రూపంలో ప్రభుత్వానికి తిరిగి కనీసం 30 శాతం వెనక్కి వచ్చేస్తుంది. అంటే నికరంగా ప్రభుత్వం పెన్షన్ల కోసం తన స్థూల జాతీయాదాయంలో 1.75 శాతం కేటాయిస్తే సరిపోతుంది.

ఈ మొత్తాన్ని సమకూర్చుకోడానికి సంపన్నుల మీద 1 శాతం సంపద పన్ను విధిస్తే చాలు. అలా ఒక శాతం పన్ను అదనంగా విధించినంత మాత్రాన ఆ సంపన్నుల వినిమయం ఏమీ తగ్గిపోదు. అందుచేత ఇతరత్రా పెన్షన్ సదుపాయం లేని వృద్ధులకు నెలకు రూ.3000 చొప్పున సార్వత్రిక పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి వనరుల కొరత ఏమీ లేదు.

2018-19తో పోల్చితే ఇప్పటికి పెన్షన్ పొందే అర్హత గలవారి సంఖ్య ఇంకా పెరిగివుంటుంది కదా అన్న సందేహం రావచ్చు. అలాగే 2018 నాటి రూ. 3000 ఇప్పటి ధరలకు అనుగుణంగా సవరిస్తే ఇంకా ఎక్కువ అవుతుంది కదా? అటువంటప్పుడు ఆర్థిక భారం ఇంకా ఎక్కువ అవుతుంది కదా? అని సందేహం వస్తుంది కూడా. ఆ సందేహానికి ఆస్కారం లేదు. ఈ కాలంలో జాతీయ ఆదాయం కూడా పెరిగింది గనుక పెన్షనర్లకు చెల్లించే మొత్తం కూడా అందులో ఒకానొక శాతంగా ఉంటుంది గనుక అది కూడా పెరుగుతుంది. ఒకవేళ ఇప్పుడు కూడా రూ.3000 చొప్పున మాత్రమే చెల్లించాలనుకుంటే ఆ శాతం తగ్గుతుంది కూడా.

ప్రస్తుతం నయా ఉదారవాద వ్యవస్థ అధికోత్పత్తి సంక్షోభంలో తీవ్రంగా కూరుకుపోతున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా ఆ సంక్షోభాన్ని నివారించడానికి పూనుకోవచ్చు. అలా చేసినందువలన సామాన్య ప్రజలకు కాస్తంత గౌరవప్రదమైన జీవన పరిస్థితులను కల్పించినట్టౌ ఔతుంది. కాని నయా ఉదారవాదం సంపన్నుల మీద పన్నులను పెంచడానికి ఒప్పుకోదు. అటు ద్రవ్య లోటును పెంచి ప్రభుత్వం ఖర్చు చేయడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈ నయా ఉదారవాద చట్రంలో ఆర్థిక వ్యవస్థ కొనసాగుతున్నంత కాలమూ పెన్షన్ సమస్యకు పరిష్కారం లభించదు. సంక్షోభాన్ని, దాని భారాలను ఎదిరించి పోరాడే క్రమంలో నూతన వ్యవస్థను నిర్మించుకోవడమే పరిష్కారం.

(స్వేచ్ఛానుసరణ)

కవిత్వం

పీచే ముడ్

(బాక్ టు పెవిలియన్)

గుంపుల నుండి గూడెంల దాకా
జనపదాల నుండి రాచరికాల దాకా
నియంతృత్వాల నుండి ప్రజాస్వామ్యాల దాకా
పురోగమించామనుకున్నామిన్నాళ్ళు
మానవ వికాస చరిత్రను గొప్పగా
చెప్పుకున్నామిన్నేళ్ళు.
మళ్లీ వెనక్కి మరలుతున్నామా!
తిరోగమనమే పురోగమనమనే భ్రమల్లో
తూగుతున్నామా!
ప్రజాస్వామ్యాల్లో మొలుచుకొస్తున్న నియంతలు
నియంతృత్వాల్లో పేట్రేగుతున్న జీహాదీలు
మధ్యయుగాల ఆలోచనా పునాదులపై
వెలుస్తున్న కొత్త భవంతులు
ఉన్మాదం అక్షింతలుగా గడపగడపను
పలకరిస్తున్న వైనాలు.
రాజ్యమే మతమై
మతమే రాజ్యమై
లౌకికత్వం సమాధై
సహనం ఆవిరై
ప్రజాస్వామ్యం అపహాస్యమై
పెచ్చరిల్లుతున్న విచలిత గీతికల హోరు.
యోధులెందరో ముసుగుతన్నారు
భక్తి రక్తిలో తడిసి మురిశారు
అక్షింతలు నెత్తిన జల్లుకొని పునీతులయ్యారు
మెజారిటీ వాదంలో ఓట్ల వేటకు తెడ్డు పట్టారు
గెలుపు బాటకు నామ జపం తప్పదని నమ్మారు.
అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడు
మతం అధికార సౌధాల పైకెగబాకేందుకు
అంది వచ్చిన ఆయుధం
మతం మూర్తీభవించిన ఉన్మాద కేంద్రం
మతం ప్రజల పాలిట మత్తు మందు
మతం శస్త్ర చికిత్సకు లొంగని రాచపుండు.

- వి.ఆర్.తూములూరి

సందర్భం

కార్మిక సమ్మెలు - లెనిన్ బోధనలు

ప్రపంచమనే కావ్యానికి ప్రతిపదార్థం లెనిన్
బతుకనే చిక్కు సమస్యకి పరిష్కారం లెనిన్ - శ్రీశ్రీ

మార్క్సిజం అనేది ఒకరిద్దరి మేధో సిద్ధాంతం కాదు, ఆది కార్మికవర్గ విముక్తి మార్గం. శ్రమజీవే సమస్త సంపదకు సృష్టికర్త. కార్మికుల శారీరక, మానసిక శ్రమలే సమాజ పురోగతికి రథచక్రాలు. అంతటి ఉన్నతోన్నతమైన కార్మికులు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సకల అసమాన రుగ్మతల బారినుండి తనను తాను, తన చుట్టూ ఉన్న సకల జనావళిని విముక్తి చేసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం నేటి చారిత్రక కర్తవ్యం అని మార్క్స్, ఎంగెల్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు. వారు అందించిన మార్క్సిజం అనే వజ్రాయుధాన్ని చేపట్టి వర్గపోరాటమనే కదనరంగమందు అమానవీయమైన, నీతిబాహ్యమైన, లజ్జాకరమైన పెట్టుబడిదారీ వ్యవస్థను దునుమాడి ప్రపంచంలో మొట్టమొదటిసారి రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సాధింపచేసిన చిరస్మరణీయుడు లెనిన్. ఆయన అస్తమించి ఈ నెల 21 నాటికి వంద సంవత్సరాలు అవుతుంది. వంద సంవత్సరాల్లో సమాజం ఎంతగానో పురోగమించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, ఉత్పత్తి విధానంలో అద్భుతమైన ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి. దీని ఫలితంగా సంపద పెద్దఎత్తున సృష్టించబడుతుంది. అయితే లెనిన్ జీవించిన నాటి కంటే నేడు అతి కొద్దిమంది దగ్గరే లక్షల కోట్లు పోగుబడుతుంటే, అత్యధిక మంది దారిద్ర్యం, పేదరికం లాంటి సర్వకష్టాలతో కునారిల్లుతున్నారు. ఈ స్థితి నుండి సమాజాన్ని సమూలంగా మార్చకుండా అత్యధికుల వేదనలు, రోదనలు, బాధలు, కన్నీళ్లు నిర్మూలించడం సాధ్యం కాదు. ఇందుకు లెనిన్ బోధనల నుండి ముఖ్యంగా కార్మిక సమ్మెలు, వాటి ప్రాధాన్యతల గురించి ఆయన ఏం చేయాలని చెప్పాడో విస్తృతంగా అధ్యయనం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న సమ్మెల నేపథ్యంలో ఇది మరింత అవసరం. అందుకు లెనిన్ శత వర్ధంతి సరైన సమయం.

వి.రాంభూపాల్

సమ్మెలు వాటి ప్రాధాన్యతల గురించి లెనిన్ అనేక సందర్భాల్లో వ్యాసాలు, కరపత్రాలు ప్రచురించారు. అందులో 1899లో 'సమ్మెలపై వైఖరి', 1901లో 'ఏం చేయాలి?', 1912లో 'ఆర్థిక, రాజకీయ సమ్మెల' గురించి రాసిన వ్యాసాలను నేటి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయడం, ఆచరించడం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి.

సమ్మెలు ఎందుకు జరుగుతాయి?

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికవర్గ సమ్మెలు అనివార్యం అని లెనిన్ చెప్పాడు. ఎందుకంటే ఈ వ్యవస్థలో ఆస్తి అని చెప్పబడే భూమి, యంత్రాలు, పెట్టుబడి కొద్దిమంది దగ్గరే ఉంటాయి. "భూ యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను నియమించుకుంటారు. వారు మార్కెట్‌లో అమ్మడానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయిస్తారు. యజమానులు, కార్మికులకు, వారి కుటుంబాలు కనీస జీవనాన్ని గడపడానికి సరిపడ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు. అయితే కార్మికుడు తనకు ఇచ్చిన వేతనానికి మించి ఉత్పత్తి చేసే ప్రతిదీ ఫ్యాక్టరీ యజమానికి లాభంగా మారి అతని జేబులోకి వెళ తుంది. అత్యధికమంది ప్రజలు ఇతరులకు కూలి పని చేస్తారు. వారు తమ కోసం పని చేయరు. వేతనాల కోసం, యజమానుల కోసం పని చేస్తారు. యజమానులు ఎల్లప్పుడూ వేతనాలను తగ్గించాలని లేదా పెంచకుండా ఉండాలని చూస్తారు. కార్మికులకు ఎంత తక్కువ ఇస్తే, వారికి అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి, బిచ్చగాళ్ళుగా మారకుండా ఉండటానికి సాధ్యమైనంత ఎక్కువ వేతనం పొందడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, వేతనాలపై యజమానులు, కార్మికుల మధ్య నిరంతర పోరాటం జరుగుతూ వుంటుంది" అన్నాడు. పెరుగుతున్న ధరలు, పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ సేవలు ఇప్పుడు పొందుతున్న వేతనాలను కూడా నిజవేతనాలుగా ఉంచవు. వేతనాల పెంపుదల పోరాటం పడిపోతున్న నిజవేతనాలను కాపాడుకోవడానికి, పెరుగుతున్న ధరల భారాలను తట్టుకోవడానికి కార్మికవర్గాన్ని అనివార్యంగా సమ్మెలకు, పోరాటాలకు సిద్ధంచేస్తుంది.

"1930 నాటి మహా మాంద్యం కారణంగా ఏర్పడిన ఆర్థిక వినాశనాన్ని పరిష్కరించడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించే ప్రధాన లక్ష్యంతో సంక్షేమ రాజ్యం అనే కీన్స్ సిద్ధాంతం ఉద్భవించింది". సమ్మె పోరాటాలు వర్గ పోరాటాలుగా మారకుండా, తమ ఉనికిని ప్రశ్నార్థకం చేయకుండా ఉండడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మికులకు సమ్మె హక్కును ఇవ్వాల్సి వచ్చింది. అయితే సరళీకరణ విధానాల నేపథ్యంలో ఈ హక్కును కాలరాయడానికి ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. "అయితే ఒక్క కార్మికుడు ఒంటరిగా పోరాటం చేయడం సాధ్యమేనా? శ్రామిక ప్రజల సంఖ్య పెరుగుతోంది: రైతులు నాశనం చేయబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం లేదా ఫ్యాక్టరీల వద్దకు చేరిపోతున్నారు. భూస్వాములు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు కార్మికుల ఉపాధిని దోచుకునే యంత్రాలను ప్రవేశపెడతాయి. నగరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. యజమానికి వ్యతిరేకంగా కార్మికుడు స్వయంగా పోరాడటం అసాధ్యం. కార్మికుడు వేతనాలు పెంచమని కోరితే లేదా వేతన కోతను అంగీకరించకపోతే వీరిని బయటకు పంపి అంతకంటే తక్కువ వేతనాలకు పని చేయడానికి ఆకలితో గేట్ల వద్ద అనేక మంది ఉంటారు" నిరుద్యోగాన్ని సృష్టించిన పాలకులే ఆ నిరుద్యోగ భూతాన్ని చూపి ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటారు. 125 ఏళ్ళ క్రితం లెనిన్ చెప్పిన మాటలు ఎంత అక్షర సత్యమో నేడు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె సజీవ సాక్ష్యం. "పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు ప్రతిఘటనను ప్రదర్శించలేనప్పుడు లేదా యజమానుల ఏకపక్ష చర్యలను అడ్డుకోలేనప్పుడు శ్రామిక ప్రజలపై భయంకరమైన అణచివేత కొనసాగుతుంది" అని హెచ్చరించాడు.

"కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు...ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి"

సమ్మెల ప్రాముఖ్యత - వాటి అణచివేత చర్యలు

కుల, మత, ప్రాంతీయ, భాషాభేదాల కంటే తమ ఐక్యతే తమకు రక్ష అని గుర్తించడం సంఘ చైతన్యం. ఈ చైతన్యం చేసే పోరాటాలు, సమ్మెల ద్వారా వర్గ చైతన్యం వస్తుందని ఇలా వివరించారు. "కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు... ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి" అన్నాడు. "సమ్మెలు పెట్టుబడిదారులలో ఎల్లప్పుడూ భయాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే అవి వారి ఆధిపత్యాన్ని అణగదొక్కుతాయి". అందువల్ల సమ్మెలను విచ్ఛిన్నం చేయడానికి తమ చేతుల్లోని సర్వ ఆయుధాలను వాడతారు. అధికారుల ద్వారా, పాలకపక్ష ప్రతినిధుల ద్వారా, పోలీసుల ద్వారా సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తారు. మీడియా, సోషల్ మీడియాను ఉపయోగించి సమ్మె చేస్తున్న కార్మికులపై, వారిని బలపరుస్తున్న కార్మికవర్గ పార్టీలపై దుష్ప్రచారాలు, అబద్ధపు కట్టుకథలు, నిందారోపణలు చేస్తారు. ఇందుకు తాజా ఉదాహరణలు మన రాష్ట్రంలో జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ ఆందోళనలు, మున్సిపల్, ఎస్ఎస్ఎ, అంగన్‌వాడీ కార్మికుల సమ్మెల సందర్భంగా జరుగుతున్న సంఘటనలు.

సమ్మెలు - వర్గ చైతన్యం

కార్మికులు తమ వర్గ చైతన్యాన్ని వేగంగా పెంచుకోవడానికి సమ్మెలు ఎలా తోడ్పడతాయంటే "ప్రతి సమ్మె కార్మికులకు వారి స్థితి నిరాశాజనకంగా లేదని, వారు ఒంటరిగా లేరని గుర్తుచేస్తుంది. సమ్మెలు, సమ్మె చేస్తున్న వారిపైనే కాకుండా వారి పొరుగున ఉన్న కార్మికులపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతాయి. సాధారణ, శాంతియుత సమయాల్లో కార్మికులు తన పనిని గొణుగుడు లేకుండా చేస్తారు. యజమానికి విరుద్ధంగా ఉండరు. సమ్మెల సమయంలో తమ డిమాండ్లను బిగ్గరగా చెబుతారు. తన వేతనాల గురించి మాత్రమే ఆలోచించరు. తన సభ్యులందరి గురించి ఆలోచిస్తారు." అంతేకాదు "సమ్మె కార్మికులకు యజమానుల బలం ఏమిటో, కార్మికుల బలం ఏమిటో అనుభవం నుండి బోధిస్తుంది. ఇది వారి స్వంత యజమాని గురించి మాత్రమే ఆలోచించ కూడదని...ప్రభుత్వ యంత్రాంగం గురించి ఆలోచించేటట్లు చేస్తుంది. వేతనాలలో పెరుగుదలను ఇవ్వడానికి నిరాకరించి నప్పుడు కార్మికులు ప్రతిఘటిస్తే, ఆ వేలాది మందిని విధుల నుండి బయటకు నెట్టేందుకు కూడా యాజమాన్యం, ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి. పెట్టుబడిదారీ వర్గం మొత్తం కార్మికవర్గానికి శత్రువు అని, తమ ఐక్య కార్యాచరణపై మాత్రమే ఆధారపడాలని కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు....సమ్మె వర్గ పోరాట పాఠశాల" లాంటిదని లెనిన్ బోధించారు. నేటి సమ్మెల అనుభవం ఇదే విషయాన్ని మరింతగా రుజువు చేస్తున్నది. "కార్మికులు తగినంత వర్గ స్పృహతో ఉన్నచోట మాత్రమే సమ్మెలు విజయవంతం అవుతాయి. సమ్మెకు అనుకూలమైన క్షణాన్ని ఎంచుకోగలుగుతారు" అన్నాడు. లెనిన్ యొక్క పై బోధనల నుండి మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం సమ్మెలో కార్మికులను సమీకరించడానికి సన్నాహక ప్రచారాలు, వర్గ స్పృహ, దృఢ నిశ్చయం, దృఢ సంకల్పాన్ని కలిగించడం ఒక ముఖ్యమైన వర్గ కర్తవ్యమని గుర్తించడం. సమ్మెను అణచివేయాలని చూస్తున్న యాజమాన్యాలు, ప్రభుత్వాల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలి. సమ్మె చేస్తున్న కార్మికులకు వర్గ స్పృహతో ఆయుధాలు కల్పించకుండా, దీర్ఘకాలిక లక్ష్యమే కాదు, స్వల్పకాలిక లక్ష్యాలను కూడా సాధించే పోరాటాన్ని కార్మిక ఉద్యమం ముందుకు తీసుకెళ్లలేదు, ఈ వర్గ చైతన్యం బయటి నుండి కల్పించాలి. అందుకు కార్మికవర్గ పార్టీ తన యావత్ శక్తిని కేంద్రీకరించాలి.

ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో దోపిడి తీవ్రత మరింతగా పెరిగిపోతుంది. కార్మికుల హక్కులను కాపాడడం, వేతనాలు, సౌకర్యాలు కల్పించడంలో పెట్టుబడిదారులకు ఆదర్శ యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వాలే కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. సమ్మె హక్కును హరించివేయడం లేదా సమ్మె డిమాండ్లను అంగీకరించకుండా కార్మిక ఉమ్మడి బలాన్ని అణచివేయడం ఈ విధానాల సారం. అందుకు ప్రతిగా విశాల కార్మిక, కర్షక పోరాటాలు అనివార్యం. వాటిని సమర్థవంతంగా నిర్వహించడమే లెనిన్‌కు మనం అర్పించే నిజమైన నివాళి.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

లెనిన్ శత వర్ధంతి (జనవరి 21)ని పురస్కరించుకుని ఇచ్చే వ్యాస పరంపరలో ఇది మొదటిది

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి- దత్తిరాజేరు (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలంలోని కోమటపల్లి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... పార్వతీపురంలోని బెలగాం అగ్రహారం వీధికి చెందిన నలితం మహేష్ (45) ఆర్మీలో పనిచేసి రిటైర్డు అయ్యాక విశాఖలోని ఓ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. పార్వతీపురంలోనే నివాసం ఉంటూ విశాఖ వెళ్లి వస్తుంటారు. మంగళవారం కనుమ పండగ ముగించుకొని విశాఖలో రాత్రి డ్యూటీ ఉన్నందున తన చిన్నాన్న నలితం సత్యనారాయణ, పిన్ని నర్సకుమారి (53)తో కలిసి కారులో విశాఖ వెళ్తున్నారు. దత్తిరాజేరు మండలం కోమటిపల్లి వద్ద ఎదురుగా వస్తున్న లారీ వారి కారును ఢీకొనడంతో మహేష్, ఆయన పిన్ని అక్కడికక్కడే మృతి చెందారు. సత్యనారాయణ తీవ్రంగా గాయపడడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మహేష్‌కు భార్య సబిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మానాపురం ఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

బిఎడ్ కౌన్సెలింగ్‌కి ఉత్తర్వులు ఇవ్వండి

హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

బిఎడ్ కౌన్సెలింగ్ నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జాతీయ కన్వీనర్ మోర్త రామకృష్ణ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో ప్రతివాదులుగా రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, ఎపి ఉన్నత విద్యా మండలి చైర్మన్, ఎడ్ సెట్ కన్వీనర్ (ఆంధ్రా యూనివర్సిటీ)లను చేశారు. గత ఏడాది మార్చిలో నోటిఫికేషన్ జారీ అయ్యింది. జూన్లో పరీక్ష నిర్వహించింది. జులై 14న ఎడ్‌సెట్ (ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలు వెలువడ్డాయి. 10,908 మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఆరు నెలలుగా కౌన్సెలింగ్ నిర్వహించలేదు. విద్యా సంవత్సరం నష్టపోకుండా కౌన్సిలింగ్ నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని పిటిషనర్ కోరారు.

అమెరికాలో 'మన్యం' విద్యార్థి మృతి

ప్రజాశక్తి- పాలకొండ

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలోని ఎన్‌ఎస్‌ఎస్ కాలనీకి చెందిన విద్యార్థి రాకోటి సాయి నికేష్ (21) అమెరికాలో మృతి చెందాడు. అక్కడ హాక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులకు వెళ్లిన ఆయన మృతి చెందినట్లు మంగళవారం ఇక్కడికి సమాచారం అందింది. బిటెక్ వరకు ఇక్కడే చదువుకొని ఉన్నత చదువులకు అమెరికా వెళ్లాడు. రూమ్‌లోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతికి కారణాలు తెలియరాలేదు.

యువ క్రికెటర్ల సత్తాకు పరీక్ష

19నుంచి అండర్-19 ప్రపంచకప్
20న బంగ్లాతో భారత్ ఢీ

దుబాయ్ : ప్రతిష్ఠాత్మక అండర్ -19 వరల్డ్ కప్ 19నుంచి దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. అండర్ -19 ప్రపంచ కప్ తొలి పోరులో ఆతిథ్య సఫారీ జట్టు వెస్టిండీస్‌ను ఢీ కొట్టనుంది. మరోవైపు భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఉదయ్ సహరన్ నేతృత్వంలోని టీమిండియా జనవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అండర్ 19 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొంటున్న 16 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, అమెరికా ఉన్నాయి. ఇక గ్రూప్ బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, స్కాట్లాండ్.. గ్రూప్ సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, నమీబియా, జింబాబ్వే.. గ్రూప్ డిలో అఫ్గనిస్థాన్, పాకిస్థాన్, న్యూజిలాండ్, నేపాల్ ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం అండర్ 19 వరల్డ్ కప్ శ్రీలంకలో జరగాలి. కానీ, లంక క్రికెట్ బోర్డును రద్దు చేసిన ఐసీసీ టోర్నీని దక్షిణాఫ్రికాకు మార్చేసింది. ఈ సారి మెగా టోర్నీ నియమాల్లో ఐసీసీ కొన్ని మార్పులు చేసింది. గ్రూప్ దశలో ఎక్కువ విజయాలు సాధించిన జట్లు సూపర్ సిక్స్ స్టేజ్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం సెమీస్ బెర్తు కోసం రెండు గ్రూప్‌ల్లోని ఆరు జట్లు పోటీపడతాయి.

'కంది' రైతుకు కష్టాలు

- ఈ దఫా చేలల్లో విస్తృతంగా కంది సాగు
- వర్షాభావంతో దెబ్బతిన్న పంటలు
- చేతికందొచ్చే కొంత పంటపైనా చీడపీడలు
- దిగుబడి లేక నష్టాలే
- వాతావరణ మార్పులే కారణమంటున్న అధికారులు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకన్నీ కష్టాలే మిగిలాయి. అందుకు వర్షాభావ పరిస్థితులే కారణమనే తెలుస్తోంది. ఈ ఏడాది జిల్లాలో లక్ష హెక్టార్లకు పైగా వేరుశనగ పంటను రైతులు సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులతో తూర్పు మండలాల్లో ఎక్కువ మంది మెట్ట ప్రాంతాల్లో కంది సాగుపై ఆసక్తి చూపారు. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో వేరుశెనగ ఉసురుమనిపిస్తే కంది రైతులకు కష్టాలు మిగిల్చింది. రైతులు ఎటు చూసినా కష్టాలు నష్టాలు తప్పడం లేదు పదేళ్ల కాలం నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. వేరుశెనగ రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న వేరుశనగ ఏటా నష్టాలు తెచ్చి పెట్టడం వేరుశెనగ రైతులు తీవ్ర నష్టాలతో అతలాకుతలం అవుతున్నారు. ఈ ఏడాది వర్షాలలేమి కారణంగా వేరుశెనగతో పాటు కందిపంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రైతులు నష్టపోయారు. తమను గట్టెక్కిస్తుందని కొండంత ఆశతో మెట్ట భూముల్లో కంది పంటను సాగు చేశారు. వాతావరణ మార్పులు చోటుచేసుకోవడంతో పాటు చీడ,పీడలు వెంటాడడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. జిల్లాలో రైతులు అత్యధిక శాతం మంది వర్షాలను నమ్ముకొని పంటలు సాగుచేశారు. ఖరీఫ్‌లో వర్షాధారం కింద అంతర్, ప్రధాన పంటలుగా వర్షాధారం కింద దాదాపు 80వేల హెక్టార్లు కంది సాగు చేశారు. సాగు చేసిన వేరుశెనగ పంట రైతులను నట్టేట ముంచింది. అంతర్ పంటగా సాగుచేసిన కందికి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో దిగుబడి తగ్గింది. పంట చేతికి అందుతుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిలింది. పూత, కోత దశలో వర్షాలు పడకపోవడంతో చీడపీడలు ఆశించి పంట పూర్తిగా దెబ్బతింది. ఎకరా సేద్యం ఖర్చుతో పాటు విత్తనాలు మందుల పిచికారి కోసం ఎకరాకు రూ.22వేల వరకు ఖర్చు చేయాల్సి వచ్చిందని ఆశించిన స్థాయిలో పంట చేతకందక పోవడంతో తీవ్రంగా నష్టపోయవాల్సి వచ్చిందని జిల్లా ఖరీఫ్ రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఖరీఫ్ రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ-క్రాప్ బుకింగ్ ప్రభుత్వం చేపట్టినా కొందరు రైతులు బుకింగ్ చేసుకోలేకపోయారని పంట నష్టపోయిన ఖరీఫ్ రైతులందరినీ అదుకోవాలని కోరుతున్నారు.

అర క్వింటాలు కూడ కష్టమే

- రామయ్య, వేరుశనగ రైతు, ఐరాల మండలం

సాగు సమయంలో వర్షాలు కురవడంతో వేరుసెనగ స్థానంలో ప్రధాన పంటగా కంది పంటను ఎక్కువగా సాగు చేశాం. వాతావరణ మార్పులతో కంది దెబ్బతిని పూత రాలిపోయిడంతో పంట రాలేదు.ఎకరం కంది సాగు కోసం రూ.20వేలు ఖర్చు చేశాం. పంట చేతికందే పరిస్థితి లేదు.

ఏటా నష్టలే

- మహిళారైతు నీలమ్మ, బంగారుపాళ్యం

వేరుశనగలో ఏటా నష్టలు రావడంతో ఈ సారి వెరుశనగతో పాటు కంది సాగుచేశాం. మందుల పిచికారీ కోసం డబ్బులు ఖర్చు పెట్టాము వేరుశనగ నష్టాన్ని మిగిల్చింది. కంది పంట చేతికొస్తుదనుకుంటే ఆకులు రాలిపోయి. గింజలు ఉండటం లేదు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఎఐఎడబ్ల్యుయు అఖిల భారత వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ లో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల జగన్ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం నిరంకుశ చర్య అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. పాదయాత్ర చేస్తున్న సందర్భంలోనూ, ఎన్నికల్లో అధికారంలోకి రాగానే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంగన్ వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులను అపహాస్యం చేయడమేనని అన్నారు. తక్షణం అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్ వాడీలపై గాని, ఇతర ఉద్యోగులపై గాని ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వాలు ఎన్నికల్లో ఓడిపోయాయని జగన్ గమనించాలని వెంకట్ తెలిపారు. పండగ రోజులలో ఇళ్లను, కుటుంబాలను వదిలి అంగన్ వాడీలు రోడ్లపై ఆందోళన చేస్తున్న పోలీసులతో నిర్బంధించడం శోచనీయమని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వెంకట్ డిమాండ్ చేశారు.

గ్రామీణ పేదల పోరాటాలను పట్టణాలకు విస్తరిస్తాం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ అనుసరిస్తున్న విధానాలను విశాల ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని వెంకట్ అన్నారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా కార్పొరేట్, మతోన్మాద విధానాలతో దేశాన్ని అస్తవ్యస్తం చేస్తున్నదని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడంతో మరింత సంక్షోభంలో కూరుకుపోయి రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయ కార్మికుల ఆకలి చావులు పెరుగుతున్నాయని తెలిపారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం ఒక సంవత్సర కాలంలో లక్షా అరవై వేల మంది పైగా రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.

కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ప్రభుత్వ గోడౌన్‌లలో మూలుగుతున్న ఆకలితో అలమటించే వారి సంఖ్య పెరగటం, ఆకలి సూచీలో ప్రపంచంలో దేశం 111వ స్థానంలో చేరటం మోడీ విధానాల దుష్ఫలితమేనని అన్నారు. కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా రెచ్చగొట్టే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని అన్నారు. ఇప్పటివరకు గ్రామీణ పేదలను కూడగట్టి ఉద్యమాలు సాగిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య సంఘటన రానున్న కాలంలో కార్మిక కర్షక సంఘాలతో పట్టణాలకు విస్తరించి మోడీ దుష్ట విధానాలను ఎదుర్కొంటామని తెలిపారు. ఈ నెల 19న కార్మిక కర్షక మైత్రి దినోత్సవం నిర్వహిస్తున్నామని,26న దేశవ్యాప్తంగా 600 జిల్లాల్లో ట్రాక్టర్, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 1 నుండి15 వరకు కోట్లాది మందితో సంతకాల సేకరణ, ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా హర్తాల్, సభలు, సమావేశాలు జరుపుతామని తెలిపారు.

ఏడాది పొడుగునా 'రామాయణ' ఉత్సవాలు!

- రామాయణంపై కళా రూపాలతో ప్రపంచ దేశాల అనుసంధానం
- ఢిల్లీలోని పురానా ఖిల్లా ఇందుకు వేదిక

న్యూఢిల్లీ : అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పొడుగునా రామాయణంతో ప్రపంచ దేశాలను అనుసంధానించాలని భారత్ భావిస్తోంది. ఇందుకు ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిల్లా వేదిక కానుంది. గురువారం నుండి ప్రారంభమయ్యే ఈ రామాయణ ఉత్సవాలు 24వరకు జరుగుతాయి. రామాయణంపై నాటకాలు, చర్చలు, ఎగ్జిబిషన్‌లు సహా పలు కళా రూపాల ప్రదర్శనలు వుంటాయి. అక్కడ లక్నో, అయోధ్య, వారణాసి వంటి నగరాలకు సాగుతాయి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. రామాయణంలో ప్రాధాన్యత గల ఘట్టాలు జరిగిన ప్రాంతాలున్న మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ పర్వతం, యుపిలోని అయోధ్య, బీహార్‌లోని సీతామర్హి, కర్ణాటకలోని హంపి, తమిళనాడులోని కన్యాకుమారి వంటి చోట్ల, భోపాల్, జైపూర్ వంటి నగరాల్లో కూడా ఉత్సవాలు జరుగుతాయి. కంబోడియా, మలేసియా, లావోస్, థాయిలాండ్, శ్రీలంకలతో సహా పొరుగున గల ఏడు దేశాల్లో ఏడాది పొడుగునా ఈ కార్యక్రమం జరిగేలా చూస్తారు. ఈ కార్యక్రమం ఎక్కడ జరిగే అవకాశం, వీలు వుందో విదేశాల్లోని రాయబార కార్యాలయాలతో మాట్లాడి ఖరారు చేస్తామని కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలంటే వివక్ష

'ది డెక్కన్ పవర్ ప్లే' పుస్తకావిష్కరణలో సంజయ బారు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దక్షిణాది రాష్ట్రాల పట్ల ఢిల్లీ పెద్దలు వివక్ష చూపుతున్నారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మాజీ మీడియా సలహాదారు సంజయ బారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యత, ప్రభావం మరింత తగ్గిందని అభిప్రాయపడ్డారు. ఉభయ రాష్ట్రాల్లో కుల రాజకీయాలు పెరిగాయన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పిసిఐ)లో సీనియర్ జర్నలిస్టు అమర్ దేవులపల్లి రాసిన 'ది డెక్కన్ పవర్ ప్లే' పుస్తకాన్ని సంజయ బారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దక్షిణాది అంటే మద్రాస్ పేరు మాత్రమే తెలుసునని, ఎన్‌టిఆర్ ఆంధ్రప్రదేశ్ చిత్రపటాన్ని దేశ మ్యాప్‌లో బలంగా నాటారని గుర్తు చేశారు. డెక్కన్ అంటే ఎపి, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కలిసిన ప్రాంతమని అన్నారు. డెక్కన్ ప్రాంతం అభివృద్ధి అజెండాతో ముందుకు సాగితే, ఉత్తరాది రాష్ట్రాల్లో మతం అనేది ముఖ్య అంశంగా మారిందని విమర్శించారు. 42 ఎంపి స్థానాలు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఏర్పాటుతో సీట్లు తగ్గి ఢిల్లీ నేతల ఆదరణ కోల్పోయిందని చెప్పారు. జిడిపి అభివృద్ధి రాష్ట్రంగా దక్షిణాది రాష్ట్రాలు పేరొందాయని ఎఫ్‌సిసి ప్రెసిడెంట్ వెంకట్ నారాయణ అన్నారు. ఏపి, తెలంగాణలో అభివృద్ధి అంశాలు ఈ పుస్తకంలో వివరంగా ఉన్నాయన్నారు.

అదే "ది డెక్కన్ పవర్ ప్లే" పుస్తక ప్రయత్నం...: అమర్

దక్షిణాదిలో ఏం జరుగుతోందో ఢిల్లీ పెద్దలకు తెలియదని, అది తెలిపే ప్రయత్నమే "ది డెక్కన్ పవర్ ప్లే" పుస్తకమని రచయిత దేవులపల్లి అమర్ స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు, రాజకీయ నాయకులపై ఢిల్లీ పెద్దలకు తప్పుడు అవగాహన ఉందని, ఆ ఆలోచనను మార్చేందుకు తొలిసారి ఇంగ్లీష్‌లో పుస్తకాన్ని రాసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారన్ కరస్పాండెంట్స్ క్లబ్ ఆఫ్ సౌత్ ఆసియా (ఎఫ్‌సిసి) ప్రెసిడెంట్ వెంకట్ నారాయణ, పిసిఐ చైర్మన్ గౌతమ్ లహరి, సీనియర్ జర్నలిస్టులు ఎస్ ఎన్ సిన్హా, రూప పబ్లికేషన్స్, పుస్తక ప్రచురణ కర్త రుద్ర నారాయణ పాల్గొన్నారు.

రంగంపేటలో రంకేసిన కోడెగిత్తలు

- చెదురు మదుర సంఘటనలతో పలువురికి స్వల్పగాయాలు

ప్రజాశక్తి రామచంద్రపురం (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేటలో జల్లికట్టు జోరుగా సాగింది. మంగళవారం ఏ రంగంపేటలో పోలీసు అంక్షలను బేఖాతారు చేస్తూ కోడెగిత్తల పరుష పందాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాలలో భాగంగా మూడో రోజు కనుమ పండుగ సందర్భంగా కోడె గిత్తల పరుష పందాలు నిర్వహించటం ఆనవాయితీ. రైతు కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటున్న కోడెగిత్తలు ఆవుల కొమ్ములకు రంగులు వేసి వాటిని శుభ్రంగా కడిగి కనుమ పండుగ రోజున పూజిస్తారు. ఈనేపథ్యంలోనే కోడేగిత్తలకు పలకలు కట్టి బరిలోకి దించుతారు. అప్పటికే మండలం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాలు, జిల్లాల నుండి వచ్చిన యువత గుంపులు గుంపులుగా చేరి వాటికి కట్టిన నగదు పలకలను చేజికిచ్చేందుకు పోటీపడ్డారు. పశువుల పాక నుండి బరిలోకి దించి కోడెగిత్తలు వెనక డప్పులు వాయిస్తూ వాటిని బెదరకొట్టగా అవి బెదిరి దూకుడుగా పరిగెత్తుతుండగా యువకులు వాటికి కట్టిన పలకలను చేజిక్కించేదకు పోటీపడ్డారు. ఈ పోటీలో కొంతమంది యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. పరుష పందాలను తిలకించేందుకు విచ్చేసిన జనాలతో ఏ రంగంపేట జనసంద్రమైంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత జట్లుగా ఏర్పడి కోడె గిత్తలకు కట్టిన పలకలను చేజిక్కించుకున్న ఆనందంతో ఎగిరి గంతులు వేయడం జరిగింది. పరుష పందాలకు విచ్చేసిన జనానికి స్థానికులు అన్న పానీయాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.

కార్పొరేట్ ఆఫీసు: సెంట్రమ్ హౌస్, విద్యానగర్ మార్గ్, కలిన, సంటక్రూజ్ (ఈ), ముంబయి-400 098.

డిమాండ్ నోటీసు-సెక్షన్ 13(2) క్రింద

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి, చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు (లు) జారీచేసి, దిగువ రుణగ్రహీత(లు)ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. అందు కొన్ని నోటీసులు పోస్టల్ మార్క్స్ ప్రకారం, బట్వాడా కాకుండా పోయినవి, అందుకుగాను సదరు నోటీసు(లు)ను మరో ప్రత్యామ్నాయాలుగా, అనగా., దినపత్రికల్లో ప్రచురించచడుచున్నది.

క్ర.సం.	రుణ ఖాతా వివరాలు	సెక్యూర్డ్ అసెట్స్
1.	**రుణగ్రహీత(ల) పేరు:** 1) గోవెల్ బ్యాటరీస్& ఆయిల్స్ (రుణగ్రహీత), 2) ప్రత్తిపాటి సంతోష్ కుమార్ (సహ-రుణగ్రహీత& తాకట్టుదారు), 3) ప్రత్తిపాటి పద్మ (సహ-రుణగ్రహీత), **అంగీకార తేది:** 10.05.2023, **రుణ ఖాతా నం.** USFBVJWLOAN000005009652 **రుణ మొత్తాలు:** రూ.30,36,409/-, **ఎన్‌పిఏ తేది:** 02.01.2024, **డిమాండ్ నోటీసు తేది:** 03.01.2024 (పంపిన తేది: 05.01.2024) **డిమాండ్ నోటీసు మొత్తాలు:** **రూ.31,84,939.55 పై.లు** (03.01.2024 నాటికి) మరియు దానిపై వడ్డీ& ఇతరములు.	**గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్-డిస్ట్రిక్ట్, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ పంచాయతి, వెనిగండ్ల గ్రామం వద్ద ఎక.5-89సెంట్లకుగాను 166-5చ.గ.ల విస్తీర్ణంతో అసెస్మెంట్ నం.52తో ఆర్‌సిసి భవనముతోగల స్థిరాస్తి యొక్క మొత్తం భాగం, సరిహద్దులు: (తాకట్టుపత్రం ప్రకారం): ఉత్తరం:** మున్నంగి వెంకట రెడ్డికు చెందిన సైటు-41'-9", **దక్షిణం:** మర్రిరెడ్డి సాయికృష్ణ రెడ్డికి చెందిన సైటు-44'6", **తూర్పు:** మున్నంగి దుర్గారెడ్డికి చెందిన సైటు-31", **పడమర:** అన్నా రెడ్డి శివారెడ్డికి చెందిన సైటు నుండి కొంత విస్తీర్ణపు 6అ.ల వెడల్పు గల్లీ బజార్-38'6".
2.	**రుణగ్రహీత(ల) పేరు:** 1) మెసర్స్ సురేశ్ చికెన్ స్టాల్ (రుణగ్రహీత), 2) శ్రీ సముద్రాల సురేశ్ కుమార్ (సహ-రుణగ్రహీత& తాకట్టుదారు), 3) శ్రీమతి సముద్రాల జయమ్మ (సహ-రుణగ్రహీత), **అంగీకార తేది:** 24.11.2022, **రుణ ఖాతా నం.** USFBVJWLOAN000005006721 **రుణ మొత్తాలు:** రూ.25,72,089/-, **ఎన్‌పిఏ తేది:** 02.01.2024, **డిమాండ్ నోటీసు తేది:** 03.01.2024 (పంపిన తేది: 05.01.2024) **డిమాండ్ నోటీసు మొత్తాలు:** **రూ.26,75,390.38 పై.లు** (03.01.2024 నాటికి) మరియు దానిపై వడ్డీ& ఇతరములు.	**ఇందు దిగువ వివరించినట్లుగా స్థిరాస్తుల మొత్తం భాగం:-గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-డిస్ట్రిక్ట్, పొన్నూరు మండలం, వల్లబరావుపాలెం శివారు పెద్దపాలెం గ్రామపంచాయితి ఏరియా, వల్లభరావుపాలెం గ్రామం లోగల డోర్ నం.255/3, విస్తీర్ణం ఎక. 0.18సెంట్లు, డోర్ నం.255/4, విస్తీర్ణం ఎక.09సెంట్లు, డోర్ నం.255/5, విస్తీర్ణం ఎక.0.17సెంట్లు, డోర్ నం.255/6, విస్తీర్ణం ఎక.0.12సెంట్లు పూర్తిగా 2710.4చ.గ.లుతో ఏసిసి షీటెడ్ ఇల్లు, దానికి అటాచ్డ్ ఇంటి డోర్ నం.2-174/1 యొక్క మొత్తం స్థిరాస్తి. సరిహద్దులు: తూర్పు:** పొట్టూరి పాండుకు చెందిన ల్యాండ్, **దక్షిణం:**యారిచెర్ల యోహానుకు చెందిన ల్యాండ్, **పడమర:** మడను భాగ్యమ్మ & ఇతరులకు చెందిన ల్యాండ్, **ఉత్తరం:** ఇతరుల ఇంటి సైట్లకు పోవు స్వంత దారి.

60 రోజుల్లోగా పై చెప్పిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, చట్టం యొక్క నియమాల క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంకు ఏర్పాట్లుచేయబడుచున్నవి. చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం మీరు దయచేసి గమనించవలసింది ఏమనగా, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా, ఇందు పేర్కొన్న ఏదేని సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట లేదా బదిలీచేయుట నుండి మీరు నిషేధింపబడినారు. ఈ నియమాలలో ఏవేని ఉల్లంఘనల విషయంలో చట్టం క్రింద శిక్షకు గురికాగలరు.
డిమాండ్ నోటీసు యొక్క కాపి క్రింది సంతకందారువద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత అవసరమైనచో, దానిని ఏదేని పనిదినమున సాధారణ కార్యాలయ పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును.

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ — **సం/- (అధీకృత అధికారి)**
తేది: 17.01.2024 — **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.**

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

సిఐఎన్: U65923K12010PIC039179

నమోదిత కార్యాలయం: IV/470A(పాత)W/638A(కొత్త) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567

కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. **ఫోన్ నం.**022-66211000, వెబ్‌సైట్: **www.manappuramhomefin.com**

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ఎంఎహెచ్ఓఎఫ్ఐఎన్)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ (చట్టం), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **డిమాండ్ నోటీసు** జారీచేసి, రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలును ఆహ్వానిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్9తో చదువబడే సదరు (చట్టం) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది **మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**కు సదరు ఆస్తుల కొరకు ప్రతిదానికి ఎదురుగా పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నంబరు/బ్రాంచి	ఏదైతే క్రెడిట్‌చేయాల్సినదాని కొరకు సెక్యూర్డ్ అసెట్ వివరణ	పంపిన డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తాలు	స్వాధీనతా తేది
1	బంక గోపమ్మ, బంక శంకర రావు/ MHL00310003543/ విజయవాడ.	డోర్ నం.12/33, (ఆర్.ఎస్.నం.363/5), ఎస్.సి.కాలనీ, మొగులూరు పంచాయత్, కంచికచెర్ల మండలం, కృష్ణా జిల్లా, అంబేద్కర్ నగర్ దగ్గర, కంచికచెర్ల, పోస్ట్ మొగులూరు, కృష్ణా, ఆం.ప్ర.- పిన్: 521180.	25-10-2023 & Rs. 5,22,319/-	12-01-2024

తేది: 17 జనవరి, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణపురం హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్

పాకిస్తాన్‌తో సిరీస్‌కు విలియమ్సన్ దూరం

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ గాయపడ్డాడు. దీంతో పాకిస్తాన్‌తో స్వదేశంలో జరుగుతున్న టి20 సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పాకిస్తాన్‌తో హామిల్టన్ వేదికగా జరిగిన రెండో టి20 సందర్భంగా 33ఏళ్ల కేన్ గాయపడ్డాడని, అందువల్లే మ్యాచ్ మధ్యలో అతడు మైదానాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపింది. గాయం చిన్నదైనా.. ముందస్తు జాగ్రత్త దృష్ట్యా అతడ్ని ఈ సిరీస్‌కు దూరంగా ఉంచాలని బోర్డు నిర్ణయించినట్లు కోచ్ గ్యారీ స్టెట్ తెలిపారు.

బంగ్లాదేశ్ క్రికెటర్‌పై నాసిర్‌పై రెండేళ్ల నిషేధం



ఢాకా: బంగ్లాదేశ్ క్రికెటర్ నాసిర్ హొసేన్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) రెండేళ్ల నిషేధం విధించింది. అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ ఐసిసి నాసిర్‌పై ఈ ఈ నిషేధం విధించింది. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి మంగళవారం ప్రకటన విడుదల చేసింది. అబుదాబి టి10 లీగ్‌లో 2020-21 సీజన్‌లో పుణె డెవిల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన నాసిర్ హుసేన్.. మరో ఏడుగురితో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఐసిసి అవినీతి నిరోధక విభాగం సెప్టెంబరు, 2023లో అభియోగాలు నమోదు చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టిన ఐసిసి అవినీతి నిరోధక విభాగం నాసిర్ తప్పు చేసినట్లు నిర్ధారించింది. నాసిర్ బంగ్లాదేశ్ తరపున 19టెస్టులు, 65వన్డేలు, 31టి20లు ఆడాడు.

homefirst — We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి కాలం (2) ప్రకారం, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం (3) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు, ది సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వేటినైతే ఇందు దిగువ వివరించిన బకాయిలు ప్లస్ వడ్డీల రియలైజేషన్ కొరకు హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది ఏదైతే బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినందున, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను క్రింది సంతకందారు వినియోగించుకొని, "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన, సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బకాయిల రియలైజ్‌కు హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలను కాలం (1) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు ఆన్‌లైన్‌లో వేలంవేయబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) & సహ- రుణగ్రహీత(ల) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తాలు	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ధరావత్తు మొత్తాలు	వేలం తేది& సమయం	ధరావత్తు& పత్రం దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నంబరు
1.	మాదాల ప్రసాద రావు, సుజాత అంకోలు	తాటిగూమి గ్రామం, వీరులపాడు మండలం, కంచికచెర్ల సబ్-రిజిస్ట్రార్ ఎల్లక, కృష్ణా, ఆం.ప్ర.-521185 వద్ద సర్వే నం.35/2లో డోర్ నం.2-22 దగ్గర.	03-08-2023	20,09,491	17-10-2023	24,76,012	2,47,601	02-02-2024 (11am -2pm)	31-01-2024 (upto 5 pm)	9346543553

నియమాలు& నిబంధనలు:

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు,	ధరావత్తు / ఇతర పత్రం డిపాజిట్‌చేయుట కొరకు ఖాతా నం:	బ్రాంచి ఐఎఫ్‌ఎస్‌సి కోడ్	లబ్ధిదారు పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-వేలం టైగర్, హెల్ప్ లైన్ నం: 079-35022160/149/182, సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్ శర్మ-8000023297, ఇ-మెయిల్ ఐడి :ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్.

బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.1,0,000/- క్రింది సంతకందారుచేత https://homefirst.auctiontiger.net వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా అమ్మకం నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు& నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటులో అందుబాటులో ఉంటాయి. అధీకృత అధికారికి తెలిసినంత వరకు, ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు వారి బిడ్ సమర్పించుటకు ముందు వేలంలో పెట్టు ఆస్తులపై రుణభారాలు మరియు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలు పట్ల వారు స్వంత విచారణ జరుపుకోవచ్చును. ఇ-వేలం ప్రకటన హెూమ్ ఫస్ట్ యొక్క ఏదేని హామీ లేదా ప్రాతినిథ్యం ఉండదు. ఆస్తిని హెూమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్-పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిల కొరకు ఏదేని విధంగా బాధ్యులు కారు. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు/నిబంధనల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది.

సార్ఫేసీ యాక్ట్, 2002 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

ఇ-వేలం తేదికి ముందే అప్‌టుడేట్ వడ్డీ& అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా కోరబడుచున్నది, విఫలంచెందినట్లైతే, ఏదైతే వేలం/అమ్మకం చేయబడుతుంది మరియు మిగతా బకాయిలు ఏవేని ఉన్నట్లైతే, వడ్డీ& ఖర్చుతో రికవరీచేయబడుతుంది.

తేది: 17.01.2024, ప్రదేశం: విజయవాడ. — **సం/-అధీకృత అధికారి, హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**

సంక్రాంతి వేడుకల్లో జర్మన్లు

ప్రజాశక్తి- సీలేరు (అల్లూరి జిల్లా)

తెలుగువారి మకర సంక్రాంతి, కనుమ పండగలను జర్మనీ దేశస్తులు, ఎక్‌హార్డ్‌ గ్రాఫ్‌ బృంద సభ్యులు గిరిజనులతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు నవ గూడా గ్రామంలో గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా వారూ నర్తించారు. సరిహద్దుల్లో ప్రకృతి రమణీయమైన దృశ్యాలు తిలకించడమే కాకుండా వారి కెమెరాల్లో ఫొటోలు బంధించి మైమరిచిపోయారు. భారతదేశ గొప్పతనాన్ని మెచ్చుకున్నారు. ముందుగా సీలేరు నది నుంచి నాటు పడవలో జర్మనీ దేశస్తులు ప్రయాణం చేస్తూ నవగూడా గ్రామానికి చేరుకున్నారు. అక్కడ తమ సంప్రదాయ నృత్యాలు చేస్తూ పూలమాలలను జర్మనీ దేశస్తులకు వేసి గిరిజనులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్మనీ దేశస్తుడు ఎక్‌హార్డ్‌ గ్రాఫ్‌ మాట్లాడుతూ ప్రతి ఏటా ఒకటి రెండు పర్యాయాలు తమ దేశం నుంచి భారతదేశం వచ్చి వివిధ ప్రాంతాలను సందర్శించడం పరిపాటని తెలిపారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో దట్టమైన అడవులు, మంచు అందాలు, మన్యంలో కొలువైన ప్రకృతి అందాలను తాము తిలకిస్తామని చెప్పారు. గిరిజన గ్రామాలను సందర్శించి వారితో మమేకమై వారికి కొంత సాయాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యుసిఐఎం సంఘం వ్యవస్థాపకులు సింగ్‌, స్థానిక యుయుసిఐఎం పాస్టర్‌ మనసై తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్‌ మైదానంలో ముస్తాబవుతున్న అంబేద్కర్‌ స్మారక ప్రాంగణం


పనులు పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న విజయసాయి

తుది మెరుగులు దిద్దుకుంటున్న అంబేద్కర్‌ విగ్రహం

- 19న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- 20 నుంచి ప్రజాసందర్శనకు అనుమతి
- నిర్మాణ పనులను పరిశీలించిన విజయసాయి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో చేపట్టిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బిఆర్‌ అంబేద్కర్‌ విగ్రహం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంగణం మొత్తం అత్యాధునిక హంగులతో మెరుగులద్దుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న ఈ పనులను వైసిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగర నడిబొడ్డున ఏర్పాటు చేయనున్న అంబేద్కర్‌ విగ్రహం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అంబేద్కర్‌ విగ్రహాన్ని ప్రారంభిస్తారని, ఇదే నెల 20 నుంచి ప్రజాసందర్శనకు అనుమతిస్తారని తెలిపారు. సమాజంలో వేళ్లూనికొన్న వివక్షతను రూపుమాపేందుకు అంబేద్కర్‌ ఎంతో కృషి చేశారని, అంటరానితనం నిర్మూలించాలని పోరాడిన యోధులు అంబేద్కర్‌ అని కొనియాడారు. రూ.400కోట్లతో చేపట్టిన 125 అడుగుల అంబేద్కర్‌ మహాశిల్పం సమసమాజ నిర్మాణానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా నిర్వహించే 'సమతాసభ' ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున, ఎంపి కేశినాని నాని, సిఎం టూర్‌ కోఆర్డినేటర్‌ తలశిల రఘురాం, మున్సిపల్‌ శాఖ స్పెషల్‌ చీఫ్‌ సెక్రటరి వై శ్రీలక్ష్మి, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, ఎన్‌టిఆర్‌ జిల్లా కలెక్టర్‌ ఎస్‌ ఢిల్లీరావు, పోలీస్‌ కమిషనర్‌ క్రాంతి రాణా టాటా తదితరులు విగ్రహపనులను పరిశీలించారు.

ద్విచక్ర వాహనంపై భార్య మృతదేహాన్ని తీసుకెళ్తున్న గిరిజనుడు గంగులు

బైక్‌పై మృతదేహం తరలింపు

- విజయనగరం జిల్లాలో హృదయ విదారక ఘటన

ప్రజాశక్తి- శృంగవరపుకోట (విజయనగరం జిల్లా)

రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మృతదేహాన్ని తొలుత మోటార్‌ సైకిల్‌పైనా, ఆ తర్వాత డోలీ మోతపైనా తరలించాల్సి వచ్చింది. విజయనగరం జిల్లా శృంగవరపు కోట మండలం మూల బొడ్డవర పంచాయతీలో ఈ హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... చిట్టెంపాడు గ్రామానికి చెందిన మాదల గంగమ్మ (27), ఆమె ఆరు నెలల చంటిబిడ్డ తీవ్ర అనారోగ్యం బారిన పడడంతో కుటుంబసభ్యులు ఈ నెల ఐదున డోలీపై ఏడు కిలోమీటర్లు మోసుకుంటూ బొడ్డవర వరకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి 108 వాహనంలో వైద్యం కోసం శృంగవరపుకోటలోని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల ఏడున పాప చనిపోగా, గంగమ్మ మంగళవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని ప్రయివేటు వాహనంలో బొడ్డవర వరకు తీసుకొచ్చి ఆస్పత్రి సిబ్బంది వదిలేశారు. అక్కడి నుంచి ఆమె భర్త గంగులు రెండు కిలోమీటర్ల దూరంలోని బొడ్డవర రైల్వే స్టేషన్‌ వరకు మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. ఆ తర్వాత డోలీపై ఏడు కిలోమీటర్లు గిరి శిఖర చిట్టెంపాడు గ్రామానికి తీసుకువెళ్లి దహన సంస్కారాలు నిర్వహించారు. కాగా, డోలీ మోతలపై గతంలో 'ప్రజాశక్తి'లో వచ్చిన కథనాలకు జిల్లా కలెక్టర్‌ స్పందించి రహదారి నిర్మాణానికి రూ.పది కోట్లు మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు.

చేతులు మారిన రూ.వందల కోట్లు!

- అడ్డు, అదుపు లేకుండా 3వ రోజూ కొనసాగిన కోడి పందాలు, జూదం
- షరా మమూలుగా అధికార యంత్రాంగం తీరు

ప్రజాశక్తి- యంత్రాంగం

భోగి రోజు ప్రారంభమైన కోడి పందాలు మూడో రోజు కూడా అడ్డు, అదుపు లేకుండా కొనసాగాయి. కొన్నిచోట్ల ఫ్లడ్‌ లైట్ల వెలుతురులో రాత్రి వేళల్లోనూ వీటిని నిర్వహించారు. గుండాట, పేకాట శిబిరాలు పెద్ద ఎత్తున వెలిశాయి. వందల కోట్ల రూపాయలు చేతులు మారాయి. కొన్ని కోడి పందాల బరుల వద్ద మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగాయి. అయినా, అధికార యంత్రాంగం షరా మామూలుగా వ్యవహరించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 400కుపైగా బరుల్లో కోడి పందాలు జరిగాయి. కొన్నిచోట్ల ఒక్కొక్క పందెం రూ.10 లక్షల వరకూ సాగింది. మూడు రోజుల్లో రూ.500 కోట్లకుపైగా చేతులు మారినట్టు సమాచారం. డాక్టర్‌ బిఆర్‌.అంబేద్కర్‌ కోనసీమ జిల్లాలో 200కుపైగా బరుల్లో పందాలు జరిగాయి. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్‌ తిమ్మాపురంలో భారీ స్థాయిలో పందాలు నిర్వహించారు. స్థానిక ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు అనుచరులు భారీ ఏర్పాట్లు చేశారు. విఐపిలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. కోడి పందాలను వీక్షించేందుకు పెన్సింగ్‌లతో గేలరీలను ఏర్పాటు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరం, సీసలి గ్రామాల్లో ఏర్పాటు

కాకినాడ రూరల్‌ మండలం తిమ్మాపురంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరుగుతున్న గోడి పందేలు

చేసిన బరుల్లోనూ గత మూడు రోజుల్లో సుమారు రూ.వంద కోట్ల వరకూ చేతులు మారాయి. ఒక్కో కోడి పందెం లక్ష రూపాయల నుంచి రూ.19 లక్షల వరకు సాగింది. ఏలూరు జిల్లాల్లో మంగళవారం సాయంత్రం వరకూ కోడి పందాలు కొనసాగాయి. ఆ తర్వాత కొన్ని ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించి టెంట్లు తొలగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పశ్చిమగోదారి, ఏలూరు జిల్లాల్లో సుమారు మూడు వందల కోట్ల రూపాయల వరకూ చేతులు మారినట్లు సమాచారం. కృష్ణా జిల్లా గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్‌ మండలాల్లోని వివిధ గ్రామాల్లో భారీగా పందాలు జరిగాయి. ముఖ్యంగా అంపాపురంలో పేకాట, కోత ముక్క పెద్ద బజార్‌ వంటి జూదం కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. సుమారు రూ.100 కోట్లు చేతులు మారాయని సమాచారం. ఎన్‌టిఆర్‌ జిల్లా మైలవరం, వెల్లడం, మోరుసుమలి, సంద్రగూడెం తదితర గ్రామాల్లో కోడి పందాలు, జూదం యథేచ్ఛగా సాగాయి. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు, షేర్‌ మహమ్మద్‌ పేట అడ్డరోడ్డు, బూదవాడ, అనుమంచిపల్లి, గండ్రాయి, పట్టణంలోని సత్యనారాయణపురం, విష్ణు ప్రియనగర్‌లలో పందాలకు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట జిల్లా నుండి సైతం వచ్చి పందాలు కాశారు. బాపట్ల జిల్లా వేమూరు మండలం వరహాపురం, కొల్లూరు మండలం పెసర్లంక గ్రామాల్లో కోడి పందాలు జరిగాయి.

పాలకుల విధానాలతో కళ తప్పిన సంక్రాంతి

- ఐక్యతతో ఆటల పోటీలు అభినందనీయం
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్‌

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్‌

పాలకుల విధానాలతో పండుగలు కళ తప్పుతున్నాయని, ఇలాంటి పరిస్థితిలో అందరూ ఐక్యంగా ఆటలపోటీలు నిర్వహించడం మంచి పరిణామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్‌ అన్నారు. కర్నూలు ఇందిరా గాంధీనగర్‌లో సంక్రాంతి సంబరాలు డివైఎఫ్‌ఐ ,ఐద్వా,ఎస్‌ఎఫ్‌ఐ, పిఎన్‌ఎం ,కెవిపిఎస్‌ స్థానిక కమిటీల ఆధ్వర్యంలో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఐద్వా వార్డు కార్యదర్శి ఎం.కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎ.గఫూర్‌ కర్నూలు మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్‌లో గత 40 సంవత్సరాల నుండి సంతోషంగా అందరూ కలిసిమెలిసి నిర్వహించడం సంతోషమని తెలిపారు. ఈ పండుగ వాతావరణం ఇలాగే కలకాలం కొనసాగాలని అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు శాంతి ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. సంక్రాంతి అంటే పంటలన్నీ చేతికి వచ్చి ఆనందంగా సంతోషంగా జరుపుకునే పండుగ ఈ సంవత్సరం ఆదాయాలు లేక విపరీతంగా ధరలు పెరగడం, వ్యాపారాలు జరగక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల పైన విద్యుత్‌, ఆర్‌టిసి బస్సు చార్జీల భారం, రకరకాల పన్నుల భారం పెరిగి ఆదాయాలు లేక సంతోషంగా పండుగలు జరుపుకునే పరిస్థితి లేదన్నారు. ఎవరి మొఖంలో సంతోషం, శాంతి వ్యక్తం కావడం లేదని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్‌.రాధాకృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.అరుణ, మాజీ కార్పొరేటర్‌ టి.రాముడు, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్‌, కెవిపిఎస్‌ నగర కార్యదర్శి ఎం.భాస్కర్‌ మాట్లాడుతూ ఐక్యత కోసం ఆటలు యువతమైత్రికి బాటలు అనే నినాదంతో అనేక సంవత్సరాల నుండి ఎవరింట్లో వారు కాకుండా అందరూ ఆనందంగా పండుగ చేసుకోవాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆటల పోటీలలో, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఐద్వా సీనియర్‌ నాయకురాలు టి.అన్నపూర్ణమ్మ, మహిళా మార్ట్‌ కార్యదర్శి జె.కిరణ్‌ మయి, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు పి.నోమేశ్వరి, డివైఎఫ్‌ఐ జిల్లా స్పోర్ట్స్‌ కన్వీనర్‌ వి.శంకర్‌, వార్డు కార్యదర్శి కె.విక్రమ్‌, కెవిపిఎస్‌ నగర నాయకులు ఎస్‌.రోశయ్య, వార్డు నాయకులు అర్‌.మద్దిలేటి, పి.ఇబ్రహీమ్‌, ఎ.శ్రీనువాసులు, యు.విజయ్‌ కుమార్‌, టి.శ్రీలక్ష్మి, శిరీషా, జాన్సి, రాధిక పాల్గొన్నారు.

విశాఖలో మెరైన్‌ ఎగ్జిబిషన్‌ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

20 ఏళ్లుగా ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మెరైన్‌ ఎగ్జిబిషన్‌ ఈసారీ విశాఖ వాసులను అలరించడానికి సిద్ధమైంది. కనుమ పండగను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ఉపకులపతి పివిజిడి ప్రసాద్‌రెడ్డి కుమార్తె ప్రీతి చేతుల మీదుగా ఈ మెరైన్‌ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ నగరంలో ఇటువంటి అంతర్జాతీయ స్థాయి ఎగ్జిబిషన్‌ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. ఎగ్జిబిషన్‌ నిర్వాహకులు రాజారెడ్డి మాట్లాడుతూ ఈసారి థీమ్‌గా మెరైన్‌ పార్క్‌ను ఎంచుకున్నామని, పూర్తి సెంట్రల్‌ ఎసి కలిగిన ఈ మెరైన్‌ పార్కులో 150 రకాలకు చెందిన 60 వేల చేపలను ప్రదర్శనకు ఉంచుతున్నామని ఆయన తెలిపారు. ఆ చేపలు సముద్రపు లోతుల్లో పది వేల అడుగుల కిందన మాత్రమే కనబడతాయని, వీటిని ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఇక్కడకు తీసుకొచ్చి ప్రదర్శిస్తున్నామని వెల్లడించారు. పెంపుడు జంతువుల శిక్షకుడు సురేష్‌ మాట్లాడుతూ చేపలతో పాటు సుమారు 130 రకాల పక్షులతో బర్డ్‌ షో నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగు రకాల మకావోలు, ఆస్ట్రిచ్‌లతోపాటు ఒక తెల్లపాము, కొండచిలువ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎమ్యూజ్మెంట్‌ పార్కునూ అందుబాటులో ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఉంటుందని, అందరూ ఆదరించాలని కోరారు.

విశాఖలో కొలువుదీరిన మెరైన్‌ ఎగ్జిబిషన్‌

భారత్‌-రష్యా బలోపేతంపై 'ప్రత్యేక వ్యూహం'

ఢిల్లీ : భారత్‌-రష్యా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్‌ కార్యక్రమాలను అభివద్ధి చేయడానికి భారత్‌ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌ పుతిన్లు అంగీకరించారు. జనవరి 15న రెండు దేశాల మధ్య భవిష్యత్‌ కార్యక్రమాలపై ప్రధాని నరేంద్రమోడీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌ పుతిన్‌తో మాట్లాడారు. రెండు దేశాల మధ్య అత్యున్నత స్థాయి ద్వైపాక్షిక సహకారానికి, ప్రపంచ సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై మోదీ, పుతిన్‌లు సమీక్షించారు. 2024లో రష్యా బ్రిక్స్‌ అధ్యక్ష పదవికి మోదీ తన శుభాకాంక్షలు తెలియజేసారు. భారతదేశం యొక్క పూర్తి మద్దతుకు హామీ ఇచ్చారు. జనవరి 1, 2024 నుండి రష్యా బ్రిక్స్‌ అధ్యక్ష పదవిని చేపట్టింది. గత నెలలో విదేశాంగ మంత్రి ఎస్‌. జైశంకర్‌ రష్యాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆధునిక ఆయుధాల తయారీతో సహా సైనిక మరియు సాంకేతిక సహకారాన్ని పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇటీవల అత్యున్నత స్థాయిలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ఇరు దేశాధినేతలు సమీక్షించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది."వారు ద్వైపాక్షిక సంబంధాలలో పరిణామాలను సానుకూలంగా అంచనా వేశారు మరియు భారతదేశం-రష్యా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్‌ కార్యక్రమాల కోసం రోడ్‌మ్యాప్‌ను అభివద్ధి చేయడానికి అంగీకరించారు" అని విదేశాంగ మంత్రి తెలిపింది.

రన్‌వేపైనే భోజనం.. ఇండిగోకు నోటీసులు

ముంబయి: ఇండిగో, ముంబయి విమానాశ్రయానికి కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ నోటీసులు జారీ చేసింది. విమానం ఆలస్యంతో ప్రయాణికులు రన్‌వైపై కూర్చుని భోజనం చేసిన వీడియో వైరల్‌ కావడంతో అధికారులు స్పందించారు. విమానాశ్రయంలో అవకాశం ఉన్నప్పటికీ ప్రయాణికులకు ఇండిగో సౌకర్యాలు కల్పించలేదని మండిపడ్డారు. విమానాశ్రయంలో విశ్రాంతి గదులు, రిఫ్రెష్‌మెంట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలను పొందే అవకాశం ఉన్నప్పటికీ ప్రయాణికులను రన్‌వేపైనే ఉంచడంపై కేంద్రం మంత్రిత్వ శాఖ అధికారులు ఇండిగోకు నోటీసులు జారీ చేశారు.

UNITY Small Finance Bank
యూనిటీ స్మాల్‌ ఫైనాన్స్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌
రిజిస్టర్డు ఆఫీసు: బసంత్‌ లోక్‌, వసంత్‌ విహార్‌, న్యూఢిల్లీ-110057.
కార్పొరేట్‌ ఆఫీసు: సెంట్రమ్‌ హౌస్‌, విద్యానగర్‌ మార్గ్‌, కలిన, సంటక్రూజ్‌ (ఈ), ముంబయి-400 098.

డిమాండ్‌ నోటీసు-సెక్షన్‌ 13(2) క్రింద
దిసెక్యూరిటైజేషన్‌ అండ్‌ రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌ యాక్ట్‌, 2002 ("ది యాక్ట్‌") మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌ (ఎన్ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002 ("ది రూల్స్‌") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **యూనిటీ స్మాల్‌ ఫైనాన్స్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌ ("బ్యాంక్‌")** యొక్క అధీకృత అధికారి, చట్టం క్రింద మరియు రూల్‌ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్‌ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చట్టం యొక్క సెక్షన్‌ 13(2) క్రింద డిమాండ్‌ నోటీసు (లు) జారీచేసి, దిగువ రుణగ్రహీత(లు)ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. అందు కొన్ని నోటీసులు పోస్టల్‌ మార్క్స్‌ ప్రకారం, బట్వాడా కాకుండా పోయినవి, అందుకుగాను సదరు నోటీసు(లు)ను మరో ప్రత్యామ్నాయాలుగా, అనగా., దినపత్రికల్లో ప్రచురించడుచున్నది.

క్ర.సం.	రుణ ఖాతా వివరాలు	సెక్యూర్డ్‌ అసెట్స్‌
1.	**రుణగ్రహీత(ల) పేరు:** **1) ఎస్‌ ఎస్‌ ఈవెంట్స్‌** (రుణగ్రహీత), **2) సుభబాతుల సంతోష్‌ కుమార్‌** (సహ-రుణగ్రహీత& తాకట్టుదారు), **3) చెరువుకొమ్ము స్నేహ** (సహ-రుణగ్రహీత), **మంజూరు తేది:** 29.10.2022, **రుణ ఖాతా నం.** USFBVJWLOAN000005005726 **రుణ మొత్తాలు:** రూ.25,33,040/-, **ఎన్‌పిఏ తేది:** 02.01.2024, **డిమాండ్‌ నోటీసు మొత్తాలు:** **రూ.25,87,203.28 పై.లు** (03.01.2024 నాటికి) మరియు దానిపై వడ్డీ& ఇతరములు.	**విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్‌ జిల్లా, విజయవాడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ ఏరియా, భవానిపురం యొక్క ఆర్‌.ఎస్‌.నం.94/4లో మున్సిపల్‌ అసెస్మెంట్‌ నం.1073038111 (పన్ను రసీదు ప్రకారం), మున్సిపల్‌ అసెస్మెంట్‌ నం. పాతది 30314ఎ (పత్రం ప్రకారం), డోర్‌ నం.75-4-14ఎ, ప్రస్తుత డోర్‌ నం.75-4-26 గల, అందు ఏసిసి షెడ్‌తోపాటు 100.0చ.గ.లు లేదా 83.613చ.మీ.ల విస్తీర్ణంతో స్థిరాస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: (తాకట్టు పత్రం ప్రకారం): ఉత్తరం:** మెయిన్‌ రోడ్డుకు 5.0అ.ల వెడల్పు ఉమ్మడి బాట, **దక్షిణం:** షేక్‌ మహ్మద్‌ ఆస్తి, **తూర్పు:** మెయిన్‌ రోడ్డుకు 4.0అ.ల వెడల్పు ఉమ్మడి బాట, **పడమర:** గాదంముక్తవలి ఆస్తి & ఇతరుల ఆస్తి.

60 రోజుల్లోగా పై చెప్పిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, చట్టం యొక్క నియమాల క్రింద పై సెక్యూర్డ్‌ అసెట్స్‌ స్వాధీనంకు ఏర్పాట్లుచేయబడుచున్నవి. చట్టం యొక్క సెక్షన్‌ 13(13) ప్రకారం మీరు దయచేసి గమనించవలసింది ఏమనగా, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా, ఇందు పేర్కొన్న ఏదేని సెక్యూర్డ్‌ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట లేదా బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు. ఈ నియమాలలో ఏవేని ఉల్లంఘనల విషయంలో చట్టం క్రింద శిక్షకు గురికాగలరు.
డిమాండ్‌ నోటీసు యొక్క కాపి క్రింది సంతకందారువద్ద అందుబాటెలో ఉంటుంది మరియు రుణగ్రహీత అవసరమైనచో, దానిని ఏదేని పనిదినమున సాధారణ కార్యాలయ పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును.

ప్రదేశం: కృష్ణా, ఆంధ్రప్రదేశ్‌ **సం/- (అధీకృత అధికారి)**
తేది: 17.01.2024 **యూనిటీ స్మాల్‌ ఫైనాన్స్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌.**

రెగ్యులరైజేషన్‌కు ఎదురుచూపులు

- ఆదేశాలిచ్చినా..అమలులో అంతులేని జాప్యం
- ఆందోళనలో కాంట్రాక్టు ఉద్యోగులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజేషన్‌ మళ్లీ ఎదురుచూపులు చూడాల్సిన దుస్థితి నెలకొంది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసి నాలుగు నెలలవుతున్నా అనేక శాఖల్లో నేటికీ ఫైళ్లు ముందుకు కదలడం లేదు. ఆయా ఉద్యోగుల మాతృ శాఖల విభాగాధిపతుల (హెచ్‌ఓడి) వద్దే రెగ్యులరైజేషన్‌ ఫైళ్లు పేరుకుపోతున్నాయి. హెచ్‌ఓడిలను దాటి ఒక్క ఫైలూ ముందుకు కదలని పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఈ ప్రక్రియ 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' చందంగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా 10,117 మందిని రెగ్యులర్‌ చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ప్రకటించింది. కానీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం..సార్వత్రిక ఎన్నికలు తరుముకొస్తుండటంతో రెగ్యులరైజేషన్‌ను మళ్లీ అటకెక్కించేస్తారేమోనన్న భయాందోళనలు ఉద్యోగుల్లో నెలకొన్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ ఫిబ్రవరి మొదటి వారంలో వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. వెనువెంటనే ఎన్నికల కోడ్‌ అమల్లోకి వస్తే తమ రెగ్యులర్‌

ప్రక్రియ పూర్తి అవుతుందో లేదోనని ఉద్యోగులు పరేషన్‌ చెందుతున్నారు.

టైమ్‌ స్కేల్‌ అమలయ్యేది ఎన్నడు?

ఉద్యోగులకు మినిమమ్‌ టైమ్‌స్కేల్‌ వర్తింపజేయాలని ప్రభుత్వం గతంలోనే ఆదేశించినప్పటికీ ఆచరణలో రెవిన్యూ శాఖతో పాటు పలు శాఖల్లో అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులకు నేటికీ టైమ్‌ స్కేల్‌ అమలుకు నోచుకోలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. సాంకేతిక కారణాలు చూపుతూ ఫైళ్లను ప్రభుత్వానికి పంపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగ సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. టైమ్‌ స్కేల్‌ అమలు కాక పోవడంతో రెగ్యులరైజేషన్‌ ప్రకియ ఆలస్యమవుతుందని ఫలితంగా ఆర్థికంగా వేలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టైమ్‌ స్కేల్‌ వర్తింపజేసి రెగ్యులర్‌ చేస్తే తమ బేసిక్‌ పెరుగుతుందని, అలా కాకుండా రెగ్యులర్‌ చేస్తే భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు 1995 నుంచి పనిచేస్తున్న లెక్చరర్స్‌ , పార్ట్‌టైమ్‌ లెక్చరర్స్‌ మినిమమ్‌ టైమ్‌ స్కేల్‌పై అనేక మంది పనిచేస్తున్నారు. తాము కాంట్రాక్టు ఉద్యోగులకంటే ముందునుంచే పనిచేస్తున్నామని తమను రెగ్యులర్‌ చేయాలంటూ వారంతా కోర్టును ఆశ్రయించారు.

ఆరు నుంచి పది దశలు

కాంట్రాక్టు కింద పని చేస్తున్న ఉద్యోగి రెగ్యులర్‌ కావాలంటే ఆరు దశల నుంచి పది దశలు దాటాల్సి ఉంటుంది. అందులో తొలుత ఆయా ఉద్యోగులకు సంబంధించిన సమాచారాన్ని హెచ్‌ఓడి అప్‌లోడ్‌ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఉద్యోగి మాతృశాఖకు ఆ ఫైలు వెళుతుంది. అక్కడ ఉద్యోగికి సంబందించి జాయినింగ్‌, వేకెన్సీ పొజిషన్‌, ఉద్యోగి సర్వీస్‌కు సంబందించిన పలు అంశాలను పరిశీలించి అప్‌లోడ్‌ చేయాల్సి ఉంటుంది. అనంతరం అక్కడ నుంచి ఆర్థికశాఖకు ఆ ఫైలు క్లియరెన్స్‌ కోసం పంపుతారు. ఫైలు పరిశీలన అనంతరం ట్రెజరీలకు పంపాల్సి ఉంటుంది. అనంతరం ఫైలు అక్కడ నుంచి తిరిగి ఆర్థిక శాఖకు చేరుతుంది. ప్రకియ ఇలా ఉండగా నేటికీ అనేక జిల్లాల్లో ఫైళ్లు మొటి దశలోనే ఉన్నట్లు ఉద్యోగులు పేర్కొంటున్నారు. ప్రకాశం, నెల్లూరు రాయలసీమ జిల్లా ఫైళ్లు అనుకున్నంత వేగంగా ఫైళ్లు కదలడం లేదని తెలుస్తోంది.

కోడ్‌ వచ్చే లోగా రెగ్యులరైజ్‌ చేయాలి

సార్వత్రిక ఎన్నికల కోడ్‌ వచ్చే లోగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్‌ చేయాలి. హెల్త్‌ , ఎడ్యుకేషన్‌ శాఖల్లోని ఉద్యోగులు యుద్ధ ప్రాతిపదికన అమలు చేసేందుకు కృషి చేయాలి. ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని భావించాల్సి వస్తుంది. వైద్య ఆరోగ్యశాఖలో డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంత మంది మినిస్టీరియల్‌ స్టాఫ్‌ జీఓలో పేర్కొన్న ఉద్యోగులను కాకుండా ఇతరులను రెగ్యులర్‌ చేయాలంటూ అక్రమాలకు తెరలేపారు. డిఅండ్‌హెచ్‌ఓ కార్యాలయాల్లో సిబ్బందిని బదిలీ చేయకుండా వ్యవస్థను ప్రక్షాళన చేయడం కుదరదు. కొందమందిని బదిలీ చేసినా వారం తిరగకముందే తిరిగి డిఎంఅండ్‌ హెచ్‌ఓ కార్యాలయాల్లో డిప్యుటేషన్‌ పేరుతో తిష్టవేస్తున్నారు. ఉద్యోగుల రెగ్యులర్‌ పేరుతో కొందరు అక్రమాలకు తెరలేపడం పట్ల వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్‌ సెక్రటరీ రెండు సార్లు పత్రికా ప్రకటనలిచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోలేదు.

ఎవి నాగేశ్వరరావు,
ఎపి స్టేట్‌ గవర్నమెంట్‌ కాంట్రాక్టు అండ్‌ ఔట్‌ సోర్సింగ్‌ ఎంప్లాయిస్‌ టీచర్స్‌ జెఎసి

మహీంద్రా రూరల్‌ హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌
కార్పొరేట్‌ ఆఫీస్‌: యూనిట్‌ నెం. 203, అమిత్‌ బిల్డింగ్‌, పిరమల్‌ అగస్త్య కార్పొరేట్‌ పార్క్‌, అగ్నిమాపక దళం స్టేషన్‌ ఎదురుగా కమని జంక్షన్‌, L.B.S. మెయిన్‌ రోడ్‌, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070
రీజనల్‌ కార్యాలయము: ఇంటి నెం.54-1/2, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్‌, వెటర్నరీ కాలనీ, గుణదల, NH-5 రోడ్డు, విజయవాడ-520008

అనుబంధం IV
సెక్యూరిటి ఇంటరెస్ట్‌ (ఎన్ఫోర్స్మెంట్‌) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్‌ మరియు రీకన్‌ స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ ఎస్సెట్స్‌ మరియు ఎన్ఫోర్స్‌ మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్టు-2002 (చట్టం 54/2002) పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్‌ హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్‌ (ఎన్ఫోర్స్‌ మెంట్‌) రూల్స్‌ 2002 యొక్క 3వ రూలు తోకూడిన సదరు చట్టం 13 (12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలైన **అనిల్‌ చంద్‌ లింగతోటి** మరియు **కమల కుమారి లింగతోటి** గార్లు **05.02.2023** నాటికి చెల్లించవలసిన మొత్తము **రూ.6,73,245 (ఆరు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** సదరు నోటిసు స్వీకరణ తేదీ నుండి అరవై దినములలోగా చెల్లించ వలసినదిగా డిమాండ్‌ నోటీసు తేదీ **03.03.2023** జారీ చేసినారు.

రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక రుణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చట్టం 14వ విభాగంతో 13వ విభాగం (4)వ ఉప విభాగం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్‌ (ఎన్ఫోర్స్‌ మెంట్‌) రూల్స్‌ 2002 యొక్క 8వ రూలు పరిధిలో అతనికి సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **11 జనవరి 2024** న **ఫిజికల్‌ స్వాధీన** పరచుకొనినారు.

రుణగ్రహీతలను ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్‌ హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ వారికి రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తములు **రూ.6,73,245 (ఆరు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

సెక్యూర్డ్‌ ఆస్తులను విడిపించుకొనుటకు, చట్టం యొక్క 13వ విభాగం (8)వ ఉప విభాగం నియమాలననుసరించి తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరణ

కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, పునాదిపాడు, గొల్లగూడెం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో R.S నెం: 400/B, డోర్‌ నెం: 2-67, అస్సెస్మెంట్‌ నెం:130, విస్తీర్ణం:136.88 చ.గజాలు లేదా 114.44 చదరపు మీటర్ల స్థలం మరియు RCC రూఫ్‌ నిర్మాణాలు మరియు RCC ధాబా హౌస్‌ల ఆస్తి యొక్క సరిహద్దులు: **ఉత్తరం:** దాసరి ప్రకాశరావు గారి ఆస్థి : 35.2 అడుగులు, **దక్షిణం:** పంచాయతీ బజార్‌: 35.2 అడుగులు, **తూర్పు:** షెడ్యూల్‌ ఆస్థి యొక్క 3 అడుగుల ఉమ్మడి రోడ్డు, దాసరి రామయ్య మరియు ఇతరులు: 35.0 అడుగులు, **పడమర:** దాసరి రామారావు గారి ఆస్థి: 35.0 అడుగులు.

లోను అగ్రిమెంట్‌ నెం : XSEMVJW00474243 మరియు ఫిన్‌ నంబర్‌: SU557754

స్థలం : విజయవాడ **సం /- అధీకృత అధికారి**
తేదీ : 11-01-2024 **M/S. మహీంద్రా రూరల్‌ హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌**

సైన్స్ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

- కేరళ సిఎం పినరయి విజయన్

తిరువనంతపురం : సైన్స్ పరిరక్షణకు పెద్దఎత్తున ప్రజా ఉద్యమం జరగాలని, పక్షపాతాలు, విద్వేషపూరిత ఆలోచనలు, మూఢనమ్మకాలు, ఆచారాలకు వ్యతిరేకంగా సరికొత్త పోరాటానికి తెరలేపాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. తిరువనంతపురంలోని లైఫ్ సైన్స్ పార్క్‌లో గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ కేరళను ఆయన ప్రారంభించారు. సైన్స్‌ను పరిరక్షించేందుకు పోరాడేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం హక్కు కల్పించిందని ముఖ్యమంత్రి తెలిపారు. నిజమైన దేశభక్తులు ఆ బాధ్యత తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 శాస్త్రీయ మేధస్సును అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గురించి మాట్లాడుతుందని, ఆ రాజ్యాంగం ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కొందరు శాస్త్రీయ మేధస్సును నాశనం చేసే అహేతుక ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఈ తరుణంలో కేరళ తన రాజ్యాంగ బాధ్యతలను చేపడుతోందని, అందుకు గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ మంచి ఉదాహరణని అన్నారు. కేరళలోని ప్రతి మూలన సైన్స్ ప్రచార వ్యవస్థలను అమలు చేయడం, వాటిని సాధారణ ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేరళ 36వ సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో లౌకిక విలువలపై దాడి జరుగుతోందన్నారు. సమాజంలో మతోన్మాదాన్ని సృష్టించేందుకు రహస్య ప్రయత్నాలు

జరుగుతున్నాయన్నారు. మతం, కులం, వర్గం, ప్రాంతం, భాష, సంస్కృతి పేరుతో మన ఐక్యతను నాశనం చేసే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. సైన్స్ స్పృహ, సైన్స్-ఆధారిత సమాజాన్ని తప్పుదారి పట్టించడం స్వార్థ ప్రయోజనాలకు, రాజకీయ ప్రయోజనాలకు కష్టమని, అందుకే సమాజంలో సైన్స్ వేళ్లూనుకోకుండా నిరోధించేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని చెప్పారు. చెడు ఆలోచనలు, ద్వేషపూరిత ఆలోచనలు, మూఢ నమ్మకాలు, చెడు పద్ధతులను వ్యాప్తి చేయడం ద్వారా ప్రజల్లో అభద్రతాభావం సృష్టించేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. అధికారంలో ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి పరిణామ సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడాడని అన్నారు. చాలా కాలం క్రితం ఇక్కడ ప్లాస్టిక్ సర్జరీ ఉండేదని, ఆవు ప్రాణవాయువు అని, ఆక్సిజన్‌ను పీల్చివేసేదని కొందరు చెప్పారని తెలిపారు. దేశ ప్రగతికి సైన్స్ కాదు మతమే మార్గమని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు.

ఈ దశలోనే మనం శాస్త్రీయ అవగాహన, హేతుబద్ధమైన ఆలోచనను పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్ర, సాంకేతిక పురోగతికి అనుగుణంగా సాంకేతికతను వివేకంతో సమీకరించి, రాష్ట్ర, దేశ అభివృద్ధికి తగిన రీతిలో వినియోగించుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ దృక్పథమని చెప్పారు. దేశాభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు సమాజంలో శాస్త్రీయ అవగాహన పెంపొందించే మహత్తర కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. అబద్ధాన్ని బహిర్గతం చేసే తార్కిక, శాస్త్రీయ వివరణను అందించడం సైన్స్‌తో సంబంధం ఉన్నవారి సామాజిక బాధ్యత అని అన్నారు.

అది మోడీ రాజకీయ కార్యక్రమం

- అయోధ్య రామమందిరంపై రాహుల్

కోహిమా : అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు 'నరేంద్ర మోడీ రాజకీయ కార్యక్రమం'గా మార్చేశాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టిన తర్వాత రాహుల్ నాగాలాండ్‌లోని చిచామాలో విలేకరులతో ముచ్చటించారు. 'బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు ఈ నెల 22న జరిగే రామ మందిర ప్రారంభోత్సవాన్ని నరేంద్ర మోడీ రాజకీయ కార్యక్రమంగా మార్చేశారు. అందుకే ఈ కార్యక్రమానికి తాను వెళ్లడం లేదని మా పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు' అని చెప్పారు. తాము అన్ని మతాలను, వాటి విశ్వాసాలను గౌరవిస్తామని తెలిపారు. అయోధ్యలో జరిగే కార్యక్రమం గురించి హిందూ మత పెద్దలు కూడా తమ అభిప్రాయాలు తెలియజేశారంటూ పరోక్షంగా శంకరాచార్యుల వ్యాఖ్యలను ప్రస్తావించారు. రాముడి కేంద్రంగా సాగాల్సిన వేడుక ప్రధాని చుట్టూ తిరగడం తమకు కష్టంగా ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానీ, భాగస్వామ్య పక్షాల వారు కూడా అయోధ్య కార్యక్రమానికి హాజరవ్వాలని అనుకుంటే వెళ్లవచ్చునని చెప్పారు. 'ఆయన మతాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటారు. మతంతో సంబంధాలు కొనసాగించాలని కోరుకునే వారు దాని నుంచి ప్రయోజనం పొందాలని భావిస్తారు. దానిపై నాకేమీ ఆసక్తి లేదు. నేను మత సిద్ధాంతాల ఆధారంగా జీవించేందుకు ప్రయత్నిస్తాను. నేను ప్రజలతో మంచిగా ప్రవర్తిస్తాను. వారిని గౌరవిస్తాను. ఎవరైనా నాకు ఏమైనా చెప్పాలని అనుకుంటే అహంకారం ప్రదర్శించను. వారు చెప్పేది వింటాను. విద్వేషాలు వ్యాపింపజేయను. నాకు సంబంధించినంత వరకూ ఇదే హిందూ మతం. నేను జీవితంలో దీనిని అనుసరిస్తాను. నేను దానిని నా శరీరంపై కప్పుకోవాల్సిన అవసరం లేదు. దానిపై నమ్మకం లేని వారే మతాన్ని ఒంటిపై పులుముకుంటారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమి సన్నద్ధంగా ఉన్నదని తెలిపారు. తన యాత్ర సైద్ధాంతికమైనదని, దేశంలో చోటుచేసుకుంటున్న అసమానతలు సహా అనేక సమస్యలను ముందుకు తెస్తుందని, దేశానికి ప్రత్యామ్నాయ కోణాన్ని అందిస్తుందని తెలిపారు.

రాజ్యాంగ హక్కుల్లో అతిగా చొరబడుతోంది

- ప్రసార సేవల బిల్లుపై ఎడిటర్స్ గిల్డ్

న్యూఢిల్లీ : ప్రభుత్వం ప్రచురించిన ప్రసార సేవల (నియంత్రణ) ముసాయిదా బిల్లుపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ బిల్లు అస్పష్టంగా ఉన్నదని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్లో అతిగా చొరబడుతోందని విమర్శించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ స్ఫూర్తికి ఈ బిల్లు వ్యతిరేకంగా ఉన్నదని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు రాసిన లేఖలో ఎడిటర్స్ గిల్డ్ పేర్కొంది. ప్రసార సలహా మండలి ఏర్పాటు ద్వారా మీడియాపై సెన్సార్‌షిప్ విధించేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొంది. ప్రచురించే లేదా ప్రసారం చేసే వార్తలపై స్వీయ నియంత్రణ కోసం ఏర్పాటు చేసే కమిటీలపై ప్రభుత్వానికే పూర్తి నియంత్రణ ఉంటుందని తెలిపింది. 'అస్పష్టత పేరుతో కార్యక్రమ ప్రసారాలను నియంత్రించడం, నిషేధించడం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడవచ్చు. ప్రభుత్వానికి విశేషాధికారాలు కట్టబెడితే సమస్యలు ఏర్పడతాయి. ఫలితంగా మీడియా సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన వారిలో అనిశ్చితి నెలకొంటుంది' అని పేర్కొంది.

ఇజ్రాయిల్ ఊచకోతపై బైడెన్ వైఖరిని నిరసిస్తూ వాషింగ్టన్‌లో

4లక్షల మందితో భారీ ర్యాలీ

వాషింగ్టన్: పాలస్తీనాకు సంఘీ భావంగా బైడెన్ గుమ్మానికి అతి చేరువలో నాలుగు లక్షల మంది గత వారం చివరిలో మార్చ్ నిర్వహించారు. ఫ్రీడమ్ ప్లాజా ఇందుకు వేదికగా నిలిచింది. య ఎమెన్, దక్షిణాఫ్రికా, ప్యూర్టోరికా జెండాలు పట్టుకుని సంఘీభావ ఉద్యమ కార్యకర్తలు వాషింగ్టన్‌లోని అధ్యక్ష భవనం మీదుగా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శ,నకు ప్రజలను పెద్దయెత్తున సమీకరించడంలో పాలస్తీనాకు సంబంధించిన అమెరికన్ ముస్లిం టాస్క్ ఫోర్స్, అమెరికన్ ఇస్లామిక్ సంబంధాల మండలి, ఉత్తర అమెరికా ఇస్లామిక్ సర్కిల్, ముస్లిం అమెరికన్ సొసైటీ, ముస్లిం స్టూడెంట్స్ అసోసియేషన్, నేషనల్ ముస్లిం లీగ్ ఫండ్ ఆఫ్ అమెరికా, ముస్లిం ఉమ్మాహ్ ఆఫ్ నార్త్ అమెరికా, యంగ్ ముస్లిమ్స్, ఆన్సర్ కొయిలేషన్ ప్రధాన భూమిక వహించాయి. గాజాలో ఇజ్రాయిల్ ఊచకోతను బైడెన్ వెనకేసుకురావడాన్ని ప్రదర్శకులు తీవ్రంగా నిరసించారు.అధ్యక్ష భవన పరిసరాల్లో బైడెన్ విధానాలకు వ్యతిరేకంగా వారు బిగ్గరగా నినదించారు. యెమెన్‌పై అమెరికా, బ్రిటన్ బాంబు దాడులకు వ్యతిరేకంగా వారు గళమెత్తారు. ఇజ్రాయిల్ ఊచకోతకు వ్యతిరేకంగా యెమెన్ ఇజ్రాయిలీ నౌకలను అడ్డుకుందని, దీనినే నేరం, ఘోరం అన్నట్టుగా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు యాగీ చేస్తున్నాయని అన్నారు.

నెత్తురోడుతున్న చిన్నారుల బొమ్మలను వారు అధ్యక్ష భవనం గేటు వద్ద ప్రదర్శించారు. ఇజ్రాయిల్ ఊచకోతలో ఇప్పటివరకు 10 వేల మంది పిల్లలు చనిపోయారు. గాజాలో ఇజ్రాయిల్ రాక్షసత్వానికి వంద రోజులు అయిన సందర్భంగా దక్షిణాఫ్రికా, జపాన్, టర్కీ, బ్రిటన్, దక్షిణ కొరియా, ఇండొనేషియా, ఐర్లండ్, న్యూజిలాండ్, ఐవరీ కోస్ట్,

గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతకు నిరసనగా, తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో ఇటీవల నిర్వహించిన భారీ ర్యాలీ

స్వీడెన్, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియా, ఫిన్లాండ్ తదితర దేశాల్లోని ప్రధాన నగరాలు, పట్టణాల్లోను, అమెరికా అంతటా పాలస్తీనా సంఘీభావ ర్యాలీలు జరిగాయి. 2004 ఎన్నికల సంవత్సరం కావడంతో అమెరికాలో పోటెత్తుతున్న ఈ నిరసన ప్రదర్శనలు బైడెన్ పుట్టి ముంచేలా ఉన్నాయని అమెరికన్ ప్రధాన మీడియా ఆందోళన చెందుతోంది. అమెరికన్ల సమస్యలపై దృష్టి పెట్టడానికి బదులు, పన్నుల రూపంలో చెల్లించే మా డబ్బును విద్వేషాలు, యుద్ధాలు, ఇతర నేరపూరిత చర్యలు సూటిగా చెప్పాలంటే ఇటువంటి ఊచకోతలకు ప్రభుత్వం వెచ్చిస్తోన్నదని చికాగో నుండి వచ్చిన ప్రదర్శకుడు మహ్మద్ షబ్రి పేర్కొన్నారు. బైడెన్ పాపులారిటి గణనీయంగా పడిపోవడంతో వచ్చే ఎన్నికల్లో మూడవ పార్టీ అభ్యర్థి ప్రాముఖ్యత పెరిగింది. పాలస్తీనియన్లపై ఊచకోతను సమర్థించే ఏ అభ్యర్థికి ఓటెయ్యరాదని సోషలిజం, లిబరేషన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డీ లా క్రజ్ పేర్కొన్నారు.

కాల్పుల విరమణకై ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలి

- అలీన దేశాలకు పాలస్తీనా రాయబారి విజ్ఞప్తి

కంపాలా : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ అమలు చేసేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలంటూ ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా రాయబారి రియాద్ హెచ్.మన్సూర్ అలీనోద్యమ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఈ వారమంతా జరగనున్న అలీన దేశాల సదస్సులో సోమవారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ, భద్రతామండలి తీర్మానాలు చేసినప్పటికీ ఇజ్రాయిల్ పట్టించుకోవడం లేదు. కంపాలాలో సమావేశమైన 120మంది సభ్యులనుద్దేశించి మన్సూర్ మాట్లాడుతూ, పాలస్తీనియన్లు ఇప్పటికీ ఇజ్రాయిల్ వలస పాలనలోనే వున్నారని అన్నారు. 'మా ప్రజలపై ముఖ్యంగా గాజాలోని ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను మనం చూస్తున్నాం.' అని అన్నారు. ఇజ్రాయిల్‌ను విచారించాలంటూ అంతర్జాతీయ న్యాయ స్థానంలో కేసు వేసిన దక్షిణాఫ్రికాకు పాలస్తీనియన్లందరూ రుణపడి వుంటారని అన్నారు. "మీరందరూ మీ దేశాల స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నారు. ఈ వలస పాలనను కూడా మీరు అంతమొందించాలి." అని ఆయన కోరారు. వారం పొడవునా సాగే ఈ చర్చల క్రమానికి అంతిమంగా చివరి రోజున జరిగే సమావేశానికి 30 దేశాల అధినేతలు వస్తారని భావిస్తున్నారు.

ఇరాక్, సిరియాలో లక్ష్యాలపై ఇరాన్ దాడులు

- నలుగురు మృతి

ఇర్బిల్ (ఇరాక్) : ఇరాక్, సిరియాలోని లక్ష్యాలపై ఇరాన్ దాడులు జరిపింది. ఇరాన్ వ్యతిరేక తీవ్రవాద గ్రూపుల సమావేశంపై గూఢచారి కార్యాలయంపై దాడులు చేపట్టినట్లు ఇరాన్ సోమవారం పొద్దు పోయిన తర్వాత తెలిపింది. ఇరాక్‌లోని కుర్దిష్ ప్రాంతానికి చెందిన ఇర్బిల్‌పై పలు క్షిపణులతో దాడులు జరిపినట్లు తెలిపింది. అమెరికా కాన్సులేట్‌కు సమీపంలో జరిగిన ఈ దాడిలో దాదాపు పది క్షిపణులు పడ్డాయని ఇరాకీ మిలీషియాకు చెందిన అధికారి ఒకరు చెప్పారు. ఈ దాడుల్లో నలుగురు పౌరులు మరణించగా, ఆరుగురు గాయపడ్డారని కుర్దిష్ ప్రాంతీయ ప్రభుత్వ సెక్యూరిటీ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది. రియల్ ఎస్టేట్, సెక్యూరిటీ సర్వీసెస్‌లతో సహా పలు స్థానిక వ్యాపారాల్లో పేరొందిన పీష్‌రా దిజాయి ఆయన కుటుంబ సభ్యులు ఈ దాడుల్లో మరణించారు. ఇరాక్ మాజీ ఎంపి మాషన్‌అల్ జబౌరి ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మాజీ ఎంపి నివాసానికి పక్కనే గల దిజాయి ప్యాలెస్‌పై క్షిపణులు పడ్డాయని ఆయన తెలిపారు. ఆ వెంటనే, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ నుండి ఒక ప్రకటన వెలువడింది. సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలతో సహా తీవ్రవాద కార్యకలాపాలపై దాడి చేసినట్లు తెలిపింది. అనేక బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించి ఆ లక్ష్యాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇరాక్‌లోని కుర్దిష్ ప్రాంతంలో ఇజ్రాయిల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొసాద్ హెడ్ క్వార్టర్స్‌పై కూడా దాడి చేసినట్లు మరో ప్రకటన వెలువడింది. కాగా ఒక్కసారిగా ఈ దాడులతో ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లాయి. గాజాపై కొనసాగుతున్న దాడులతో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రికత్తలకు తాజాగా ఈ దాడులు మరింత ఆజ్యం పోశాయి. ఈ నెల ప్రారంభంలో ఇరాన్ జనరల్ సంస్మరణార్ధం జరిగిన కార్యక్రమంలో రెండు ఆత్మాహుతి దాడులకు పాల్పడింది తామేనని ఇస్లామిక్ స్టేట్ తీవ్రవాద గ్రూపు ప్రకటించింది. ఆ దాడిలో 84మంది చనిపోయారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. ఆ నేపథ్యంలో ఇరాన్ ఈ దాడులకు పాల్పడిందని భావిస్తున్నారు.

పోటీ నుంచి వైదొలగుతున్నా

- ఇండియన్ అమెరికన్ వివేక్ రామస్వామి

వాషింగ్టన్ : 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీ నుండి వైదొలగుతున్నట్లు ఇండియన్ అమెరికన్, ప్రముఖ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి ప్రకటించారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే తన మద్దతు వుంటుందని స్పష్టం చేశారు. ఐయోవా ప్రైమరీ ఎన్నికల్లో నిరాశాజనకమైన రీతిలో నాల్గవ స్థానంలో నిలబడిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ పోటీలో ఇక ముందుకు వెళ్లే అవకాశం లేదని భావించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రామస్వామి తెలిపారు. అయోవా ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించగా, ఫ్లోరిడా గవర్నర్ డిసాంటిస్ రెండో స్థానంలో, నిక్కీ హేలీ మూడో స్థానంలో నిలిచారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా తన ప్రత్యర్థులపై తీవ్రంగా విమర్శలు చేసిన రామస్వామి ట్రంప్‌ను మాత్రం ప్రశంసల్లో ముంచెత్తారు. ట్రంప్‌కు 51శాతం ఓట్లు రాగా, రామస్వామికి కేవలం 7.7శాతం మాత్రమే ఓట్లు వచ్చాయి.

సస్పెండ్ చేసిన అధికారులను తిరిగి నియమించండి

- అమిత్ షాకు మణిపూర్ గిరిజన ఎమ్మెల్యేల లేఖ

ఇంఫాల్ : పాఠశాలలకు సాయం చేశారన్న ఆరోపణపై సస్పెండ్ చేసిన ముగ్గురు అధికారులను తిరిగి నియమించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని మణిపూర్‌కు చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరారు. ఈ మేరకు వారు ఆయనకు ఓ లేఖ రాశారు. చురాచాంద్‌పూర్, కాంగ్‌పోక్పీ జిల్లాలలోని 26 పాఠశాలలకు సిబిఎస్‌ఇ అఫిలియేషన్ రావడంలో సాయం చేశారన్న కారణంతో ఈ ముగ్గురు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలు సహా మొత్తం పది మంది శాసనసభ్యులు అమిత్‌కు లేఖ రాశారు. మణిపూర్ విద్యా శాఖలో పనిచేస్తున్న కుకీ-జోమీ తెగకు చెందిన అధికారులను సస్పెండ్ చేశారని తెలిసిందని వారు ఆ లేఖలో తెలియజేశారు. మణిపూర్‌లో హింసాకాండ తలెత్తడంతో ఆయా పాఠశాలలు సిబిఎస్‌ఇ గుర్తింపు పొందేందుకు వీలుగా అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేశారని వివరించారు. ఈ పాఠశాలలకు సాధ్యమైనంత త్వరగా సిబిఎస్‌ఇ గుర్తింపును పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ వ్యవహారంపై వ్యాఖ్యానించేందుకు రాష్ట్ర విద్యా మంత్రి బసంత్ కుమార్ అందుబాటులో లేరు. కాగా పాఠశాలలకు సర్టిఫికెట్లు జారీ చేసిన ఉదంతంపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. అర్హత కలిగిన అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడంతో పాఠశాలల గుర్తింపును సిబిఎస్‌ఇ ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని కూడా గిరిజన ఎమ్మెల్యేలు తమ లేఖలో ప్రస్తావించారు.

ఇజ్రాయిల్‌కు భారత కార్మికులను పంపొద్దు !

- భారత ప్రభుత్వ చర్యలకు సిఐటియు నిరసన

న్యూఢిల్లీ : పాలస్తీనాపై అత్యంత దారుణమైన రీతిలో మారణహోమాన్ని సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నిర్మాణ కార్మికులను పంపేందుకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను సిఐటియు తీవ్రంగా నిరసించింది. ఈ విషయంలో వెనక్కి తగ్గి, ఇజ్రాయిల్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయంలో కేంద్రం, కొన్ని రాష్ట్రాలు పన్నుతున్న వలలో పడవద్దని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది. ఘర్షణలు, యుద్ధంతో అతలాకుతలమవుతున్న దేశం ఇజ్రాయిల్ అని, ఒకపక్క గాజాపై ఊచకోతకు పాల్పడుతూనే మరోపక్క ఇజ్రాయిల్‌లో పనిచేస్తున్న వేలాదిమంది పాలస్తీనియన్లను ఉద్యోగాల నుండి తొలగించి, వారిని నిరుద్యోగులుగా మార్చిందని సిఐటియు విమర్శించింది. గాజాపై యుద్ధం జరుగుతున్న సమయంలో ఈ ఒప్పందం కూడా అమల్లోకి వచ్చిందని, ఆనాడే సిఐటియు, దాని అనుబంధ సంస్థ సిడబ్ల్యుఎఫ్ఐ ఖండించాయని గుర్తు చేసింది. ఇలాంటి ఒప్పందాలు, చర్యలు తీసుకోవడం ద్వారా వేలాదిమంది నిరుద్యోగ భారతీయులను మరణ కుహరంలోకి పంపడమే అవుతుందని సిఐటియు స్పష్టం చేసింది. ఇలా వారికి అవసరమైన కార్మికులను పంపిస్తే, అమానుషమైన రీతిలో యూదు మారణ హోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు బాసటగా నిలబడే చర్య అవుతుందని, వేలాదిమంది భారతీయుల ప్రాణాలను పణంగా పెట్టినట్లవుతుందని విమర్శించింది. తక్షణమే ఈ అమానుష చర్యకు ప్రభుత్వం స్వస్తి చెప్పాలని కోరింది.

తమ్మినేనికి తీవ్ర అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

నుంచి నీటిని తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అసాధారణంగా ఉన్న హృదయ స్పందనను సరిచేసేందుకు చికిత్స జరుగుతోంది. డాక్టర్ సోమరాజు, డాక్టర్ డీఎన్ కుమార్‌ల పర్యవేక్షణలో క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన నిపుణులు, కార్డియాలజిస్టులు, ఎలక్ట్రోఫిజియాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు, పల్మనాలజిస్టులతో కూడిన వైద్య బృందం చికిత్స అందిస్తోంది.' అని ఎఐజి ఆస్పత్రి పేర్కొంది.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులతో పాటు పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితులను సమీక్షిస్తున్నారు. మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు కూడా ఆస్పతిలో తమ్మినేనిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ ఆస్పత్రికి రావొద్దని, అధైర్యపడొద్దని పార్టీ నేతలు ఒక ప్రకటనలో కోరారు.

సిజెఐ ముందుకు బాబు కేసు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉందని బోస్ స్పష్టం చేశారు. తగిన నివేదిక కోసం సిజెఐకి నివేదించామని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సెక్షన్ 17(ఏ) వర్తిస్తుంది. ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. "ముందస్తు అనుమతి లేనప్పుడు తీసుకున్న చర్యలు చట్ట విరుద్ధం. ఈ పరిస్థితుల్లో చంద్రబాబును అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)సి, డి, 13(2) ప్రకారం విచారణ చేయడం తగదు. అయితే రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయడం కుదరదు. ముందస్తు అనుమతి లేనంత మాత్రాన రిమాండ్ చెల్లుబాటు కాదనలేం. ఈ పరిస్థితుల్లో పిటిషన్‌ను డిస్పోస్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

ఎఫ్‌డిఐల తిరోగమనం

- గతేడాది భారీగా పతనం
- భారత్‌పై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని.. భారత జిడిపి వృద్ధి మెరుగ్గా ఉందని బిజెపి ప్రభుత్వ వర్గాలు చేస్తోన్న ప్రచారానికి.. వాస్తవ గణాంకాలు భిన్నంగా ఉన్నాయి. ఇందుకు గతేడాది వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఎఫ్‌డిఐ) పతనమే నిదర్శనం. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్‌లోకి కేవలం 13 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డిఐలు వచ్చాయని హెచ్‌ఎస్‌బిసి హోల్డింగ్స్ వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఇంతక్రికతం ఏడాది ఇదే కాలంలో 38 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. 2021 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 44 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. దీంతో ఏడాదికేడాదితో పోల్చితే భారత్‌లోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుందని స్పష్టమవుతోంది. గతేడాది వచ్చిన ఎఫ్‌డిఐ ప్రకటనల్లో అమెరికన్ సంస్థల సెమీకండక్టర్ ప్లాంట్ల నుండి గల్ఫ్ దేశాల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వరకు ప్రాజెక్టులు ఉన్నాయి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 4.8 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డిఐలు మాత్రమే వచ్చాయి. ఇంతక్రితం ఏడాది ఇదే హెచ్1లో ఏకంగా 19.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదయ్యాయి. ఓ వైపు భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని ప్రభుత్వ గణంకాలు చెబుతుంటే.. మరోవైపు ఎఫ్‌డిఐల్లో తిరోగమనం గందరగోళంగా ఉందని హెచ్‌ఎస్‌బిసి తెలిపింది. 2024 మార్చితో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 7.3 శాతం పెరగొచ్చని ప్రభుత్వ అంచనాలు ఉండగా.. విదేశీ పెట్టుబడుల్లో పతనం చోటుచేసుకోవడం గమనార్హం. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసంపై అనుమానాలను రేకెత్తిస్తోంది. భారతీయ టెక్ స్టార్టప్‌లలో పెట్టుబడులు పడిపోవడాన్ని హెచ్‌ఎస్‌బిసి బ్యాంక్ ఆర్థికవేత్తలు గురువారం ఓ నివేదికలో గుర్తు చేశారు. ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్. నిర్మాణ రంగాల్లోనూ పెట్టుబడులు పడిపోవడం గమనార్హం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు. విద్యుత్ వాహనాలు తదితర రంగాల్లో కొంత పెట్టుబడులకు విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల భారతదేశంలోకి ఎఫ్‌డిఐల తగ్గుదలను గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంగీకరించారు. 2023 డిసెంబర్‌లో కేవలం 2.25 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు వచ్చాయని ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 4.12 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. వైబ్రెంట్ గుజరాత్ సమావేశంలోనూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయంలో భారత్ ఎఫ్‌డిఐల ఆకర్షణలో దూసుకుపోతుందన్నారు. దీనికి భిన్నంగా గణాంకాలు నమోదు కావడం గమనార్హం.

ఆర్థిక వ్యవస్థను మోడీ ప్రభుత్వం నాశనం చేసింది : సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : భారతదేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని, పెట్టుబడులు పెట్టేందుకు భారతదేశం వైపు యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోందంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న ప్రచారంలోని డొల్లతనం బట్టబయలైందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది సెప్టెంబరు నాటికి దేశంలోని విదేశీ పెట్టుబడులు గణనీయంగా పడిపోయాయని, 3800కోట్ల డాలర్ల నుండి 1300కోట్ల డాలర్లకు పెట్టుబడులు క్షీణించాయని ఏచూరి పేర్కొన్నారు. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు.

న్యాయమూర్తులందరూ సమానమేనా?

- కొన్ని కేసులు ఒక జడ్జి ముందుకే ఎందుకు వెళుతున్నాయి?
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకుర్ సూటి ప్రశ్న

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు రిజిస్ట్రీ చేపడుతున్న కేసుల లిస్టింగ్, బదిలీలపై అనేకమంది న్యాయ నిపుణులు, పౌరులు ప్రశ్నలు లేవనెత్తుతున్న విషయం తెలిసిందే. తాజాగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకుర్ వారితో గొంతు కలిపారు. న్యాయమూర్తులందరూ సమానమే అయినప్పుడు కొన్ని కేసులను ఒకే న్యాయమూర్తి వద్దకు ఎందుకు పంపుతున్నారని ఆయన ప్రశ్నించారు. భోపాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సుప్రీంకోర్టుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు.

సుప్రీంకోర్టు రోస్టర్ విధానం పైన అడిగిన ప్రశ్నలకు జస్టిస్ లోకుర్ బదులిస్తూ కొన్ని సున్నితమైన కేసులు ఒకే న్యాయమూర్తి లేదా కొందరు న్యాయమూర్తుల వద్దకే వెళుతున్నాయని, అందుకు కొన్ని కారణాలు ఉన్నాయని చెప్పారు. న్యాయమూర్తులందరూ సమానమే అయినప్పుడు ఇలా ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. రోస్టర్ పద్ధతిపై చెలరేగిన వివాదం గురించి 2018లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన నలుగురు న్యాయమూర్తులలో జస్టిస్ లోకుర్ ఒకరు. కొన్ని కేసులను ఒకే న్యాయమూర్తి వద్దకు పంపడం సమస్యలకు దారితీస్తోందని, దురదృష్టవశాత్తూ ఆ విధానం ఇంకా కొనసాగుతోందని ఆయన చెప్పారు. రోస్టర్ అధిపతి అయిన ప్రధాన న్యాయమూర్తి ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

రోస్టర్ విధానంపై లోతుర్ ఒక్కరే గొంతు విప్పడం లేదు. గత సంవత్సరం డిసెంబరులో సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కేసులను ఎలా లిస్ట్ చేస్తున్నారని అందులో ప్రశ్నించారు. దవే తన లేఖలో అనేక రాజ్యాంగ నిబంధనలను, నియమాలను ప్రస్తావించారు. మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన రాజ్యాంగం పనితీరు వంటి సున్నితమైన అంశాలలో నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారని విమర్శించారు. 'మొదటి కోరం అందుబాటులో ఉన్నప్పటికీ రెండో కోరం నేతృత్వంలోని బెంచ్‌లకు కేసులు లిస్ట్ చేస్తున్నారు. 2, 4, 6, 7 నెంబరు కోర్టుల ముందు లిస్ట్ అయిన కేసులను వేరే బెంచ్‌లకు బదలాయించడం నిబంధనలకు విరుద్ధమే. ఈ విషయంలో నియమ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. అయితే మొదటి కోరం సీనియారిటీని విస్మరిస్తున్నారు' అని ఆ లేఖలో దవే ఎత్తిచూపారు.

మరో సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కూడా సుప్రీం రిజిస్ట్రీకి లేఖ రాస్తూ జస్టిస్ బేలా ఎం త్రివేదీకి పక్షపాతంతో కేసులు కేటాయించిన వైనాన్ని ప్రస్తావించారు. నాలుగు నెలల కాలంలో రాజకీయంగా సున్నితమైన ఎనిమిది కేసులను ఒకే న్యాయమూర్తికి పంపారని గుర్తు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన కేసులు జస్టిస్ త్రివేది ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు.

ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్

(మొదటి పేజీ తరువాయి)

పి. కృష్ణప్రసాద్, రాజారామ్ సింగ్, సునీలం, బల్బీర్ సింగ్ రాజేవాల్ తదితరులు మాట్లాడారు.

12 డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం

1. పంటల సేకరణ హామీతో అన్ని పంటలకు సి2 ప్లస్ 50 శాతంతో కనీస మద్దతు ధర ఇవ్వాలి. 2. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాని తొలగించి, లఖింపూర్ ఖేరీలో రైతులను ఊచకోత కోసినందుకు ఆయనపై కేసు నమోదు చేయాలి. 3. చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు సమగ్ర రుణమాఫీ. రుణభారం నుండి విముక్తి చేయాలి. 4. ప్రభుత్వ రంగంలో సమగ్ర పంటల బీమా, కార్మికులకు నెలకు రూ. రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. 5. ఉపాధి హామీ ప్రాథమిక హక్కు. 6. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి. 7. ఉద్యోగాల్లో కాంట్రాక్టీకరణ ఆపాలి. 8. ఫిక్స్‌డ్ టెర్మ్ ఉపాధిని రద్దు చేయాలి. 9. ప్రతి వ్యక్తికి సంవత్సరానికి 200 రోజుల పని, రూ.600 రోజువారీ వేతనంతో ఉపాధి హామీని బలోపేతం చేయాలి. 10. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. 11. సంఘటిత, అసంఘటిత ఆర్థిక వ్యవస్థలో అందరికీ పెన్షన్, సామాజిక భద్రత కల్పించాలి. 12. ఎల్ఎఆర్ఆర్ చట్టం -2013 (భూసేకరణ, పరిహారం, పునరావాస చట్టం, 2013లో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు, 2013)ని అమలు చేయాలి.

పంజాబ్‌లో 32 సంఘాల వేదికగా ఎస్‌కెఎం

బికెయు (రాజేవాల్) నేత బల్బీర్ సింగ్ రాజేవాల్ సంయుక్త కిసాన్ మోర్చాతో తిరిగి కలిశారు. రాజేవాల్ ప్రిసీడియంలో సభ్యునిగా ఉండి ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. బికెయు (రాజేవాల్)తో పాటు నాలుగు రైతు సంఘాలు కూడా ఎస్‌కెఎంతో తిరిగి కలిశాయి. బికెయు (ఉగ్రహన్) ఎస్‌కెఎం పంజాబ్‌తో సమన్వయంతో పని చేస్తోంది. పంజాబ్‌లోని ఎస్‌కెఎం ఇప్పుడు 32 సంఘాల వేదికగా బలోపేతమైంది.

మీ కోసం

నెయ్యి త్వరగా పేరుకుపోకుండా ఉండాలంటే మీగడ కట్టేటప్పుడు కొద్దిగా నీళ్లు చల్లాలి.

జీవన సౌరభం

మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా, చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించు.

తాబేలు-కుందేలు మధ్య మళ్లీ పోటీ

అది ఒక చిట్టడవి. అక్కడ అనేక రకాల పక్షులు, అంజి అనే కోతి, కుందేళ్లు, తాబేళ్లు ఉంటున్నాయి. అయితే చాలా కాలంగా కుందేళ్లకు, తాబేళ్లకు మాటల్లేవు. ఎప్పుడో తాతల కాలంలో కుందేలు–తాబేలు మధ్య జరిగిన పోటీలో తాబేలు గెలవడం అవి జీర్ణించుకోలేకపోతున్నాయి. ఒకసారి అంజి దగ్గరికి చిట్టి అనే కుందేలు వెళ్లింది. 'మామా! నేను తాబేలుతో పోటీ పడాలనుకుంటున్నాను. న్యాయ నిర్ణేతగా నువ్వే ఉండాలి. తాబేళ్లను కూడా ఒప్పించు' అని అంది. అంజి తాబేళ్లతో విషయం చెప్పింది. రాణి అనే తాబేలు, కుందేలుతో పోటీకి సిద్ధమైంది. పోటీ మొదలైంది. 'ఈ రావి చెట్టు నుండి దూరంగా ఉండే మర్రి చెట్టు వరకు వెళ్లి తిరిగి ఇక్కడకి రావాలి. అక్కడ మర్రి చెట్టు వద్ద చిలుక, పావురం మిమ్మల్ని గమనిస్తాయి' అని చిట్టి, రాణిలకి అంజి చెప్పింది.

రాణి మెల్లగా నడక ప్రారంభించింది. చిట్టి ముందుకు పరుగు తీసి పొదల మాటుకు చేరుకుంది. అక్కడ దానికి మత్తు ఆకుల చెట్టు కనిపించింది. ముత్తాత కాలంలో జరిగినట్లుగా ఈసారి జరగకూడదనుకుని ఒక ఆకును జాగ్రత్తగా తుంచి దగ్గరపెట్టుకుంది.

దారిలో నడుస్తూ రాణి కోసం ఎదురుచూస్తూ ఉంది. 'రాణి దగ్గరకు రాగానే ఈ ఆకు వాసన చూపిస్తా. వెంటనే అది మత్తులోకి జారుకుంటుంది. అప్పుడు నేనే పరుగుపందెంలో గెలుస్తాను' అనుకుంటూ 'అసలు ఈ ఆకు వాసన వస్తుందా లేదా' అని వాసన చూసింది. 'అబ్బో బాగానే వాసన వస్తుంది' అనుకుంటూనే నిద్రలోకి జారిపోయింది. ఈలోపు రాణి మర్రి చెట్టు వద్దకు చేరుకుంది. అక్కడే ఉన్న చిలుక, పావురం 'నువ్వే ముందుగా వచ్చావు రాణి' అన్నాయి.

రాణి తిరుగుప్రయాణంలో చిట్టి కోసం వెతికింది. దారిలో పొద పక్కన మత్తుగా నిద్రపోతున్న చిట్టి కనిపించింది. దాని దగ్గరకు వెళ్లి గట్టిగా నిద్రలేపింది. 'ఏంటి నువ్వు ఇలా పడుకున్నావు. నీ ఆరోగ్యం బాగానే ఉందా' అని కంగారుపడుతూ అడిగింది. 'నేను మర్రి చెట్టు వద్దకు వెళ్లి వస్తున్నాను. నువ్వు ఇంకా రాలేదని చెప్పారు. లే త్వరగా మర్రి చెట్టు వద్దకు వెళ్లు' అని చిట్టిని తొందరపెట్టింది. రాణి మంచితనం అర్థమై చిట్టి సిగ్గుతో తలవొంచుకుంది. స్వార్థం లేని రాణి మనసు తన వాళ్లందరూ తెలుసుకునేలా చేయాలని మర్రిచెట్టు వైపు కాకుండా రావి చెట్టు వైపు పరుగు ప్రారంభించింది.

చిట్టి అక్కడికి రాగానే కుందేళ్లన్నీ ఎంతో సంబరపడ్డాయి. 'నువ్వు గెలిచావు చిట్టి!' తాతా ముత్తాతల వల్ల కానిది నువ్వు సాధించావు' అంటూ పొగడ్తలతో ముంచెత్తాయి. అంజి కూడా చిట్టిని అభినందించింది. 'ముందు రాణిని రానీయండి, ఆ తరువాత విజేత ఎవరో ప్రకటించండి' అంది చిట్టి చాలా నింపాదిగా. కాసేపటికి రాణి వచ్చింది. రాణి రావడంతోనే చిట్టి, రాణి దగ్గరకు వెళ్లి 'ఈ పోటీలో గెలిచింది నేను కాదు. రాణి. నేను స్వార్థంతో ఆలోచించాను. మత్తు వాసన ఆకు చూపించి రాణిని మత్తులోకి పంపాలనుకున్నాను. కానీ ఆ వాసన చూసి నేను పడిపోయాను. నన్ను దాటుకుని వచ్చేస్తే రాణినే మొదట వచ్చేది. కానీ అలా చేయక, నన్ను నిద్ర లేపింది. నాకు ఏమైందోనని కంగారు పడింది. స్వార్థం లేని దాని మనసుకు అపరాధభావంతో కుంగిపోయాను. పోటీ ఆరోగ్యకరంగా ఉండాలని రాణి నిరూపించింది. ఇంకెప్పుడూ తాబేళ్లతో నేను అనుచితంగా ప్రవర్తించను' అని జరిగిందంతా చెప్పింది. ఆ రోజు నుంచి కుందేళ్లు, తాబేళ్లు కలిసిమెలిసి జీవిస్తున్నాయి.

- యు.విజయశేఖర రెడ్డి,
99597 36475.

నేను గీసిన బొమ్మ

ఎం.అరుణకిరణ్,
10వ తరగతి,
ఎన్ఇఎం స్కూల్, ఎడ్లపాడు, పల్నాడు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కుక్కలు ఎందుకు వెంబడిస్తున్నాయి?

మనిషికి మచ్చిక అయిన నాటి నుంచి కుక్కలు మానవ సమాజంలో ఒక భాగంగా మారిపోయాయి. పెంపుడు జంతువులుగా ఉన్నవి ఇళ్లల్లో ఉంటాయి. ఎవరి పర్యవేక్షణా లేని కుక్కలు వీధుల్లోనే తిరుగుతూ, దొరికిన ఆహారం తింటాయి. వాటికి దగ్గరగా అపరిచితులు కనిపిస్తే అరుస్తూ వెంట బడతాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత భీకరంగా మారతాయి. దీంతో, పట్టణాల్లో, నగరాల్లో ఈ కుక్కల బెడద పెద్ద తలనొప్పిగా తయారవుతోంది. ఈమధ్య కుక్కల దాడికి గురవుతున్న చిన్నారుల వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. అసలు కుక్కలు ఎందుకు ఎగబడుతున్నాయి? రాబిస్ సోకిన కుక్కలే వెంటబడతాయా? స్కూటర్లు, కార్ల వెంట ఎందుకు పడతాయి? వంటి ఎన్నో ప్రశ్నలు మన మెదళ్లను తొలిచేస్తుంటాయి. ఇలాంటి సందేహాలకు విజయనగరం జిల్లా గరివిడి వెటర్నరీ సైన్స్ కాలేజీ అసోసియేషన్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను (ఎంవిఎస్‌సి, పిహెచ్‌డి) సమాధానాలు ఇచ్చారు.

పల్లెటూళ్లో కంటే పట్టణాల్లో కుక్కలు కరిచిన వైనాలు ఎన్నో వెలుగుచూస్తున్నాయి. తేడా ఏంటి?

సాధారణంగా నగర వీధుల్లో కుక్కలు ఎక్కువగా తిరుగుతుంటాయి. చెత్తకుండీలు, వీధి కూడళ్లు వాటి ఆవాసాలు. గుంపులు గుంపులుగా ఉంటుంటాయి. రోజుల తరబడి వాటికి సరైన ఆహారం దొరకదు. తీవ్ర ఆకలితో అలమటిస్తూ చాలా నిరుత్సాహంగా ఉంటాయి. అసహనంతో ఒత్తిడికి గురవుతాయి. ఆ సమయంలో ఎవరైనా వాటి కంటబడితే వారిపై విరుచుకుపడతాయి. ఇలాంటప్పుడే అవి కరిచే ప్రమాదముంటుంది. స్కూటర్లు, కార్ల వెంట పడడానికి కూడా ఇదే కారణం.

ర్యాబిస్ వ్యాధి సోకిన కుక్కలే కరుస్తాయా? మిగిలినవి కరిచినా ప్రమాదం లేదా?

అలా అనుకోవడానికి వీలు లేదు. అసలు వ్యాధితో సంబంధం లేదు. వ్యాధి సోకినప్పుడు దాని మానసిక స్థితి ఎలా ఉంటుందో, ఆకలి, దాహంగా ఉన్నప్పుడు కూడా అవి అలాగే ప్రవర్తిస్తాయి. కుక్కల్లో చెమట గ్రంథులు ఉండవు. నోటిద్వారానే ఒగరుస్తూ వాటి శరీర వేడిని బయటికి వదులుతుంటాయి. ఆ స్థితిలో కూడా అవి చాలా అసహనంగా ఉంటాయి. అయితే కుక్క పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో అంచనా వేయలేం.

డాక్టర్ మక్కెన శ్రీను

పిల్లల మీద ఎందుకు విరుచుకుపడతాయి?

పిల్లలూ, పెద్దలు తేడా ఏమీ లేదు. రోజుల తరబడి ఆహారం తినకుండా ఉండడం వల్లే అవి ఎగబడతాయి. కొంతమంది పిల్లలు వాటి తోక తొక్కుతూ, రాళ్లు విసురుతూ చికాకు తెప్పిస్తుంటారు. అలాంటప్పుడు కూడా అవి విరుచుకుపడతాయి. కాబట్టి కుక్క జోలికి వెళ్లకుండా ఉండడం మంచిది.

కుక్కల నుంచి రక్షించుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ప్రత్యేక జాగ్రత్తలంటూ ఏమీ లేవు. అవి ఎగబడినప్పుడు కర్రో, రాయో పట్టుకుని బెదిరించినా చాలు. వెనక్కు తగ్గుతాయి. కొన్నిసార్లు మనం గట్టిగా అరిచినా అవి పారిపోవు. కర్రతో బెదిరిస్తే వెనక్కు తగ్గుతాయి. కుక్కలున్న ప్రాంతాల్లో సంచరించేటప్పుడు వెంట తప్పకుండా ఒక కర్ర తీసుకెళ్లాలి. వాటి కళ్లల్లో కళ్లు పెట్టి చూసినా, కదలక, మెదలక నిలబడిపోయినా అవి వెళ్లిపోతాయన్నది ఒట్టి అపోహ.

కుక్క కరిచినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

అనుకోని ప్రమాదంగా కుక్క కరిచినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స చేసుకోవాలి. అంటే గాయాన్ని సబ్బుతో బాగా నురగ వచ్చేవరకు రుద్దాలి. ఆ తరువాత డాక్టరును సంప్రదించి వ్యాక్సిన్ కోర్సు తీసుకోవాలి. గాయం చిన్నదైనా పెద్దదైనా అశ్రద్ధ చేయకూడదు. కుక్క నోటిలో హానికర బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఒక్కోసారి పైకి గాయం పెద్దగా కనిపించదు. కానీ లోపల కండరాలో, నరాలో దెబ్బతింటాయి. కాబట్టి చిన్న గాయం చేసినా చికిత్స తీసుకోవాల్సిందే.

వ్యాక్సిన్ ఎలా తీసుకోవాలి?

గతంలో 14 ఇంజక్షన్ల కోర్సు ఉండేది. ఇప్పుడు వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. డాక్టరు సూచించిన విధంగా వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుంది. మొదటిరోజు, మూడోరోజు, ఏడో రోజు, 14వ రోజు, 28వ రోజు ఇలా ఐదు రోజుల కోర్సు ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ఉంటుంది. క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఈ వ్యాక్సిన్ చికిత్స ఇప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు అన్ని చోట్లా అందుబాటులో ఉంది.

పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తారు. కాబట్టి అవి కరిచినా ప్రమాదం లేదా?

అలాంటిదేమీ లేదు. వీధి కుక్కైనా, పెంపుడు కుక్కైనా కరిచినప్పుడు చికిత్స తీసుకోవాల్సిందే. యాంటిబయాటిక్స్ వేసుకోవాలి. కాకపోతే వీధి కుక్క కరిచినప్పుడు ఉండే తీవ్రత, పెంపుడు కుక్కలు కరిచినప్పుడు ఉండదు. అలాగని అశ్రద్ధ చేయకూడదు.

ఇప్పుడు కొంతమంది వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఆహారం పెడుతున్నారు. ఇది మంచి పరిణామం. కుక్కల కోసం షెల్టర్ హోమ్‌లు నడిపేవారు కనిపిస్తున్నారు. ఇది ఆశించదగ్గ మార్పు. చలి నుండి, ఎండ నుండి రక్షించుకునేందుకు మనం ఎన్ని జాగ్రత్తలు పాటిస్తామో జంతువులకు కూడా అలాగే పాటించాలి. పెంపుడు జంతువులకు ఆ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఎటొచ్చి వీధుల్లో తిరిగే కుక్కలకే ఆ సౌలభ్యం లేదు. అందుకే అవి ఆ బాధ నుంచి ఉపశమనం పొందే మార్గం లేక వాటి అసహనాన్ని మనుషుల మీద తీర్చుకుంటాయి. వాటి మానాన అవి వుంటే కదిలించి, అదిలించి ఆనందపడేవారు కూడా ఉంటుంటారు. వారు కలిగించిన ఆ అసహనం అవి వేరెవరి మీదో తీర్చుకుంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు వాటి జోలికి పోకుండా ఉండాలి. ప్రమాదకర పరిస్థితి ఎదురైనా భయపడకుండా ఎదుర్కోవాలి. సరైన చికిత్స తీసుకోవాలి. కుక్కలు ఉన్న ప్రదేశాల్లో పిల్లలను ఒంటరిగా పంపించకూడదు. పెద్దలు కూడా కుక్కలు ఉండే ప్రదేశాల్లో వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా అవి ఆహారం తినేటప్పుడు ఆ వైపు వెళ్లకూడదు.



'విశ్వంభర' టైటిల్ వీడియో

మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం మెగా 156. చిరంజీవి నటిస్తోన్న ఈ చిత్రానికి 'విశ్వంభర' టైటిల్‌ను ఫైనల్ చేశారు. తాజాగా ఈ టైటిల్ లుక్‌ను, కాన్సెప్ట్ వీడియోను చిత్రబృందం షేర్ చేసింది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

క్లీంకారపై పాట

హీరో రామ్‌చరణ్–ఉపాసనల కుమార్తె క్లీంకారకు చిరంజీవి అభిమానులు తమ అభిమానాన్ని పాట రూపంలో తయారుచేసి పంపించారు. సంక్రాంతి సందర్భంగా ఆ పాటను తల్లి ఉపాసన విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్న ఈ వీడియోను ఎక్కువమంది వీక్షిస్తున్నారు. 'కిలకిలా నవ్వింది క్లీంకార.. జగమంతా దీవించే మనసారా' అంటూ సాగే ఈ పాటను రఘు బెల్లంకొండ రాశారు. ధనుంజయ్ ఆలపించారు. 'చిన్నారి కోసం మేము అందించిన చిరు కానుక ఉపాసనకు నచ్చడం మా అదృష్టం' అని రఘు సంతోషాన్ని వ్యక్తంచేశారు. చిరంజీవి– అల్లు అరవింద్ కుటుంబ సభ్యులంతా బెంగుళూరులో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

గుంటూరు కారం వేడుకలు

హీరో మహేష్‌బాబు, హీరోయిన్లుగా శ్రీలీల, మీనాక్షి చౌదరి నటించిన సినిమా గుంటూరు కారం విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12న సినిమా విడుదలైంది. సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లోని మహేష్‌బాబు ఇంట్లో జరిగింది. ఈ వేడుకల్లో దిల్‌రాజు దంపతులు, నిర్మాత నాగవంశీ, హీరోయిన్లు శ్రీలీల, మీనాక్షి చౌదరి హాజరై సందడి చేశారు. సంబరాల ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ అనే క్యాప్షన్‌ను జోడించారు.

జాకీ నన్ను అర్థం చేసుకుంటున్నాడు : రకుల్



బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీ తనను బాగా అర్థం చేసుకుంటున్నాడని హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ అన్నారు. ఫిబ్రవరిలో వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారనే ఊహాగానాలను నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. దీనికి ఆమె స్పందిస్తూ 'ప్రతి ఒక్కరూ భాగస్వామిని కలిగివుండటం సహజమైన ప్రక్రియ. నేను ఎన్నో సంవత్సరాలుగా ఒంటరిగా జీవించాను. జాకీ నా జీవితంలోకి వచ్చాక అంతా మారిపోయింది. అతడు కూడా సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి కావటంతో నన్ను పూర్తిగా అర్థం చేసుకున్నాడు. మేమిద్దరం సినిమా, ఫిట్‌నెస్‌ను ఇష్టపడతాం. రోజుకు 12 గంటలు షూటింగ్‌లో ఉంటాం. గంట మాత్రమే కలిసి సమయాన్ని గడుపుతాం' అంటూ వ్యాఖ్యానించారు.

విక్రమ్ సినిమా వాయిదా



పా రంజిత్, విక్రమ్ కాంబోలో రాబోతున్న అడ్వెంచర్ సినిమా 'తంగలాన్' విడుదల వాయిదా పడింది. తాజాగా ఈ చిత్ర విడుదలపై చిత్రబృందం క్లారిటీ ఇచ్చింది. అనివార్య కారణాల వల్ల రిపబ్లిక్ డే రోజు ఈ సినిమా రావడం లేదని స్పష్టం చేసింది. ఈ వేసవిలో థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించింది. అయితే తేదీ ఇంకా ప్రకటించలేదు. ఇటీవలే బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథ అంటూ విక్రమ్ తన సైన్యంతో సమరానికి వెళ్తున్న లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేసారు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు హీరోయిన్లుగా నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

సుమిత్ సంచలనం

- తొలిరౌండ్‌లో 31వ ర్యాంకర్‌కు ఝలక్
- 34ఏళ్ల తర్వాత భారత్‌నుంచి మరో ఆటగాడు రెండోరౌండ్‌కు
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో భారత ఆటగాడు సుమిత్ నాగల్ పెను సంచలనాన్ని నమోదు చేశాడు. మూడేళ్ల తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన సుమిత్... తొలిరౌండ్‌లో ఏకంగా 31వ ర్యాంకర్‌కు ఝలక్ ఇచ్చాడు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సుమిత్ 6-4, 6-2, 7-6(7-5)తో కజకిస్తాన్‌కు చెందిన అలెగ్జాండర్ బుబ్లిక్‌ను వరుససెట్లలో ఓడించాడు. తొలి సెట్‌లో తొలుతే ఒక బ్రేక్ పాయింట్ సాధించిన సుమిత్.. రెండో సెట్‌ను సునాయాసంగా చేజిక్కించుకొన్నాడు. నిర్ణయాత్మక మూడో సెట్ టైబ్రేక్‌కు దారితీయగా.. ఆ గేమ్‌లో 6-5 పాయింట్లతో ఆధిక్యతలో ఉన్న దశలో బుబ్లిక్ వరుసగా రెండు ఫౌల్స్ చేయడంతో సుమిత్ విజయం ఖాయమైంది. గురువారం జరిగే రెండోరౌండ్‌లో సుమిత్ చైనాకు చెందిన అన్‌సీడెడ్ షంగ్‌తో తలపడనున్నాడు.

మూడున్నర దశాబ్దాల తర్వాత...

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత్‌కు చెందిన ఓ ఆటగాడు తొలిరౌండ్ దాటి ముందుకెళ్లడం మూడున్నర దశాబ్దాల తర్వాత ఇదే ప్రథమం. అంతకుముందు రమేశ్ కృష్ణన్ 1989లో.. అప్పటి ప్రపంచ నంబర్‌వన్ మ్యాట్స్ విలాండర్‌ను ఓడించాడు. ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో ఇప్పటివరకు ఓ భారత ఆటగాడు ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడో రౌండ్ వరకు మాత్రమే చేరుకున్నారు. రమేశ్ కృష్ణన్ ఐదు సార్లు (1983, 84, 87, 88, 89) ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడో రౌండ్ వరకు వెళ్లాడు. ఇక లియాండర్ పేస్, విజయ్ అమృత్‌రాజ్ ప్రధాన టోర్నీలో ఆడినా.. రెండో రౌండ్‌లోనే వెనుదిరిగారు. ఇక సుమిత్ చివరగా 2021 ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రధాన డ్రాలో ఆడి తొలి రౌండ్లోనే ఓడిపోయాడు. 2019, 2020లో యుఎస్ ఓపెన్ ప్రధాన టోర్నీ ఆడి 2020లో రెండో రౌండ్ వరకు చేరుకున్నాడు.

అల్కరాజ్ సునాయాసంగా..

2వ సీడ్, స్పెయిన్ సంచలనం అల్కరాజ్ తొలిరౌండ్‌లో సునాయాసంగా గెలిచాడు. మంగళవారం జరిగిన తొలిరౌండ్‌లో అల్కరాజ్ 7-6(7-5), 6-1, 6-2తో అన్‌సీడెడ్ గాస్కెట్(ఫ్రాన్స్)ను చిత్తుచేశాడు. మరో పోటీలో 6వ సీడ్ జ్వెరేవ్(జర్మనీ) 4-6, 6-3, 7-6(7-3), 6-3తో సహచర ఆటగాడు కోపెర్‌ను, 8వ సీడ్ రూనే(డెన్మార్క్) 6-2, 4-6, 7-6(7-2), 6-3తో నిషియెకా(జపాన్), నార్వేకు చెందిన 11వ సీడ్ రూఢ్ 6-1, 6-3, 6-1తో రామోస్(స్పెయిన్)ను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరారు.

ఇక మహిళల సింగిల్స్‌లో 3వ సీడ్ రైబకినా(కజకిస్తాన్, 5వ సీడ్ పెగూలా(అమెరికా) ప్రత్యర్థులను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరారు. రైబకినా 7-6(8-6), 6-4తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన ప్లిస్కోవా, పెగూలా 6-2, 6-4తో మారినో(కెనడా)ను ఓడించారు. మరో పోటీలో 11వ సీడ్ ఓస్టాపెంకో 7-6(7-5), 6-1తో బిరెల్(ఆస్ట్రేలియా)ను చిత్తుచేశారు.

సెమీస్‌కు హాకీ అమ్మాయిలు

- నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఇటలీపై 5-1తో గెలుపు
- భారత్ ప్రత్యర్థి జర్మనీ
- ఎఫ్ఐహెచ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్

రాంచీ: ఎఫ్ఐహెచ్ హాకీ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత్ సెమీస్‌కు చేరింది. పారిస్ ఒలింపిక్స్ అర్హత ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో హాకీ క్రీడాకారిణులు సమిష్టిగా సత్తా చాటారు. మ్యాచ్ ప్రారంభమైన తొలి నిమిషంలోనే గోల్ కొట్టి 1-0 ఆధిక్యతలో నిలిచిన భారత్.. ఆ తర్వాత భారత క్రీడాకారిణులు పుంజుకొని పలుమార్లు ఇటలీ గోల్‌పోస్ట్‌లోకి ప్రవేశించినా గోల్స్ చేయడంలో విఫలమయ్యారు. రెండోఅర్ధభాగం పూర్తయ్యేసరికి భారత్ 7సార్లు గోల్ చేసే అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీంతో అర్ధభాగం ముగిసేసరికి భారత్ 1-0తో నిలిచింది. మూడో క్వార్టర్‌లో దీపిక, సలీమ ఒక్కో గోల్ కొట్టారు. మూడో క్వార్టర్ చివర్లో సలీమ గోల్ చేయడంతో భారత్ 3-0 గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. నాల్గో క్వార్టర్ ప్రారంభంలోనే నవ్‌నీత్ ఒక గోల్ చేయడంతో భారత్ 4-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. నాల్గో క్వార్టర్‌లో ఉదిత ఒక గోల్ చేయగా.. ఇటలీ తరఫున ఒక గోల్ నమోదైంది. దీంతో మ్యాచ్ పూర్తయ్యే సరికి భారత్ 5-1గోల్స్ తేడాతో ఇటలీని చిత్తుచేసి గ్రూప్–బి నుంచి 2వ స్థానంలో నిలిచి సెమీస్‌కు చేరింది. ఈ మ్యాచ్‌కు ముందు తొలి లీగ్ మ్యాచ్‌లో అమెరికా చేతిలో 1-0గోల్స్‌తో ఓడిన భారత్.. ఆ తర్వాత పటిష్ట న్యూజిలాండ్‌ను 3-1గోల్స్‌తో చిత్తుచేసి రేసులో నిలిచింది. ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకున్నా సెమీస్ ఆశలు సజీవంగా ఉండనుంది. సెమీస్‌లో భారత్ గ్రూప్–ఎలో అగ్రస్థానంలో ఉన్న జర్మనీతో తలపడనుంది.

క్లీన్‌స్వీప్‌పై గురి..

- నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో చివరి టి20
- రాత్రి 7.00 గం॥లకు

బెంగళూరు: మూడు టి20ల సిరీస్‌లను 2-0తో చేజిక్కించుకున్న టీమిండియా.. ఇక క్లీన్‌స్వీప్‌పై గురిపెట్టింది. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లికి తోడు కెప్టెన్ రోహిత్ శర్మ ఆఫ్ఘనిస్తాన్‌పై ఆశించిన స్థాయిలో బ్యాట్ ఝుళిపించకున్నా.. యశస్వి జైస్వాల్, శివమ్ దూబే అద్భుత ఫామ్‌లో ఉండడం భారత్‌కు కలిసి రానుంది. తొలి రెండు టి20ల్లో భారత్ లక్ష్యాన్ని ఛేదించిన మ్యాచ్‌లే. ఇక బెంగళూరు మైదానం బ్యాటింగ్‌కు అనుకూలం. ఈ పిచ్‌పై పరుగుల వరద పారడం ఖాయం. మరోవైపు టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు మంగళవారం గాయపడ్డ రిషబ్ పంత్ వచ్చాడు. అతడు బెంగళూరులోని ఎన్‌సిఏ శిక్షణా శిబిరంలో ఫిట్‌నెస్ నిరూపించుకొనే పనిలో నిమగ్నమయ్యాడు. ఇక మొహాలీ, ఇండోర్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లలో టీమిండియా ఘన విజయాలు సాధించింది. ఈ ఏడాది జూన్‌లో వెస్టిండీస్–అమెరికా వేదికగా ఐసిసి టి20 ప్రపంచ కప్‌కు ముందు భారత్ ఆడబోయే ఆఖరి సిరీస్ ఇదే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68